VISALAANDHRA. VIJAYAWADA. PHONE: No.376

8 పేజీలు 13 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 203

విశాలాంధ్ర

సంపుటి 10] విజయవాడ • 12 ఫిబ్రవరి 1961 ఆదివారం • [సంచిక 317

బ్రాంచీలు: 3560, కింగ్స్‌వే, సికింద్రాబాద్. కావ్యవీధి, నెల్లూరు

విశాలాంధ్ర
చందా వివరములు
విడి ప్రతి 00-7 న. పై. ఆదివారం 0-13 న. పై.

	పోస్టుద్వారా
సంవత్సరమునకు	30-00
ఆరు నెల మాసములకు	15-00
మూడు మాసములకు	7-75
ఒక మాసమునకు	2-60

స్థాపితము 1920 రెడ్డి ఫ్రెండ్ కో (రిజిష్టర్డు) గజపర్తి మాగాణి పట్టు
మానవ శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు మేహపొడ బాల్లి సమామేహపర్ణ సుఖ స్త్రీలకు గ్యారంటీ చికిత్స
కేటలాగు సలహా ఉచితము.

'లుముంబా మరణిస్తే కాంగోలో తీవ్రపరిణామాలు తథ్యం'

ఐరాస కార్యదర్శి హామర్షోల్డ్‌కు భారత, ఘనా తదితరదేశాల ప్రతినిధుల లేఖ

జైలునుండి లుముంబా తప్పించుకుపోయాడన్న వార్త బహుశా కల్పితమని భావన

ఐరాస, ఫిబ్రవరి 10

కాంగో ప్రధాని లుముంబా జైలునుండి తప్పించుకుపోయాడన్నవార్త బహుశా కల్పితమని, ఆయనను ఖైదులోనే చంపివేసి ఆవాస్తవాన్నికప్పిపుచ్చటానికేకాటంగా అధికారులు యీ బూటకపు వార్తను ప్రచారంలోపెట్టి ఉండవచ్చుననీ తమ తీవ్ర ఆందోళనను వెలిబుచ్చుతూ, ఐరాసలోని భారతదేశం, ఇండొనేషియా, ఘనా మొదలైన పది ఆసియా, ఆఫ్రికాదేశాల ప్రతినిధులు హామర్షోల్డ్ కొక పత్రం పంపారు. లుముంబా మరణించితే కాంగోలో అతితీవ్ర పరిణామాలు సంభవించగలవని వారు హెచ్చరించారు.

ఈ లేఖపై సింహళం, ఘనా, గినీ, భారతదేశం, ఇండొనేషియా, లిబియా, మాలి, మొరాక్కో, ఐక్యఅరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా దేశాలకు చెందిన ప్రధానప్రతినిధులు సంతకం చేశారు.

లుముంబాను చంపివేస్తే కాంగోలో ఐరాస కార్యకలాపాల భవిష్యత్తు తీవ్రమైన పరిణామాలలో చిక్కుకొంటుందని వారు ఆలేఖలో హెచ్చరించారు.

ఈ లేఖకు ప్రతులను తీసి హామర్షోల్డు భద్రతా సంఘం పత్రంగా సభ్యులకు అందజేశారు. ఈ లేఖ తనకు అందకముందే లుముంబా ఆచూకీ విషయమై శుక్రవారం పంప వలసిందిగా కాంగోలోని తన ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్‌ను కోరానని హామర్షోల్డ్ సభ్యులకు తెలియజేశారు.

లుముంబా వాడిన కారును పోలీసులు చూశారట

ఎలిజబెత్‌విల్లే, ఫిబ్రవరి 10

కాటంగా పోలీసులు, సైనికులు నేడు ఒక నల్లటి కారు గోతిలో బోల్తాపడి, ఖాళీగా ఉండడం చూశారనీ, ఇది బహుశాలుముంబా ఉపయోగించినదే అయి ఉంటుందనీ కాటంగాలోని పోంటే ముకా హోం మంత్రిత్వశాఖ ప్రతినిధి నేడు అన్నాడు.

వారు వెంటనే ఆ ప్రాంతమంతా గాలించడం ప్రారంభించారనీ చీకటి పడడంతో ఆపివేశారనీ రేపు ఉదయం తిరిగి గాలిస్తారనీ ఆప్రతినిధి అన్నాడు.

కీవూకు చేరాడని బెల్‌గ్రేడ్ పత్రికావార్త

బెల్‌గ్రేడ్, ఫిబ్రవరి 10

కాటంగానుంచి తప్పించుకొన్న కాంగో ప్రధాని పాట్రిస్ లుముంబా కాంగో రాష్ట్రం కీవూ ముఖ్యపట్టణం బుకావా చేరారని యుగోస్లావియా అధికార వార్తాపత్రిక బోర్బా నేటి రాత్రి ప్రకటించింది. బోర్బా లియొపాల్డ్‌విల్లే విలేకరి తనకీవార్త విశ్వసనీయమైన ఒక అనధికార వర్గంనుంచి అందిందని తెలిపాడు.

కీవూరాష్ట్రం కాటంగాకు ఉత్తరంగాఉంది. బుకావూ పట్టణం బెల్జియం ధర్మకర్తృత్వ ప్రాంతమైన రువాండా ఉరుండీ సరిహద్దుకు సమీపంగా ఉంది. కీవూరాష్ట్రం లుముంబా అనుచరుల ఆధీనంలో ఉన్న విషయం పాఠకులకు విదితమే.

హత్యచేసి ఉంటారని జెక్ రేడియో

ప్రాగ్, ఫిబ్రవరి 10

కాంగో ప్రధాని పాట్రిస్ లుముంబా హత్య జరిపబడి ఉంటారని, ఆయన పారిపోయాడన్న కథ మోసపుచ్చడానికి అల్లినదేనని తాను నమ్ముతున్నానని జెకోస్లోవేకియా జాతీయ రేడియో వ్యాఖ్యాత నేడు అన్నాడు

ఆ వ్యాఖ్యాత ఇంకా ఇలా అన్నాడు:

"లుముంబా ఫాసిస్టు ముఠా నిర్బంధంలో ఉన్నారు. తప్పించుకుపోతుండగా డిటెన్యూలను చంపివేశామని ఫాసిస్టులు అదే కపటనాటకం జరిపి ఉండవచ్చు.

కాంగోకు సైనికులను పంపడానికి మలయా సంసిద్ధత

కౌలాలంపూరు, ఫిబ్రవరి 10

కాంగోలో ఐరాస సేనల క్రింద పని చేయడానికి మలయా మరి 800 మంది సైనికులను పంపడానికి సిద్ధంగాఉందని నేడిక్కడ అధికారయుతంగా ప్రకటించారు. వీరిని కాంగోకు పంపిస్తే అక్కడ మొత్తం మలయా సైనికుల సంఖ్య 1400 అవుతుంది.

కాంగోలో మలయా సైనికులు మామూలుగా 7 మాసాలు పనిచేస్తున్నారని ఇకముందు వారు సంవత్సరం పాటు పనిచేస్తారని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఎలెన్‌రాయ్ హత్యతో సంబంధమున్న వ్యక్తి నేపాల్లో అరెస్టు

కాట్మండూ, ఫిబ్రవరి 10

శ్రీమతి ఎలెన్ రాయ్ హత్య సందర్భంలో భారత పోలీసులు వెతుకుతున్న సురేష్‌చంద్ర ఛ్రేత్రాను నేపాలీ పోలీసులు నేటి ఉదయం అరెస్టు చేశారు.

భారత అధికారుల కోరికపై ఈ అరెస్టు జరిగింది. అరెస్టయిన వ్యక్తిని భారతదేశం తెప్పించే అధికార కార్యక్రమం సాగుతున్నది.

భారతీయుడైన ఛ్రేత్రా డెహ్రాడూన్‌లో చదువుతున్నాడు. శ్రీమతి రాయ్ హత్యా సందర్భములో భారత పోలీసులు గాలిస్తున్న ఇద్దరు వ్యక్తులలో ఈయన ఒకడు. రెండవ వ్యక్తిని ఇంతకు పూర్వమే భారతదేశంలో అరెస్టు చేశారు.

స్త్రీవేషాల్లో బిచ్చగాళ్లు

బొంబాయి, ఫిబ్రవరి 10

స్త్రీలుగా వేషాలు వేసుకొని భిక్ష మెత్తుకున్నందుకు యీ ఎడాది లో బొంబాయిలో 28గురిని అరెస్టు చేశామని మంత్రి శ్రీ నరహరీ చెప్పారు.

లుముంబాను కాల్చివేశారా?

ఐరాస అధికారుల అనుమానాలు

లియొపాల్డ్‌విల్లే, ఫిబ్రవరి 10

కాంగో ప్రధాని లుముంబాను కాటంగా అధికారులు కాల్చి చంపి, తమ దౌష్ట్యాన్ని కప్పిపుచ్చుకొనడానికి ఆయన తప్పించుకు పోయాడనే కథను అల్లారేమోనని ఐరాస అధికారులు అనుమానిస్తున్నారు.

కాంగోలో సామరస్యం సాధించడానికి ఐరాస ఏర్పరచిన సంఘం ప్రస్తుతం ఇక్కడే వున్నది. ఈ సంఘ సభ్యులుకూడా తప్పించుకున్నాడన్న వార్తను నమ్మడంలేదు.

ఈ సంఘంలోని ఒక సభ్యుడు ఈ విషయమై వ్యాఖ్యానిస్తూ, "బహుశా ఆయన్ను కాల్చి చంపివేశారేమో" అన్నారు.

ఇక్కడ గత నాలుగైదు రోజుల నుండి లుముంబా చనిపోయాడనే వదంతులు వ్యాపించాయి బందీగావున్న లుముంబాను కలుసుకొనడానికి ఐరాస సామరస్య సంఘానికి అధ్యక్షుడు కసవూబూ అనుమతిని ఇవ్వకపోవడంబట్టి కూడా ఆయన గతి ఏమైనదోననే అనుమానాలు కలిగాయి.

ప్రధాని లుముంబాను, ఆయన సహచరులను బంధించి వుంచిన జైలుకు గట్టి బెల్జియన్ సైనికులు కాపలా వుండగా తప్పించుకు పోవడం సాధ్యం కానిపని యని ఇక్కడి పరిశీలకులంటున్నారు.

ప్రధానిలుముంబా తిరిగి రాజకీయ రంగంలోప్రవేశించడానికి అనుమతించే విధంగా కాంగో సమస్యను పరిష్కరించడానికి అమెరికా అంగీకరిస్తుందన్న వార్తపై గత ఆదివారంనాడు అధ్యక్షుడు కసవుబూ కొందరు బెల్జియన్ అధికారులతో రహస్యంగా మంతనాలాడిన సంగతిని యీ సందర్భంలో పరిశీలకులు జ్ఞాపకంచేస్తున్నారు.

అంచనా తప్పు అవుతుందనే ఆశిస్తున్నాను. పాట్రిస్ లుముంబా హత్య భూమికింపబడదని ఆశిస్తున్నాను."

రెండవ ప్రణాళికలో ప్రారంభించినవాటిని ఈ సంవత్సరం పూర్తి చేయాలని లఘు పరిశ్రమల యజమానులకు కేంద్రమంత్రి శ్రీ మనూభాయిషా విజ్ఞప్తి చేశారు.

463 పరుగులకు భారతజట్టు మొదటి ఇన్నింగ్సు సమాప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

నేటి ఉదయం ఆట ప్రారంభమైన 75 నిమిషాలకు భారతజట్టు మొదటి ఇన్నింగ్సులో 463 పరుగులకు ఆలౌటుగా అయింది. భారతజట్టులో నాడ్‌కర్ణి 21, మిల్ఖాసింగ్ 85, వి. వి. కుమార్ 6, కుందేరాం (నాట్ అవుట్) 12 పరుగులు చేశారు.

తరువాత మొదటి ఇన్నింగ్సు ప్రారంభించిన పాకిస్తాను జట్టు భోజన విరామసమయానికి ఒక వికెట్టు నష్టపోయి 22 పరుగులు చేసింది.

శ్రీ సంజీవరెడ్డికి నల్లజెండాలతో స్వాగతం

జలంధర్, ఫిబ్రవరి 10

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి నేటి సాయంత్రం ఇక్కడికి వచ్చిన సందర్భంలో కొంతమంది ప్రజలు ఆయనకు నల్లజెండాలతో స్వాగతం చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, కార్యదర్శుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఇక్కడికివచ్చారు.

శ్రీ రెడ్డికి రైల్వే స్టేషన్‌లో ముఖ్యమంత్రి కైరాన్, తదితర మంత్రులూ, ప్రముఖ కాంగ్రెస్ నాయకులూ స్వాగతం చెప్పారు.

శ్రీ రెడ్డి ఊరేగింపుతో అత్వాల్ భవనానికి వెళ్తుండగా, ఆయన ఎదుట కొంతమంది ప్రజలు నల్లజెండాలతో ప్రదర్శనలు జరిపారు. ఆగ్య సమాజ నాయకులను విడుదలచేయాలని ప్రదర్శకుల నాయకులు చెప్పారు.

పెంపుడు కుక్క

డాలరు కొరత తీవ్రంగా ఉన్నప్పటికి విదేశాలలో అమెరికా తన సేనలను అలాగే ఉంచుతుందని కెన్నెడీ ప్రకటించారు (నేషనల్ హెరాల్డు సౌజన్యంతో)

'సహజీవనమే గాదు, సహకారం కావాలి'

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

నేడు ప్రపంచానికి కావాల్సింది కేవలం శాంతియుత సహజీవనమే కాదని, శాంతియుత సహకారంకూడా అవసరమని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ నేడిక్కడ అన్నారు ప్రపంచం వినాశంనుండి రక్షించబడాలంటే ఇది అవసరమని అన్నారు

కేంద్ర ఆరోగ్యశాఖ వారేర్పాటు చేసిన "ఆరోగ్యాభివృద్ధి" ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ రాధాకృష్ణపై విధంగా అన్నారు.

శాంతియుత సహకార రంగంలో ప్రపంచ ఆరోగ్య మహాసభ పాత్రను శ్లాఘిస్తూ శ్రీ రాధాకృష్ణ యింకా యిలా అన్నారు:

"ప్రపంచంలోనిరైన ఆరోగ్యప్రమాణాలను కాపాడ్డానికి నూరుదేశాలకు పైగా సహకరించి పనిచేయడాన్ని ఇక్కడనుంచూస్తాంకలరా, సుశూచి, తదితర అంటువ్యాధులనుండి తరుపౌరులను రక్షించేందుకు ఈ దేశాలన్నీ ఎంతోఆతురతతోవున్నాయి. చివరకు ఒకదేశంలో ఆరోగ్య పరిస్థితి అనేది ఇతరదేశాలలో సరైన ఆరోగ్యప్రమాణాలను కాపాడుకోవడం పైననే ఆధారపడి వుంది.

"ప్రపంచ ఆరోగ్యసహాసభ, కుల, మత, రాజకీయ విపక్షలేని సర్వమానవుల ప్రాథమిక హక్కులలో ఒకటిగా ఆరోగ్యసమస్యను గుర్తించింది. అన్ని దేశాలప్రజలు ఉన్నత ఆరోగ్య ప్రమాణాలకు చేరుకునేందుకై ప్రపంచ ఆరోగ్యసంస్థ పాటుపడుతోంది. ఇది దేశాల స్థిరత్వానికి, ప్రపంచ శాంతికి అవసరం.

"స్వాతంత్ర్య సముపార్జనానంతరం భారతదేశం, ప్రణాళికలద్వారా ప్రజల భౌతిక పరిస్థితులను అభివృద్ధి చేయడానికి పూనుకున్నది.

"అంటువ్యాధుల నిర్మూలనకై పరిశోధనలు తీవ్రంగా సాగుతున్నాయి. ఇంకా సాగుతాయి. అయితే మనం కొన్ని వ్యాధులను జయిస్తూంటే మరికొన్ని కొత్తవి పుట్టుకొస్తున్నాయి. వ్యాధి లేకపోవడమే ఆరోగ్యానికి చిహ్నం కాదు. మొత్తం మనిషి సంపూర్ణ వ్యక్తిత్వం మూర్తీభవించినప్పుడే ఆరోగ్యం.

"ఒక వైపున బాధానివృత్తికై కృషి చేస్తూంటే మరో వైపున వినాశకర పద్ధతులకు మొగ్గుచిద్దడం జరుగుతోంది. నిన్న కొంత మంది మహాసభ ప్రతినిధులు అణు పరీక్షలను నిషేధించాలని సూచించినందుకు సంతోషం. అణు పరీక్షలు మానవ నాగరికతా జీవితానికి ఒక సవాలు పరస్పర సంఘర్షణలూ, స్పర్థలూ వాంఛనీయమైనవి కావు పీటికి యుద్ధం పరిష్కార మార్గం కాజాలదు. శాంతి పరిరక్షణకై యుద్ధానికి సార్థక్యం వహించలేము ప్రపంచంలో శాంతి ప్రతిష్ఠాపన అనేది సైతిక - ఆధ్యాత్మిక కర్మ. స్వస్థ సంతప్తమైన మనస్సులలో, శోకవారధిలో మునిగితేలే ఆత్మలతో, వికల మనస్కులై మనం ప్రపంచ శాంతినిసాధించలేం. మానవుడుచివరకు సాధించగలిగింది కేవలం భౌతిక వాంఛ పరితృప్తియేకాదు, లేదా ఆధ్యాత్మిక సమున్నతిని పొందడమేకాదు, కుల, మత, వర్ణ విపక్ష లేకుండా బాధలతో సతమతమయ్యే జనావళి కంతకూ సామభూతిని చూపగలగాలి. ఆత్మజ్యోతిని వెలిగించగలగాలి. విద్వేషం ఆత్మకు సంబంధించిన వ్యాధి. జీవితాలను హతమార్చేకంటే వాటిని రక్షించడం గొప్పది. పరస్పర ద్వేషం, శత్రుభావం లేకుండా, మానవాతీతమైన వాంఛలు లేకుండా, అధికార దర్పానికి పానిసలు కాకుండా వున్నప్పుడు మనం జీవితాన్ని సుఖంగా గడపడం సుసాధ్య మవుతుంది. అయితే ఇందుకు సరికొత్త జీవనవిధానం కావాలి. ప్రపంచ మానవాళినంతను సమైక్యంచేసే విధానం కావాలి.

యుగలక్షణం

"ప్రతి యుగమూ ఒక పరివర్తనాదశ. అది చరిత్రలో ఒక ప్రధానమైన మలుపు. అయితే కొన్ని సందర్భాలలో మార్పు జరుగుతూందనే భావం విస్పష్టంగా ద్యోతకమవుతుంది. నేటిమనప్రపంచంలో అనేక గొప్పమార్పులు వస్తున్నాయి. ఈ సందర్భంలో మనంతట మనం నిర్ణయాత్మకమైన చర్యలు గైకొనడం అవసరం. పరిసరాలకు తగ్గ మార్పులు జరగడం అవసరం. ప్రపంచాన్ని మనం వాస్తవికమైన శాంతి పరిధివైపుగా నడిపించాలి. ఇంగుకు సంబంధించిన లక్ష్యాన్ని గుర్తించడం ఒకటంతు. అయితే దానివైపుగా అవరోధాలను ఛేదించుకుంటూ పురోగమించడం మరొకటంతు.

"చరిత్ర సారం కైఫీయతులలో మనకు దొరకదు. చరిత్ర నిర్మాతలైన మానవుల భావాలలో వాంఛలలో గుణకవుపిస్తుంది. వాస్తవాల నేపథ్యంలో వున్న అవరోధాలను మీరు ప్రశాంతంగా చీల్చుకుని యుద్ధాలులేని ప్రపంచం సృష్టికోసం ప్రయత్నిస్తున్నారు." అని రాధాకృష్ణన్ అన్నారు.

అంతకుముందు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కర్మార్కర్ మాట్లాడుతూ, "ఆరోగ్యాభివృద్ధి" ప్రదర్శనలో వ్యక్తపరిచాల తక్కువున్నా, పాల్గొన్న వివిధదేశాలకు, ప్రభుత్వాలకు అభినందనలు తెలిపారు.

తరువాత ఆరోగ్యశాఖ డైరక్టర్ జనరల్ లెఫ్టినెంట్ కర్నల్ శ్రీనివాసన్ వందన సమర్పణ చేశారు.

గైకోళ్లపల్లికమ్యూనిస్టు నాయకుని హత్య

ఖమ్మం, ఫిబ్రవరి 10

ఖమ్మంతాలూకా గైకోళ్లపల్లిగ్రామ కమ్యూనిస్టుపార్టీ ముఖ్యుడైన శ్రీ వల్లపురెడ్డి వెంకయ్యగారిని జనవరి 28వ తేదీ తెల్లవారుఝామున కొందరు దుండగీండ్లు హత్యచేశారు

శుభ్రపీడు ప్రాంతంలో గైకోళ్లపల్లి గ్రామం కమ్యూనిస్టు పార్టీకి, ప్రజాస్వామ్యవాదులకు బలమైన కేంద్రంగా వుంటున్నది. దీనిపై దెబ్బతీయాలనీ, గ్రామ కమ్యూనిస్టు నాయకులను హత్యచేయాలనీ స్థానిక కాంగ్రెసువాదులు, ప్రాంతీయ భూస్వాములు కలిసి చాలా రోజులనుండీ ప్రయత్నిస్తున్నారు. గ్రామ కమ్యూనిస్టుపార్టీ ముఖ్యుడైన శ్రీ వల్లపురెడ్డి వెంకయ్యగారు జనవరి 28వ తేదీన తెల్లవారుఝామున మోటతోలుతూండగా హత్యచేశారు. (వి. వి)

పుట్రేలలోపాల్గొన్నందుకు పెత్తందార్లహింసలు

విస్సన్నపేట, ఫిబ్రవరి 9

తిరువూరు తాలూకా పుట్రేలలో ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం చింతల జోగులు (నాయిక), విస్సంపల్లి రోబులు, బడుగు వెంకటరత్నం అనే పాలేరు పని చేసుకొనే హరిజన యువకులను గ్రామ పెత్తందారులు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు బంగళా ఆవరణలోకి పిలిపించి తీవ్రంగా హింసించారు. శనివారం రాత్రి జరిగిందని చెప్పుకొంటున్న దొంగతనం కేసును పురస్కరించుకొని ఈ దారుణం జరిపినట్లు తెలుస్తోంది. కాళ్ళూ చేతులు పెడత్రిప్పుట, వ్రేళ్లు విరచుట, మిడలువిరచుట, కర్రలతో, చేతులతో, కాళ్లతో యెచ్చుటబడితే అచ్చట పొడుచుట, తన్నుట, పడుకోబెట్టి చెప్పులతో పైన రొక్కుతూ యితరులతో యీడ్పించుట, మొదలగు హింసలెన్నో పెట్టినారు. హింసలకు తాళలేక జోగులు స్పృహతప్పి పడిపోయినాడు. హింసలు పెట్టినవారిలో లింగాల బుచ్చేశ్వరరావు, కస్తూరి బుచ్చయ్య, కోటగిరి సంటిబాబు ప్రముఖులు. చింతల జోగులకు నోటివెంట, ఆసనంనుండి రక్తం పడి ప్రమాద పరిస్థితులలో ఉన్నారు. ఆయనను 6వ తేదీ సాయంత్రం తెల్లదేవరపల్లి ఆస్పత్రిలో చేర్పించారు.

సూరత్‌గడ్ క్షేత్రం మరికొంతభూమి సాగు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10

ప్రస్తుత రాబీ సీజనులో రాజస్థాన్‌లోని సోవియట్ సహకారంతో నడుపబడుతున్న సూరత్‌గడ్ వ్యవసాయక్షేత్రం క్రిందకు మరికొంత భాగం సాగులోకి గొనిరాబడింది

లావోస్‌పై అమెరికా బ్రిటన్‌ల విభేదాలు

లండన్, ఫిబ్రవరి 10

లావోస్ విషయంలో బ్రిటన్, అమెరికా అనుసరిస్తు విధానాలకు పొంతన కుదరడం లేదన్న అభిప్రాయం ఇక్కడి దౌత్య వర్గాలలో నేడు బలపడింది.

లావోస్‌కు తటస్థ పరిశీలకులు వెళ్లి దర్యాప్తు జరిపాలని అమెరికా చేసిన సూచనపైన వ్యాఖ్యానించడానికి బ్రిటిష్ అధికారులు అయిష్టత కనపరుస్తున్నారు. ఈ సూచనపై వారేమీ ఉత్సాహం చూపడంలేదు.

ఇంతకు పూర్వం వచ్చిన లావోస్ అంతర్జాతీయ కమిషన్‌ను పునరుద్ధరించాలనే ప్రతిపాదనను సోవియట్ యూనియన్ అంగీకరించడానికి సన్నద్ధంకాలేనే అమెరికా ఈసూచనను చేసినట్లు తెలుస్తున్నది.

బ్రిటన్ చేసిన లావోస్ అంతర్జాతీయ కమిషన్ పునరుద్ధరణ ప్రతిపాదనకు సోవియట్ యూనియన్ వచ్చే కొద్దిరోజుల్లో ఆమోదం తెలపగలదని ఇక్కడి అధికారులు ఆశిస్తున్నారు.

రిజర్వు బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శన

బొంబాయిలో

బొంబాయి, ఫిబ్రవరి 10

తాత్కాలిక భత్యం యివ్వాలని రిజర్వుబ్యాంకు ఉద్యోగులు చేసిన డిమాండ్‌ను శ్రీ టి. దేశాయ్ అధ్యక్షతనవున్న బ్యాంకు ట్రిబ్యునల్ నిరాకరించినందుకు నిరసనగా బొంబాయిలోని రెండు శాఖలముందికైగా బ్యాంకు ఉద్యోగులు నేడు రిజర్వు బ్యాంకు కార్యాలయం ముందు ప్రదర్శన జరిపారు.

ఈ ప్రదర్శన అఖిలభారత రిజర్వు బ్యాంకు ఉద్యోగుల సంఘం పిలుపునందుకొని జరిగింది.

తదితర బ్యాంకులలోని ఉద్యోగులతో సహా తొమ్మిది వేలమంది బ్యాంకు ఉద్యోగులు దేశంలోని ఇతర రిజర్వు బ్యాంకు బ్రాంచీ ఆఫీసుల వద్ద ప్రదర్శనలు జరిపారని అఖిలభారత రిజర్వు బ్యాంకు ఉద్యోగుల సంఘం నేడొక ప్రకటనలో తెలిపింది.

నేడు బొంబాయిలో ప్రదర్శనానంతరం ఉద్యోగులు సభ జరిపారు. ధరలు విపరీతంగా పెరిగిపోయినందున, అసలు జీతనాలు పడిపోయినందునా రిజర్వుబ్యాంకు ఉద్యోగులు మరింత ఇక్కట్లకు లోనుకావలసి వచ్చిందనీ, రెండు సంవత్సరాలుగా తమ జీతనాలలో మార్పులేదనీ చెప్పుతూ సభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. మధ్యవర్తి తీర్పు యింకా పూర్తి కాలేదన్న పాకులో జీతవ్యయ మూచి పెరుగుదలకు అనుగుణంగా కరువు భత్యాన్ని పునఃపరిశీలించడానికి రిజర్వు బ్యాంకు నిరాకరించిందని ఆ తీర్మానంలో వుంది.



విమానాట పాలెం స్టేషనుదగ్గర ప్రారంభమై 50 ఏండ్లయింది. ఆసందర్భంలో ప్రభుత్వం ఈ స్టాంపును విడుదల చేసింది.



ప్రైస్సు కార్మికులు బోనసుకోసం సమ్మె చేస్తున్నారు. వారికి చంద్రం నాయకుడు.

వెంగళప్ప . అటు మామ - ఇటు అల్లుడు. మధ్య నేను, ఇటు స్వామిభక్తి - అటు ప్రజాశక్తి మధ్య ...

చంద్రం కడుపు కక్కుర్తి...

వెంగళప్ప : చంద్రం ! వయస్సు మళ్లినవాణ్ణి. నిదంగా మాట్లాడకు! నాకూ చీమూ, రక్తం ఉంది అత్మద్రోహంకన్న స్వామి ద్రోహం మేలు ! న్యాయం మీవైపు ఉంది కాబట్టినేను మీవైపే! బోనసులు యివ్వాలి.

యజమాని ఏం కాకి అయి ఏం చేశాడో :

తారలు నేస్తాలు

ఎక్కడ? సర్వోదయం?

ఇది సర్వోదయ ఉత్సవాల పక్షం. గాంధీజీ సంస్మరణార్థం జరుగుతున్న కార్యక్రమాలు.

అందరికీ అవసరం సర్వోదయం. సత్యాహింసలు ఆ సర్వోదయానికి స్తంభాలు. వాటిని గురించే కన్నారు గాంధీజీ అనేక కలలు. కనుచూపు మేరలో అవేమైనా కానవస్తున్నాయా అన్న ప్రశ్న ఆ స్థానంలో ఉదయిస్తున్నది ప్రజలకు.

పదమూడు సంవత్సరాలైంది గాంధీజీ హత్యచేయబడి. అప్పటికీ, ఇప్పటికీ పరిపాలిస్తున్నవారు ఆయన అనుయాయులే. అయినా అవి అరుల్లోకి రాలేదు. ఆ అనుయాయుల పాలనలో అవి అరుల్లోకివస్తాయన్న ఆశా జనించడంలేదు. జనిస్తే గాంధీప్రియశిష్యుడు వినోబాజీ "ఇది శ్రేయోరాజ్యంగాదు. కడగండ్ల రాజ్యం" అనేవారుకాదు. "దేశాన్ని ఐక్యం చేయగల సత్తా కాంగ్రెసుకు నశించిందని" ఖండితంగా చెప్పేవారూగాదు.

మహబూబ్‌నగర్ జిల్లాలోకాంగ్రెసు వారులు బ్రతికి బాగావున్న తమలో ఒకర్ని చచ్చిపోయినట్లు ప్రకటించి కిమ్యూనిస్టులపై ఖూనీకేసు బనాయింపచేశారు.

రామదాసు తేయాకు తోటకూలి. ఉద్యోగం పోయింది. తండిపెట్టలేని భర్తను ఆలి విడనాడింది. కొడుకును చంక నెక్కించుకొని కాలినడకను కలకత్తా చేరాడు. చెంబూ, కంబం అమ్ముకుంటే వచ్చిన రెండు రూపాయలూ జేబుదొంగలు కొట్టివేశారు. అడుక్కుతినేందుకు అరిచినా కోటిగొంతుల ఆర్తనాదంలో యీగొంతు వినిపించుకున్నవాళ్ళులేరు. పనివాడు ఆకలి అనియేడ్చాడు. రెండు నయాపైసలిస్తే మరమరాలు కొనుక్కుంటానని దీనాలాపం చేశాడు. భరించలేకపోయింది తండ్రిహృదయం. పోయిందతనికి మతి. నడివీధిలో ఆ బిడ్డను తండ్రి స్వహస్తాలతో ఎత్తి రాతికేసి కొట్టాడు. అంతటితో తప్పింది ఆ గోడు. విన వలసిన బాధ రామదాసుకు. అహింసకూ, సత్యానికీ మాధ్యే వచ్చిందిదైరం. సత్యం అహింసకు ఖూనీ జేసింది. హత్యాసేర మాపాదించిన కోర్టులో రామదాసు సత్యం చెప్పాడు. తానే హత్యచేశానన్నాడు.

న్యాయమూర్తి ప్రశ్నించారు: "ప్రభుత్వం ప్రణాళికలు గురించీ, అభివృద్ధిని గురించీ గొప్పలు చెప్పుకుంటోంది. కోట్లకొలదీ దారిద్ర్యంతో నశిగిపోతుండగా ఎక్కడున్నాయి అవన్నీ? ఇదొక చేదుగాదు ఘటన. లక్షల కొలదీ జరుగుతున్న వాటిలో అందరి దృష్టికీ వచ్చిందొకటి. ఇంతకంటే దేశానికి సిగ్గుచేటు మరొకటుండదు." అయినా చట్టంవుంది. నేరం రుజువైంది. దిగువ కోర్టు ద్వీపాంతరం వేస్తే పైకోర్టు ఒక సంవత్సరం శిక్షగా దాన్ని మార్చింది.

ఎక్కడ సత్యం? ఎక్కడ అహింస? ఎక్కడ సర్వోదయం? ఎక్కడో లేకపోతే లేకపోయినాయి. కాంగ్రెసు పార్టీలోనూ, అమాత్య వర్గాల్లోనూ ఉన్నాయా అన్నది ప్రశ్న. ఉంటే మూకాలేమిటి? పదవులకోసం వేసేమిటి! ఇన్నీ జరుగుతున్నా అవన్నీ ఒట్టిదేనని అగ్రనాయకులు ప్రకటిస్తారేమిటి? ఏకాస్త ఘటన జరిగినా కాల్పులతో తప్ప అంతం కాదేమిటి? అనేకమంది ప్రాణాలు బలిగొనిగాని ఆ చిచ్చు ఆరదేమిటి?

జాతి కులమత ద్వేషాలను అంతం చేయాలని గాంధీజీ ప్రబోధించాడు. ఆ ఉద్యమంలోనే అహుతయ్యాడు. కాని అస్సాంలో జరిగిన జాతి కిక్కులకిల్లోలానికి కాంగ్రెసూ కారణమేనని యీ మధ్య ఒక పరిశీలన సంఘం నివేదించింది.

ఇవన్నీ యీ నాటి ఘటనలు. గాంధీజీ బ్రతికున్నప్పుడే ప్రారంభమయ్యాయి ఇవన్నీ. చనిపోయేందుకు ఒక 18 రోజులముందు ప్రార్థనా సమయంలో గాంధీజీ దేశభక్తకొండా వెంకటప్పయ్యగారి లేఖ చదివి వినిపించారు. అందులో—

"ఆర్థికానికీ, రాజకీయాలకూ సంబంధించిన అనేక చిక్కు సమస్యలకు తోడు కాంగ్రెసువాదులలో వచ్చిన నైతికపతనం ఒక పెద్ద సమస్య అయిపోయింది. ఇతర రాష్ట్రాలలో ఎలావుందోగాని మారాష్ట్రంలో పరిస్థితులు ఎంతో విచారం కలిగిస్తున్నాయి. రాజకీయాధికారం చేతికిరావడంతో వారి తలలు తిరిగిపోయాయి.... కాంగ్రెసువాదులలోవచ్చిన ముఠా తగువులు, శాసనసభ్యులూ, కౌన్సిల్ సభ్యులూ ధనార్జనకోసం చేస్తున్న పనులు మంత్రుల బలహీనత, ఇవన్నీ ప్రజానీకంలో తిరుగుబాటు స్వభావాన్ని రేకెత్తిస్తున్నాయి. ఇంతకన్నా బ్రిటిషు ప్రభుత్వమే నయమని కాంగ్రెసును తిట్టేంత వరకూవచ్చింది."

ఈ లేఖ చదివి ఆ మరునాటినుంచీ గాంధీజీ నిరశనవ్రతం ప్రారంభిస్తామని ప్రకటించారు. ప్రజాళికలూ, అభివృద్ధీ ఎలావున్నా కాంగ్రెసులోవున్న అవినీతిమాత్రం నాటికంటే నేడు ముదురుపాకంలో వున్నదన్నది నిర్వివాదాంశం.

సర్వోదయం అందరి ఆకాంక్ష. శాంతి, అహింసా, సత్యం సమాజానికి వెలుగుదీపాలు. కాని ఆ దీపాలను ఆర్పివేస్తున్నది నేటి సమాజ వ్యవస్థ. అవి వెలగటానికి అవకాశమిచ్చే ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులను సెలకొల్పుకోవాలి. నిజంగా వాటిని కాంక్షించేవారుప్రజలువారి చైతన్యమే మార్పుకు మూలం అవుతుంది.

♦ ♦ ♦

సంపద పెరిగినా ప్రజలకు దారిద్ర్యం వదలలేదు. రాజులూ, నవాబులూ అంతరించినా మన పాలకులకు ఆడంబరాలు తగ్గలేదు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం మన దేశాన్ని విడిచి వెళ్ళినా సామ్రాజ్యానికి ఎనలేనివ్యయంతో సన్మానం చేయడం తప్పలేదు.

ఆడంబరాన్ని గాంధీజీనిరసించాడు. పొదుపును ప్రోత్సహించాడు. ప్రస్తుత రాష్ట్రపతి ఆయనకు ప్రియశిష్యులే. అయినా ఆయన భవనానికి, అనుసరించే రాజలాంఛనాలకూ, గాంధీజీ కోర్కెలకూ వున్న అగాధం చాలా పెద్దది. బ్రిటిషు రాణి రాకతో ఆ అగాధం మరింత కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది.

"ఉల్లిపాయకు పొరలు వలవచ్చు కాని పులికి చారలు వలవలేవు. అలాగే సామ్రాజ్య వాదానికీనూ" అన్నారు ఒకనాడొప్పుడు నెహ్రూపండితులు. కాని ఆ పని ఇప్పుడు సాధ్యపడుతుందా అన్నట్లున్నది పాలకులుకల్పించే వాతావరణం.

మనది సర్వస్వతంత్రిరిపబ్లిక్. మనం పుచ్చుకున్న కానన్ వెల్టు సభ్యత్వం అందుకు భిన్నమైందికా దన్నారు పాలించే పెద్దలు. రాణి బ్రిటిషు రాజ్యాధిపతిగావస్తున్న దేకాని కానన్ వెల్టు అధిపతిగాకాదు అన్నారు. అందరు రాజ్యాధినేతలకూ ఇచ్చినట్లే అతిథి సత్కారం చేస్తున్నామన్నారు.

రాష్ట్రపతి చేసిన సన్మానంలో పైథోణి ఎక్కడా ప్రదర్శితంకాలేదు. పైపెచ్చు "కామన్ వెల్తు రాజ్యాధిపతిగా" అనేకు రాష్ట్రపతే పేర్కొన్నారు. ఇక ఆనేకు రాష్ట్రపతి చేసిన విందుకే 14 వేల మంది ఆహ్వానం అందుకున్నారు. ప్లేటుకు ఇరవై రూపాయలే ఖర్చిచేసున్నా - అక్కడికదే తక్కువ అంచనా. మిగిలిన మూడులక్షలు ఖర్చయి వుండాలి. రాణీ దంపతులు పులి వేటకు వెళ్లితేనే అయిందికి-ర లక్షలు. ఇది పచ్చివలస రాజ్యాధిపతుల మనస్తత్వంగావుందని రిపబ్లిక్ ప్రజలమైన మనకు బ్రిటిషు పత్రికలు గుర్తుచేయవలసివచ్చింది.

ఇప్పుడు రాణీ దంపతులు కలకత్తా నగరాన్ని దర్శించబోతున్నారు. అందుకు జరుగుతున్నాయి అక్కడ సన్నాహాలు. పైన పేర్కొన్న రామదాసు బాధనూ, గాథనూ విన్న కలకత్తా వీధులల్లోనేరాణీరాకసందర్భంలోపాతికవేల రూపాయలు విద్యుద్దీపాల వెలుగుకే ఖర్చుచేస్తున్నారు. మొత్తం నగర అలంకరణకు అయ్యే ఖర్చు 5 లక్షలని కేటాయించారు.

మొదట బ్రిటిషు పాలకులు 1757లో విద్రోహంగా, ఆక్రమించుకున్నది కలకత్తానే. వాళ్లు చేసిన అక్రమాలను కప్పిపుచ్చేందుకు 'కలకత్తా లీకటిగది' అనొకదాన్ని సృష్టించి అందులో తెల్లవాళ్ళను కుక్కి చంపారని శ్వేతజాతుల క్రోధాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నించింది అక్కడిమంజే. సామ్రాజ్యవాదాన్ని విసర్జించిన బ్రిటనుకు ప్రాతిని ధ్యం వహించే ప్రజారాజ్య ప్రతినిధికన్నే అది వేరు. కాక రాణికి సామాన్యంగా, లాంఛన ప్రాయంగా అందరి రాజ్యాధిపతులకూ ఇచ్చినట్లే ఆతిథ్యమిచ్చినాఅర్థం చేసుకోవచ్చు. కాని యీ ఆడంబరానికీ, ఆ ఆతిథ్యానికీ ఎక్కడ పోలిక. అందరి రాజ్యాధిపతులకూ ఇదేవిధంగా ఆతిథ్యమిస్తే మొగలాయి చక్రవర్తులను మరిపించగలరు మన పాలకులు. దేశం దివాళాతీస్తుంది. —రవి.

సర్వోదయ పక్ష ఉత్సవములు

విజయవాడ, జనవరి 10

విజయవాడ దుర్గాపురంలో గాంధీజీ వర్ధంతి జనవరి 30 వ తేదీనుండి ఫిబ్రవరి 12 వ తేదీవరకూ సర్వోదయ పక్ష ఉత్సవాలు జరుపబడుచున్నవి. సర్వోదయ కార్యాలయంముందు ఏర్పరచిన వేదికపై అనుదినం వివిధ ప్రముఖులచే ప్రసంగాలు చేయబడుతున్నవి. ఈ కార్యక్రమాలు మొదటి రోజు శ్రీ గోపరాజు రామచంద్రరావుగారి ప్రసంగంతో ప్రారంభించబడింది.

ఈరోజు విశాలాంధ్ర సంపాదకులు శ్రీ మోటూరు హనుమంతరావుగారు సర్వోదయ ఆశయాలు, సత్యాహింసలు నెలకొనేందుకే సమాజ పరిస్థితులను భౌతికంగా మార్చుతం ఎలా అవసరమో వివరిస్తూ ప్రసంగించారు.

తర్వాత ఉపన్యసించిన 'సంఘం' సంపాదకులు శ్రీ గోపరాజు లవణం గారు గాంధీజీ కేవలం ఆదర్శవాదిగా మాత్రమే కాక యథార్థవాదిగా కూడా ఎలా సంచరించారో వివరించారు.

శ్రీ చర్ల జనార్దనస్వామిగారి కృతజ్ఞతా వందనాలతో సభముగిసింది.

అమెరికాలో జరిగే ప్రపంచవాణిజ్య ప్రదర్శనలో పాల్గొనడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

ఫ్రెంచి విమాన దాడిపై దర్యాప్తు

పారిస్, ఫిబ్రవరి 10

సోవియట్ అధ్యక్షుడు బ్రెజ్నెవ్ ప్రయాణిస్తున్న విమానం మధ్యధరా సముద్రంపై ఎగురుతూండగా ఫ్రెంచి యుద్ధవిమానాలు దాడిజరిపిన సంఘటనపై దర్యాప్తు సాగుతున్నదని ఫ్రెంచి విదేశాంగశాఖ ప్రతినిధి నేడు అన్నారు.

మాస్కోలో సోవియట్ అందజేసిన నిరసనపత్రాన్ని పారిస్‌లో పరిశీలిస్తున్నారని ఆయన చెప్పారు.

అభూత కల్పన

రాబట్‌లోని సోవియట్ దౌత్య కార్యాలయం ఖండన

రాబట్ (మొరాక్కో) ఫిబ్రవరి 10

తన మార్గాన్నితప్పి ప్రమాద ప్రాంతంలోకి వెళ్లినందునే మధ్యధరా సముద్రంపై సోవియట్ అధ్యక్షుని విమానాన్ని ఫ్రెంచి యుద్ధ విమానాలు అడ్డగించాయని ఆల్జీర్స్‌లో నేడు ఫ్రెంచి అధికారి చేసిన ప్రకటనను రాబట్‌లోని సోవియట్ దౌత్య కార్యాలయం ఖండించింది. ఫ్రెంచివారి కథనంపూర్తిగా నిరాధారమనీ, అభూతకల్పన అనీ అధ్యక్షుడు విమానాన్ని నడిపిన పైలట్ అన్నట్లు దౌత్య కార్యాలయం పేర్కొన్నది.

రష్యా ఉపమంత్రితో ఫ్రెంచి ప్రతినిధి చర్చలు

మాస్కో, ఫిబ్రవరి 10

సోవియట్ అధ్యక్షుడు బ్రెజ్నెవ్ ప్రయాణిస్తున్న విమానాన్ని ఫ్రెంచి యుద్ధవిమానాలు అడ్డగించిన విషయమై ఇక్కడి ఫ్రెంచి ఛార్జిడీ అఫైర్ అయిన గ్రాండ్‌విల్లీ నేడు సోవియట్ ఉపవిదేశాంగమంత్రి ఆర్కాడీసోబోలోవ్‌తో 15నిమిషాలు సంభాషణ జరిపారు. "వాస్తవ విషయాలను వెల్లడించడానికే" గ్రాండ్‌విల్లీ ఈ సమావేశం ఏర్పాటు చేశారని ఫ్రెంచిదౌత్య వర్గాలు అన్నాయి. గ్రాండ్‌విల్లీ రేపు ఉదయం సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికోను కలుసుకొంటారని తెలుస్తున్నది.

మాస్కోలోని ఫ్రెంచిరాయబారి ప్రస్తుతం పారిస్‌లో ఉన్నందున ఆయనకు బదులుగా సీనియర్ దౌత్య ప్రతినిధి అయిన గ్రాండ్‌విల్లీ వ్యవహరిస్తున్నారు.

అల్జీరియా విప్లవ సైనికులపై దాడి

ఆల్జీర్స్, ఫిబ్రవరి 10

అల్జీరియా దక్షిణ, పశ్చిమ భాగాలలో ఫ్రెంచివారు సైనిక చర్యలు జరిపి 52 మంది అల్జీరియా విప్లవకారులను చంపివేయడమో లేక పట్టుకొనడమో చేశారని నేడిక్కడ ప్రకటించారు. చచిపోయిన వారిలో విప్లవ నాయకులలో ఒకరైన లెబ్రాక్ సాదీ చెన్ మూసా ఉన్నారు.



ప్రభుత్వానికి వ్యతిరేకంగా జనవరి 6 న ప్రదర్శనలు జరుపుతున్న 40 వేల మంది బెల్జియం కార్మికులు.

దినసరి కార్మికుల వేతనాలపై ప్రభుత్వ కమిటీ నిర్ణయం

ట్రేడ్‌యూనియన్ వర్గాల హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

రోజుకూలి విషయంలో వేతన నిర్ణాయక సంఘం చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించినందుకు ఇక్కడ ట్రేడ్‌యూనియన్ వర్గాలు సంతోషం వెలిబుచ్చారు

రైల్వేలు, సి.పి.డబ్ల్యు.డి., కేంద్ర రక్షణశాఖ, తంతి, తపాలాశాఖల్లో పనిచేస్తున్న రెండులక్షలకుపైచిలుకుగా వున్న సిబ్బందికి ఈ సిఫార్సులఫలితంగా కనిస వేతనాలు, ఓవర్‌టైమ్ వేతనాలు, వారపుసెలవులు, నియమబద్ధమైన పని గంటలు వగైరా సౌకర్యాలన్నీ లభించనున్నాయి. ఒక్క రైల్వేలలోనే రోజుకూలీలు లక్షన్నరకుపైగా వుంటారు.

ఈ సిబ్బంది అంతా చాలాకాలంగా డిమాండ్ చేస్తున్న ఈ సౌకర్యాలను ప్రభుత్వం ఇప్పుడు అంగీకరించినందుకు సంతృప్తి కలిబుచ్చడంతోపాటు, నూతన నిర్ణయాలు అమలు జరగడం విషయమై ట్రేడ్‌యూనియన్ నాయకులు చాలా జాగరూకతతో పరిశీలిస్తూంటారు. నిజమైన దినసరి కూలీనికి మాత్రమే రోజుకూలీ పద్ధతినిపరిమితంచేయాలన్న అవసరాన్ని గూర్చి వారు నొక్కి చెపుతున్నారు. ప్రస్తుత పద్ధతి ప్రకారం సంవత్సరాల తరబడి పర్మనెంట్ ఉద్యోగంగల పనిలోనే అనేక సంవత్సరాలు ఎనివారు ఉంటూన్నప్పటికీ వారినిరోజుకూలీలుగానే పరిగణించడం జరుగుతుంది.

ఈ విషయమై ఒక ప్రముఖ కార్మిక నాయకుడు వ్యాఖ్యానిస్తూ, ఇప్పటికి 30 సంవత్సరాలుగా ప్రభుత్వ శాఖలలో వందలాది పనివారు పనిచేస్తున్నారనీ, అయినప్పటికీ వీరు దినసరి సిబ్బందిగానే పరిగణింపబడుతున్నారనీ, వారికి ఎట్టి హక్కులూ, సౌకర్యాలూ లేవనీ చెప్పారు. ఈ సందర్భంలో అజున బోర్డు కార్మికశాఖలో జరిగిన ఉదంతాన్ని పేర్కొన్నారు. ఆ శాఖలో 42 సంవత్సరాలుగా పనిచేసే ఒక ఉద్యోగి చివరకు ఎట్టి సౌకర్యాలులేకనే రిటైర్ అవాల్సివచ్చింది.

ఇటువంటి కేసులన్నింటినీ వెంటనే పరిష్కరించాలని వారిని రెగ్యులర్ సిబ్బందిగానే పరిగణించాలనీ ఫలితంగా వారు రిటైర్మెంట్ సౌకర్యాలు పొందే అవకాశం వుంటుందనీ ట్రేడ్‌యూనియన్లు డిమాండ్ చేయనున్నాయని తెలుస్తోంది.

కొన్ని లోపాలు

ప్రభుత్వ నిర్ణయంలో మరో లోపముగుపుందని ట్రేడ్ యూనియన్ వర్గాలు అంటున్నాయి. ఏమంటే అత్యవసర (కంటెన్‌జంట్) సిబ్బందిలో కొన్ని రకాలవారికి వేతనాసంఘం సూచించిన సిఫార్సులకు ఒత్తిడి చేశారు.

నేటి సమావేశంలో కూడా యిదే విషయమై వారు నొక్కి చెప్పారు. కమిషన్ ఉన్నతాధికార సంఘంగా వుండాలని, ఈ విషయమై ప్రభుత్వం లోగడ యిచ్చిన హామీకి కట్టుబడి వుండాలని వాదించారు. తమ వ్యతిరేకతల్లా శ్రీ మెహర్ ఆ స్థానంలో వుండరాదనే నని, కమిషన్ నియమనుకంపట్లకాదనివారు చెప్పారు. వాస్తవానికి తాము కమిషన్ నియమనుకాన్ని హర్షిస్తున్నామన్నారు.

ఈ విషయాలపై మంత్రి శ్రీ నందా తన అభిప్రాయం చెబుతూ, కమిషన్ అధ్యక్షులుగా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు జడ్జిని నియమించడం సాధ్యంకాని పనని, శ్రీ మెహర్ ఇందుకు తగిన వ్యక్తేనని చెప్పినట్లు తెలుస్తోంది.

ఒకవేళ శ్రీ మెహర్ తీర్పులలో ఏ ఒక్కదానినైనా సుప్రీంకోర్టు త్రోసివేసి ఉన్నప్పటికీ, ఆయన తీర్పులనేకం సుప్రీంకోర్టు ఆమోదించిందని మంత్రి అన్నారు. అందువల్ల యజమానుల ఆందోళన కేవలం అపోహలతో కూడుకుని వున్నదని చెప్పారు

కార్మిక ప్రతినిధులు కూడా శ్రీ మెహర్‌ను మార్చరాదని, అలా చేసినట్లయితే అదొక చెడు సంప్రదాయాన్ని సృష్టించినట్లవుతుందనీ అన్నారు.

ఆహారధాన్యాలపై రిజర్వు బ్యాంకు నిబంధనలు

సడలిస్తూ ఉత్తర్వు

బొంబాయి, ఫిబ్రవరి 10

ఆహార ధాన్యాలు హోమాగా పెట్టుకొని బ్యాంకులు అప్పులివ్వడాన్ని పరిమితం చేస్తూ లోగడచేసిన ఉత్తర్వులోని నిబంధనలు సడలించాలని రిజర్వు బ్యాంకు నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ మినహా మిగతా అన్ని రాష్ట్రాలలోను ధాన్యం బియ్యంపై అడ్వాన్సులకు గరిష్ఠ పరిమితులను 1960 వ సంవత్సరంలో అనుమతించిన స్థాయిపై 100 కి 110 వంతులు హెచ్చించడం.

క్రితం ఏడాదికన్న ఈసంవత్సరం ఆహారధాన్యాల సరఫరా మొత్తంమీద మెరుగ్గా ఉండగలదనికూడా రిజర్వు బ్యాంకు తెలిపింది.

బోనస్ కమిషన్ అధ్యక్షుడు

శ్రీమెహర్‌నుతొలగించాలని యజమానుల ఒత్తిడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

బోనస్ కమిషన్ అధ్యక్షులైన శ్రీ ఎం. ఆర్. మెహర్ స్థానే మరొకరిని అధ్యక్షులుగా నియమింపజేయడానికి యజమానులు చేసిన ప్రయత్నం విఫలమైంది. గాని, కమిషన్‌ను త్రైపాక్షిక సంఘంగా విస్తృత పర్చడానికి ప్రభుత్వం చేసిన సూచనపై తమ అభిప్రాయాలను తెలుపుకోవడానికి ఆరు వారాల వ్యవధిని మాత్రం పొందగలిగారు.

బోనస్ కమిషన్‌లో ఎవరెవరుండాలి, కమిషన్ విచారణాంశాలేమిటి మున్నగు విషయాల్ని గూర్చి నేడిక్కడ కేంద్ర కార్మికమంత్రి శ్రీ నందాతో కార్మిక, యజమానుల ప్రతినిధులు సమావేశమై చర్చించారు.

కమిషన్ అధ్యక్షపదవిని మార్చాలని యజమానుల ప్రతినిధులు కోరగా అందుకు శ్రీ నందా తిరస్కరించారు. ఈ మార్పుకు కార్మికప్రతినిధులుకూడా వ్యతిరేకత తెల్పారు. అయితే కమిషన్‌లో కార్మిక, యజమానుల ప్రతినిధులనుకూడా సభ్యులుగా నియమించడానికి ప్రభుత్వం సుముఖతగావున్నట్లు మంత్రిసూచనగా చెప్పారు. కమిషన్‌కు నివేదించాల్సిన విచారణాంశాలను గూర్చి కార్మిక, యజమానుల ప్రతినిధులతో చర్చించిన తరువాత తుదినిర్ణయం జరుగుతుందని కూడామంత్రి చెప్పారు. అయితే ఈ విషయమై వివిధ యజమానులు పరిశీలించిన తరువాతనే తమ నిర్ణయం తెలుపుతామని యజమానుల ప్రతినిధులు అన్నారు. దానిపైవారికి ఆరువారాల వ్యవధి యివ్వడం జరిగింది.

యజమానుల ప్రతినిధులు నిన్న కార్మిక మంత్రిని, ప్రధానిని కూడా కలుసుకుని, బోనస్ కమిషన్ అధ్యక్షులుగా శ్రీ మెహర్ వుండరాదని, సుప్రీంకోర్టు జడ్జిగాని, లేదా హైకోర్టు జడ్జిగాని ఆ స్థానంలో వుండాలని కోరినట్లు తెలిసింది.

కొన్ని రకాల వారికి వేతనాసంఘం సూచించిన సిఫార్సులకు ఒత్తిడి

నేటి సమావేశంలో కూడా యిదే విషయమై వారు నొక్కి చెప్పారు. కమిషన్ ఉన్నతాధికార సంఘంగా వుండాలని, ఈ విషయమై ప్రభుత్వం లోగడ యిచ్చిన హామీకి కట్టుబడి వుండాలని వాదించారు. తమ వ్యతిరేకతల్లా శ్రీ మెహర్ ఆ స్థానంలో వుండరాదనే నని, కమిషన్ నియమనుకంపట్లకాదనివారు చెప్పారు. వాస్తవానికి తాము కమిషన్ నియమనుకాన్ని హర్షిస్తున్నామన్నారు.

ఈ విషయాలపై మంత్రి శ్రీ నందా తన అభిప్రాయం చెబుతూ, కమిషన్ అధ్యక్షులుగా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు జడ్జిని నియమించడం సాధ్యంకాని పనని, శ్రీ మెహర్ ఇందుకు తగిన వ్యక్తేనని చెప్పినట్లు తెలుస్తోంది.

ఒకవేళ శ్రీ మెహర్ తీర్పులలో ఏ ఒక్కదానినైనా సుప్రీంకోర్టు త్రోసివేసి ఉన్నప్పటికీ, ఆయన తీర్పులనేకం సుప్రీంకోర్టు ఆమోదించిందని మంత్రి అన్నారు. అందువల్ల యజమానుల ఆందోళన కేవలం అపోహలతో కూడుకుని వున్నదని చెప్పారు

కార్మిక ప్రతినిధులు కూడా శ్రీ మెహర్‌ను మార్చరాదని, అలా చేసినట్లయితే అదొక చెడు సంప్రదాయాన్ని సృష్టించినట్లవుతుందనీ అన్నారు.

తర్జుమాల్లో స్వేచ్ఛ అవసరమని మద్రాసుమంత్రి

మదురై, ఫిబ్రవరి 9

ఇతర భాషల నుండి స్వచ్ఛమైన తమిళభాషలోనికి తర్జుమాలు వుండాలనే ఛాదస్తం పనికిరాదు. రెండు మూడు తరాలవరకూ విద్యాసంస్థల్లోనూ, పరిపాలనలోనూ తమిళభాష వాడుకోవానికే వీలు లేకుండా పోతుందని మద్రాసు హోంమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు హెచ్చరించారు.

మదురై కళాశాల తమిళ సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ భక్తవత్సలం యిలా అన్నారు:

"తమిళ భాషపట్ల అతి ఉత్సాహంవల్ల విద్యాసంస్థల్లోనూ, తదితర కార్యకలాపాల్లో తమిళం వాడకం కుంటుపడే ప్రమాదమున్నది. మాతృభాషపట్ల ఉత్సాహం చూపడం మంచిదే. అయితే అది గట్లుతెగి ప్రవహిస్తే నష్టం కలుగజేస్తుంది.

శాస్త్రీయ, సాంకేతిక పదజాలాన్ని నిర్దిష్టం చేయడంలో విద్యార్థులకు, అధ్యాపకులకు సమానంగా ఉపయోగకారిగా వుండాలి. ఆచరణయోగ్యం కానిపదాలను సృష్టించినందువల్ల అనుకున్నభావం ఆ పదంద్వారా స్ఫురింపచేయడానికి వీల్లేకుండాపోతుంది. కొన్ని సందర్భాల్లో పదాలు ప్రజలకు తికమకలు పట్టించడమేగాక తప్పు అర్థాన్ని కూడా యిస్తున్నాయి.

సమాజంలోనూ, ప్రభుత్వంలోనూ తమిళభాషకు సముచిత స్థానాన్ని ఇవ్వాలని ప్రభుత్వం ఆదరిలాగానే ఉత్సాహపడుతున్నది. ఇతర భాషలనుండి స్వచ్ఛమైన తమిళంలోనే తర్జుమాలు వుండాలని ఛాదస్తంగా మొండి పట్టుపడితే, రెండు మూడు తరాలవరకూ విద్యకుగాని, పరిపాలనలోగాని తమిళభాషకు తాడు కొనడానికి అవకాశం లేకుండాపోతుంది.

ఇటీవల నేను సోవియట్ యూనియన్ వెళ్ళాను. మాస్కో కళాశాలల్లో తమిళభాష నేర్పుతున్నారు. అక్కడ గ్రంథాలయాల్లో తమిళ పుస్తకాలున్నాయి."

మొక్కల పెరుగుదలపై ధ్రువ ప్రభావం

మాస్కో, ఫిబ్రవరి 10

మొక్కల పెరుగుదలపై ధ్రువాకర్షణ ప్రభావంగురించి 1960లో సోవియట్ శాస్త్రజ్ఞులు చేసిన పరిశోధన అత్యంత మౌలికమైంది అని నోరయర్ సిసకాన్ అను ప్రసిద్ధ సోవియట్ శాస్త్రవేత్త సోవియట్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తు సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. ఈ పరిశోధన ఫలితంగా దక్షిణధ్రువ అయస్కాంత క్షేత్రంవైపుకు తిరిగివుండే మొక్కల వేళ్ళు మిగతా వాటికంటే చురుగ్గా పెరుగుతాయని వెల్లడైంది. ఉత్తర దక్షిణ ధ్రువ ఆకర్షణలుగల ఒక కృత్రిమ అయస్కాంత క్షేత్రాన్ని సృష్టించి అందులో ఈ పరిశోధనలు చేశారు.

అనుగుణంగా వేళపాలు నిర్ణయింపబడలేదు, ఒక్క పొరరక్షణశాఖలోనే ఈ జాబితా క్రిందకువచ్చేవారు 10 వేలమంది బస్, లారీడ్రైవర్లు వున్నారు.

గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె అనంతరం ఉత్పన్నమైన పరిస్థితిని చక్కదిద్దేందుకు గానూ ప్రభుత్వం ఉద్యోగులపట్ల కక్షసాధించే వైఖరిని పూర్తిగా విడనాడడానికి, తిరిగి వారి ట్రేడ్‌యూనియన్ హక్కులను పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలనికూడా కార్మిక నాయకులు కోరుతున్నారు. (ఐ. పి. ఎ.)

పాఠశాలలకు రేడియో కార్యక్రమాలు

సలహాసంఘం సిఫార్సు

హైద్రాబాద్, ఫిబ్రవరి 9

ఇంకా ఎక్కువ స్కూళ్ళలోని బడిపిల్లలు తెలుగులో పాఠశాలల కార్యక్రమాలను వినడానికి వీలుగా రేడియో కార్యక్రమాల వేళలను అపరాహ్నంనుంచి మధ్యాహ్నానికి అంటే 1-40 గంటలనుంచి 12-10 కి మార్చాలని నిన్న యిక్కడ సమావేశమైన ఆకాశవాణి హైదరాబాదు, విజయవాడ కేంద్రాల విద్యా విషయక కార్యక్రమ సంయుక్త సంప్రదింపుల సంఘం సిఫారసు చేసింది. కొన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థులు యీ కార్యక్రమాలను విడవకుండా వినడానికి ప్రస్తుతపు వేళలు అంత అనుకూలంగా లేవని భావించబడింది.

సమావేశానికి హైద్రాబాద్ స్టేషన్ డైరెక్టర్ శ్రీ జి. పి. యన్. నాయర్ అధ్యక్షత వహించారు.

రేడియో పాఠశాలా కార్యక్రమాల పీరియడు మామూలు బడిపీరియడ్లో ఒకటిగా పరిగణించడం అవసరమని, హెడ్ మాస్టర్లకు గట్టిగా నచ్చచెప్పాలని కూడా సంఘం సూచించింది. ఈ కార్యక్రమాలను శ్రద్ధగా వినేవారికి ఏదోవిధమైన పరగణను వుండేటట్లు చూడాలని కూడా సూచించింది.

ఉత్తర వియత్నాం లేఖ:

సోషలిస్టు పద్ధతిలోకి మారుతున్న ఆర్థికవిధానం

హనోయ్, ఫిబ్రవరి 10

ఉత్తరవియత్నాంఆర్థిక విధానంలో కొత్తమార్పులురావటంవల్ల తేలికపరిశ్రమలు త్వరితగతిని అభివృద్ధి పొందుతూ దేశం ఎంతో పురోగమిస్తున్నది.

ఉత్తర వియత్నాం ఇదివరకు అత్యధికభాగం రోజువారీ వినియోగ వస్తువులను ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకొనేది. అటువంటివల్లా ఇంకో అయిదేళ్ళవాటికి తమ ప్రాథమికావసరాలకు కావలసిన వాటినన్నిటినీ తమ దేశంలోనే తయారుచేసుకోబోతుంది.

ఈ తేలిక పరిశ్రమల ఉత్పత్తి ఇదివరకటికన్నా 80 రెట్లు పెరిగింది. గుడ్డలు, పంచదార, సబ్బులు, పొగాకు అగ్గిపెట్టెలు, ఎనామిల్ తదితర వస్తువులూ ఇప్పుడు చాలా హెచ్చుగా ఉత్పత్తి అవుతున్నాయి.

ప్రభుత్వ రంగం స్తరణ

ఉత్తరవియత్నాంలోని ఇంచుమించు ప్రయివేటు పెట్టుబడిదారీ పారిశ్రామిక వ్యాపార సంస్థలన్నీ సంయుక్త ప్రభుత్వ - ప్రయివేటు సంస్థలుగానో, సహకార సంస్థలుగానో మార్చబడ్డాయి. సోషలిస్టు పద్ధతుల్లోకి మార్చబడిన 3882 ప్రయివేటు సంస్థల్లోనూ 2097 సంస్థలు ప్రయివేటు పెట్టుబడిదార్లవి. మిగతాది ప్రయివేటు ఉత్పత్తిదార్లకూ, పాపుయజమానులకూ చెందినవి. ప్రభుత్వం ఈ ఏడాదిలో మూడేళ్ళ ప్రణాళిక ఒకటి తయారుచేసి, పారిశ్రామిక వ్యాపార సంస్థలన్నిటినీ, సోషలిస్టు పద్ధతుల్లోకి మార్చటం మొదలుపెట్టింది. తద్వారా ప్రభుత్వ రంగాన్ని విస్తృతపర్చాలని ఉద్దేశం. ఇందులో వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్రాము

చరిత్ర పరిణామంలోనే మహత్తరమైన నూతనాధ్యాయం

వలసవిధానం విచ్ఛిత్తి చెందుతున్న ప్రపంచ గమనంపై నికిటా క్రుశ్చేవ్ ప్రసంగం

జాతీయ స్వాతంత్ర్యం సంపాదించిన ప్రజలు, శాంతి, సాంఘికాభ్యుదయాలకై సాగే పోరాటంలో మరో మహత్తరశక్తిగా రూపొందింది.

జాతీయ విముక్తి ఉద్యమం సామ్రాజ్యవాదంపై గట్టి దెబ్బతీస్తూ, శాంతిని బలపత్తరంచేసి, సాంఘికాభ్యుదయాన్ని త్వరితంచేస్తూంది. సామ్రాజ్యవాదంపై సాగించే విప్లవపోరాటానికి, ప్రస్తుతం అత్యంత ముఖ్యకేంద్రాలు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలు. యుద్ధంతర్వాత, సుమారు 40 దేశాలు జాతీయ స్వాతంత్ర్యం సంపాదించాయి. సుమారు 150 కోట్ల మంది ప్రజలు వలస బానిసత్వపు సంకెళ్ళను ఛేధించుకున్నారు.

81 కమ్యూనిస్టు, వర్కర్ల పార్టీల సమావేశం, సోషలిస్టు వ్యవస్థ ప్రపంచ అవతరణకే, చారిత్రిక ప్రాధాన్యంలో ప్రథమ స్థానమిచ్చింది. జాతీయ విముక్తి ఉద్యమం ధాటికి, వలస బానిసత్వ వ్యవస్థ విచ్ఛిన్నం పొందడమనే విషయానికి చారిత్రిక ప్రాధాన్యంలో రెండవస్థానమివ్వడానికి సముచిత కారణముంది.

మానవజాతి చరిత్రలో అద్భుతమైన నూతనాధ్యాయం తెరవబడింది. తమ దేశాలనుండి సామ్రాజ్యవాదులను సంపూర్ణంగా వెళ్ళగొట్టి, తమ గమ్యానికి తామే అధినాథులైన ఆ ప్రజలు ఏమి చేస్తారో ఊహించడం సులభం దీనితో మానవజాతి అభ్యుదయ శక్తులఖండంగా పెంపొందుతాయి

మానవ సంస్కృతికి పురాతన కేంద్రమైన ఆసియాను ఉదాహరణగా తీసుకోండి. ఈ ఆసియాఖండప్రజలకు గల అపారశక్తులను చూడండి! సామ్రాజ్యవాదంనుండి ఆర్థికంగానూ, రాజకీయంగానూ ఇప్పటికే విముక్తి పొందిన, విముక్తిపొందే క్రమంలోనూ ఉన్నట్టి వీరాచిత అరబ్బు ప్రజల పాత్ర ఎంత ఘనమైనది! మానవజాతి నిప్పుడు నెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకులో ఏ భాగమీ ఆసియా ప్రజలంతా నిర్వహించగల పాత్ర ఎంతటి ఘనమైంది!

మైలురాళ్ళు ఆఫ్రికా

మన యుగంలో అత్యంత ప్రధాన ఘటనల్లో ఆఫ్రికా ప్రజలు మేల్కొనడం ఒకటి. ఉత్తర, మధ్య ఆఫ్రికాలో డజన్లకొద్దీ దేశాలప్పుడే స్వాతంత్ర్యం సంపాదించాయి. దక్షిణాఫ్రికా కుతకుత ఉడుకుతోంది. దక్షిణాఫ్రికాలో ఫాసిస్టు చెరసాలలు దుమ్ములో కలిసిపోవడం ఖాయం. కాంగో, యూగాండా, తదితర ఆఫ్రికా దేశాలు స్వాతంత్ర్యం పొందడం ఖాయం.

ఈ సమస్య సంవత్సరాల్లో, అమెరికా సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘటనలో చురుగ్గా పోరాటం సాగించే పరోరంగం అవతరించింది. ఆ నూతన రంగమే లాటిన్ అమెరికా. జాతీయ విముక్తి ఉద్యమశక్తుల పెరుగుదలకుఎక్కువగా ఈ నూతనశక్తి అవతరణ కారణం. కొద్దికాలం క్రితంవరకూ, ఆ పెద్ద ఖండంతా అమెరికా అనే ఒక్క పేరుతో చలామణి అవుతుండేది. దానికి కారణంకూడా లేకపోలేదు. లాటిన్ అమెరికా, అమెరికాసామ్రాజ్యవాదపు ఇరుసుకు సర్వవిధాలా కట్టివేయబడింది.

నేడో, ఆ అమెరికా ఖండ గుర్తేది అమెరికా స్వంత ఆస్తికాదని, లాటిన్ అమెరికా ప్రజలు తమ పోరాటం ద్వారా రుజువుచేస్తున్నారు. లాటిన్ అమెరికా, కుతకుత ఉడుకుతూన్న అగ్నిపర్వతాన్ని స్ఫురింపచేస్తోంది.

అనేక దేశాల్లోఉన్న నియంతృత్వ ప్రభుత్వాలను విముక్తిపోరాటజ్వాలలు తుడిచిపెట్టేవేళాయి. మహత్తరమైన విప్లవశకం ప్రపంచ మంతటా ప్రతిధ్వనించింది.

క్యూబావిప్లవం సామ్రాజ్యవాదాడుములను త్రిప్పికొడుతూంది అంతేకాదు, ప్రజలే అధికారంలోకి రావడమూ, ప్రజలే తమసంపదకు యజమానులు కావడములో గల ప్రాధాన్యతను వ్యాప్తిచేస్తూ, జాతీయ విముక్తిపోరాటంలో ఒక నూతన, ఉన్నతదశను కూడా సూచిస్తోంది విప్లవయుత క్యూబా తో ఐక్యంగావుండడం, లాటిన్ అమెరికన్ ప్రజలొక్కరి కర్తవ్యమేకాక, సోషలిస్టుదేశాలూ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం ప్రపంచ కార్మికవర్గ ముల కర్తవ్యం కూడా.

జాతీయ విముక్తి ఉద్యమం, సామ్రాజ్యవాదవ్యతిరేకఉద్యమంవలస విధాన విచ్ఛిత్తితో, సామ్రాజ్యవాదం మరింత బలహీనపడింది. సామ్రాజ్యవాద దోపిడీ నిలయంగా ఉండు పద్ధతికి, అనేక ప్రాంతాలూ, బహుళ సంఖ్యలో ప్రజా బాహుళ్యం స్వస్తి చెప్పడంకాని, స్వస్తి చెబుతూండడం కాని జరుగుతూంది; అంతేకాక సామ్రాజ్యవాదానికి చౌకగా ముడిసరుకుల వనరులుగా వుండే పద్ధతికి చాల ప్రాంతాలు స్వస్తిచెప్పాయి. సోషలిస్టు దేశాలూ, అభ్యుదయ మానవాళి సహకారంతో, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు సామ్రాజ్యవాద శక్తులపైనా, వాటి ముఠాలపైనా దెబ్బమీద దెబ్బమీద తరచుగా కొట్టున్నాయి.

ప్రజల స్వాతంత్ర్యానికీ, స్వేచ్ఛాభివృద్ధికై పోరాడిన, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాదేశాల సోదర కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులను ఆహ్వానించడం మాకెంతో సంతోషంగా వుంది.. ఆ ఖండాల్లో నేడు యాభై పైగా దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలున్నాయి. తత్ఫలితంగా, కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావం పరిధి విస్తృతమై నిజంగా ప్రపంచవ్యాప్తి చెందింది.

1919 లో ప్రాచ్య ప్రజల కమ్యూనిస్టు సంస్థల ద్వితీయ అఖిల రష్యా కాంగ్రెసులో ప్రసంగిస్తూ లెనిన్ యిలా చెప్పారు:

"....పాత సామ్రాజ్యవాదానికి రష్యన్ బోల్షివిక్కులు గండికొట్టి, వారు విప్లవానికి నూతనమార్గాలేర్పరచేందుకై కష్టమైన కర్తవ్యాన్ని గాక అత్యంత అసాధారణ ఉదాత్త కర్తవ్యాన్ని నిర్వహించు భారాన్ని కూడా స్వీకరించగల్గారు. అటుఖండంతప్పుడు ప్రాచ్యక్రామిక ప్రజా బాహుళ్యానికి ప్రాతినిధ్యం వహించే మీకు నుంచి గురుతరమైన, మరింత నూతన కర్తవ్యం ఎదురయింది. (లెనిన్ కలెక్టెడ్ వర్క్సు రష్యన్ సంపుటం, 80 వ భాగం 187-88 పే.)

ఆ క్రామిక ప్రజలు చేయకున్న స్థాయితో నిమిత్తం లేకుండా, వారిలో గల విప్లవ కాంక్షను ప్రోత్సహించాలని లెనిన్ చెప్పారు.అంతేకాదు. ఉగాండ పోరాటంలోఆయాదేశాల్లోగలప్రత్యేక పరిస్థితుల్లోనూ, ఇతర దేశాల కార్మిక వర్గంతో సమైక్యం చేయుటలోనూ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని వర్తింపచేయాలని ఆయన చెప్పారు. (పైన పేర్కొన్న గ్రంథంలో 141 పే).

లెనిన్ ప్రబోధించిన యీ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినప్పుడు, ఎక్కడా కూడా ఆ కర్తవ్యం ఇంకా సాధింపబడలేదు. ఆ కర్తవ్యాన్ని ఎలా నిర్వహించాలనేదుకు ఒక పుస్తకంటూ లేదు. జాతీయ స్వాతంత్ర్యం కొరకు పోరాడుతున్న దేశాల్లోనూ, జాతీయ స్వాతంత్ర్యం సాధించిన దేశాల్లోనూ, కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడు ఎక్కువ అనుకూల స్థానంలో ఉన్నవి. ఎందుగల నంటే, పెట్టుబడిదారీ విధానం ఎంతో బలుగుతూంటేఉంచి ప్రాంతాల్లోనూ, దేశాలలోనూ మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతాన్ని అర్థంచేసుకుంటే పొందిన బ్రహ్మాండమైన అనుభవం ఇప్పుడా దేశాల పార్టీల ముందుంది.

ప్రపంచ కమ్యూనిస్టు వుద్యమం పొందిన యీ అనుభవం, కమ్యూనిస్టు లందరకూ ఒక అమూల్యమైన సంపద. ఏపార్టీ అయినా తనదేశంలో, ఈ అనుభావాన్ని సరిగా వుపయోగించుకుని, అనుసరించవలసిన విధానాన్ని సరిగా రూపొందించుకోవచ్చు.

తమ ప్రజలతో సన్నిహితంగా ఉండేందుకు ఏదిఉత్తమమైన మార్గమో అన్న ప్రధాన ప్రశ్నపైన ఈ పార్టీలు కేంద్రీకరిస్తున్నాయి. సామ్రాజ్యవాదమూ, అంతర్జాతీయ అభివృద్ధి నిరోధక శక్తులపైనా, పోరాటం సాగించక పోయినట్లయితే సుంచిభవిష్యత్తుకలుగదో ప్రజాబాహుళ్యానికి ఏ విధంగా నచ్చచెప్పాలి: సోషలిస్టు దేశాలతోనూ, ప్రపంచ కార్మిక ప్రజల అగ్రగామి అయిన కమ్యూనిస్టుశక్తులతో అంతర్జాతీయ సౌహార్దతను ఏవిధంగా దృఢతరంచేయాలన్న సమస్యపై ఈ పార్టీలు కేంద్రీకరిస్తున్నాయి.

స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం, సోషలిజం సూత్రాలతో ఉన్న ప్రపంచంలో మనం యిప్పుడు పొల్గొంటున్నాం. అట్టి నూతన ప్రపంచం ఒక బ్రహ్మాండమైన చారిత్రక క్రమం. ఆ క్రమంలో వివిధ విప్లవ, ప్రజాస్వామిక ధోరణులు సోషలిస్టు ఉద్యమాలతో ఐక్యంగా ఉండి, సహకరించి, నిర్ణయాత్మకప్రభావాన్ని కిలుగచేస్తున్నాయి. జాతీయ-విముక్తి ఉద్యమం విజయాలకు సోషలిజం విజయాలే ఎక్కువగా కారణం. ఆ జాతీయ విముక్తి ఉద్యమ విజయాలు, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో అంతర్జాతీయంగా సోషలిజం స్థానాలను తిరిగి బలపరుస్తాయి.

ఇదీ, లెనినిస్టుదృక్పథంలో చారిత్రక మూలకు నిజమైన అర్థం. ఈ దృక్పథమే, కమ్యూనిస్టుపార్టీలకూ, సోషలిస్టు దేశాలకూ, ప్రాతిపదికగా ఉండే విధానం. (స్వాతంత్ర్యం కొరకు పోరాడుతున్నట్టి, లేదా, ఇప్పటికే స్వాతంత్ర్యం సంపాదించినట్టి ప్రజలతో సన్నిహిత మిత్రత్వాన్ని దృఢపరుచు విధానం.)

కార్మికవర్గం సోషలిజంకైసాగించిన పోరాటముతో జాతీయ విముక్తి ఉద్యమానికి సంబంధం లేదనీ, సోషలిస్టు దేశాల సహకారంతో మిత్తం లేకుండానే ఆ ఉద్యమం స్వతంత్రంగా అభివృద్ధి చెందిందనీ బూర్జువావర్గమూ, రివిజనిస్టు రాజకీయవాదులూ చెప్పుతారు. అంతేకాదు, వలసప్రభువులు తమ వలసప్రజలకు స్వాతంత్ర్యం ప్రసాదించారనికూడా వాదిస్తారు.

బూర్జువా వర్గ రాజకీయవాదులు రివిజనిస్టు రాజకీయవాదులు చెప్పే అబద్ధాలు, నూతనంగా స్వతంత్రం సంపాదించుకున్న దేశాలను సోషలిస్టు శిబిరం నుండి వేరుచేయడానికి చెప్పేవే; అంతర్జాతీయరంగంలో ఆ దేశాలు సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించడానికి బదులుగా,అవి "మూడవశక్తిగా" వ్యవహరించాలని రుజువు చేయడానికి వారి అబద్ధాలను సృష్టిస్తున్నారని వేరుగా చెప్పనక్కర్లేదు

మహత్తర అక్టోబరు విప్లవానికి పూర్వం, వలస బానిస బంధనాలను త్రెంచుతూవచ్చడానికి ప్రజలు చేసిన యత్నాలు విఫలమై సంగతి చారిత్రక వాస్తవం. ప్రపంచంలో కనీసం ఒక భాగంలో సోషలిజం విజయం పొందే వరకూ, వలసవిధానాన్ని నిర్మూలించగల సమర్థతలేదనేదానికి రుజువు చూపారే.

వలస విధానాన్ని కదలించుకున్న దేశాలు తమ కళ్ళకు అంటిపెట్టుకుని ఉండేందుకుకూడా, సామ్రాజ్యవాద శక్తులూ, ముఖ్యంగా అమెరికా శక్తులూ ప్రయత్నిస్తున్నాయి. తద్వారా ప్రపంచ పెట్టుబడిదారీ విధానపు బలాలు పెంచుకోవాలనీ, ఆ విధానానికి పునరుజ్జీవంపోసి, దృఢతరం చేయాలనీ సామ్రాజ్యవాదశక్తులూ, అమెరికా ప్రయత్నిస్తున్నాయి.

ఆర్థిక స్వాతంత్ర్యం

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలపై ఒత్తిడి తేవడానికి సామ్రాజ్యవాదులకు శక్తివంతమైన ఆర్థిక సాధనం ఒకటి వున్నదనే ది. వాస్తవాలపరిశీలిస్తే, సరిగా అంగీకరించవలసి ఉంటుంది. రాజకీయంగా స్వాతంత్ర్యం పొందిన కొన్ని దేశాలను ఆర్థిక అస్వాతంత్ర్యపు బంధనాల్లో బంధించుటయేగురువారికనూ విజయం పొందుతున్నారు.

వలస పాలనలను నెరుగా స్థాపించడం ఇక ఏమాత్రం సాధ్యపడక, సామ్రాజ్యవాదులు స్వాతంత్ర్యం పొందిన దేశాలను దోపిడిచేయుటకూ, బానిసత్వంలో వుంచుటకూ మారు రూపాలనూ, పద్ధతులనూ ప్రయోగిస్తున్నారు

అదే సమయంలో, వలస విధాన శక్తులు యీ దేశాల్లోగల అంతరంగికి అభివృద్ధి నిరోధక శక్తులను బలపరుస్తున్నాయి; ఆ దేశాలపై కీలుబొమ్మ నియంతృత్వ ప్రభుత్వాలను రుద్దుతున్నాయి. ఆ దేశాలను సైనికకూటములోకి ఈడుస్తున్నాయి. సామ్రాజ్యవాద దేశాల మధ్య తీవ్రమైన వైరుధ్యాలున్నప్పటికీ, జాతీయ విముక్తి ఉద్యమాన్ని వ్యతిరేకించుటలో ఆసామ్రాజ్యవాద దేశాలన్నీ సంయుక్తంగానే తలచుగా చర్యలు సాగిస్తున్నాయి.

కాని, వలస పాలనను కదిపివేసి, ప్రజల భవిష్యత్తును రూపొందించే సకల అంశాలను పరిశీలనలోనికి తీసుకున్నట్లయితే, సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించే సామాజిక శక్తులకే అంతిమంగా పైచేయి అవుతుందని తేల్తుంది.

కానీ సమస్యలు, ప్రతిదేశంలోనూ తీవ్ర పోరాటంవలన, పరిష్కరింపబడ్డాయి. జాతీయ విముక్తి ఉద్యమాల సమస్యలపై ఈ 81 కమ్యూనిస్టు, వర్కర్లపార్టీలసమావేశ ప్రకటన ముఖ్యమైన ప్రతిపాదనలను చేసింది కమ్యూనిస్టుపార్టీ కర్తవ్యాలనూ, వివిధ వర్గాలూ, వివిధ సాంఘిక గ్రూపుల పట్లచూపవలసిన వైఖరినీ ఆ ప్రకటన నిర్వచించింది. మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీల అభిప్రాయాల విస్తృతను విస్తృతం చేస్తూ, వివిధ వర్గాలూ, వివిధ సామాజికశక్తులందుగల విప్లవయుతఅవకాశాలను గరిష్ఠ పరిమితిగా ఉపయోగించుకోవాలని ఆప్రకటన పిలుపిచ్చింది. అంతేకాక, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలోనికి అందరి మిత్రులనూ తీసుకురావాలని పిలుపిచ్చింది. అసంబద్ధంగానూ, ఊగిసలాడుతూ, అస్థిరంగా వున్నప్పటికీ, వారందరినీ, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో కూడాగట్టాలని ఆ ప్రకటన చెప్పింది.

కమ్యూనిస్టులు విప్లవవాదులు క్రొత్త అవకాశాలను స్పష్టంగా చూడడంలో గాని, గమ్యాన్ని చేరుటకు అత్యుత్తమపద్ధతులను కనుగొనుటలో కాని వారు విఫలం కావడమనేది చెడ్డవిషయం. జాతీయ ప్రజాస్వామిక ప్రభుత్వాలను ఏర్పరచాలని ప్రకటనలో చెప్పబడిన భావంగురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి జాతీయ ప్రజాస్వామిక ప్రభుత్వాల లక్షణాలనూ, వాటి కర్తవ్యాలనూ ఈ ప్రకటన తెలియచెప్పింది

ఆ దేశాల్లో ప్రజలు స్వాతంత్ర్యం సాధించుకుని, జీవితాన్ని తిరస్కారపద్ధతుల్లో ఇప్పుడు గడుపుతున్నారు. అటువంటప్పుడు ఆ దేశాల్లో బహుళ రకాల పరిస్థితులున్నప్పుడు సాంఘికాభివృద్ధిని పరిమాణాలుగా మార్చడానికి అనేక ధోరణులు తిప్పనిసరిగా ఉత్పన్నమవుతాయనే విషయాన్ని చెప్పవలసి ఉంది

నూతనంగా స్వతంత్రం పొందిన దేశాల్లో సామ్రాజ్యవాద ఊబిలో వేళ్ళు సంపూర్ణంగా పెనవేసుకుటకూ, ఆర్థిక పరిణామ అవశేషాలను తుడిచిపెట్టుటకూ జరిగే పోరాటములోనూ, సోషలిజం వైపు అంతరపురోగమనానికి అవరోధాలను తొలగించుకుటకూ, జాతీయసంఘటనలో కార్మికవర్గం నాయకత్వ పాత్రను వహించాలి. అందుకుగానూ, ఆ దేశాల్లో గల ప్రజల ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక జీవనంలోగల ప్రత్యేకతలను పరిగణలోనికి తీసుకోవాలి; దేశంలోగల సంచి శక్తులన్నింటినీ ఐక్యంచేయాలి, మార్క్సిస్టు - లెనినిస్టు సిద్ధాంతాన్ని ఆ దేశాల్లో సరిగా వర్తింపచేయడమన్నది, పైచెప్పిన కర్తవ్యాలను సాధించేటందుకు రూపాలను అన్వేషించుటలోనే ఖచ్చితంగా యిమిడిఉంది.

నేడు, సామ్రాజ్యవాద అభివృద్ధి నిరోధకవర్గాలు, నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలపై కమ్యూనిస్టు వ్యతిరేకతను రుద్దడానికి నానా తంటాలు పడ్తున్నాయి. అట్టి తరుణంలో, కమ్యూనిస్టు భావాలనుగురించీ కమ్యూనిస్టు ఆదర్శాలను గురించీ నిజమైన వివరణ యివ్వడం అత్యంత ముఖ్యం. జాతీయ ప్రభుత్వాలు తీసుకునే సాధారణ ప్రజాస్వామిక చర్యలను కమ్యూనిస్టులు బలపరుస్తారు. అదే సమయంలో ఈ చర్యలు, ఏమాత్రం సోషలిస్టు చర్యలు కావని ప్రజాబాహుళ్యానికి వారు వివరిస్తారు.

వలస సంకెళ్ళ నిప్పుడు బద్దలు కొడ్తున్న ప్రజల ఆకాంక్షలను, సోషలిస్టుదేశాల క్రామిక ప్రజలూ, యావత్తు ప్రపంచ కమ్యూనిస్టులూ ప్రత్యేకంగా ప్రశంసించారు. అందరికన్నా బాగామాత్రమే ఓటింగులో పాల్గొనలేదు. అవగాహన చేసుకున్నారు.

యావత్తు శ్రామిక జనావళి శ్రేయస్సే మన ప్రాపంచిక దృక్పథం. అందుకోసమే మనం పోరాడుతున్నాం అటువంటప్పుడు, అభ్యుదయానికి ప్రజలు సరైనమార్గాన్ని చేబట్టేందుకూ, వారి భౌతిక, మానసిక శక్తులు పుష్పించేటందుకై మనం చేయగలిగినదంతా మన విధానం ద్వారా చేయాల్సివుంది. సోషలిస్టు దేశాల్లో ప్రజలకుగల విశ్వాసాన్ని బలపత్తరంచేయాలి.

స్వాతంత్ర్యం సంపాదించిన దేశాలకు సోవియట్ యూనియనూ, తదితర సోషలిస్టుదేశాలూ సహాయ మందించడంలో ఒకేఉద్దేశ్యం ఉంది. ఆఉద్దేశం యిదే: సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తూన్న ఆ దేశాల స్థానం బలపత్తరం కావడానికి దోహదం చేయడం; ఆదేశాల జాతీయార్థికాభివృద్ధిని పెంపొందించి ప్రజల జీవనాన్ని అభివృద్ధి చేయడము.

వలసదేశాలు "నాధ్యమైనంత తక్కువకాలంలో, స్వాతంత్ర్యం పొందేటట్లు చేయుటకు" పురోగతి చెందిన దేశాల కార్మికవర్గం అత్యంత ఆసక్తిదాయకంగా ఉన్న సంగతి చెబుతూ, ఎంగెల్సుచెప్పిన యీ విషయం గమనార్హం: ఒక విషయం స్వానుభవం: విజయవంతమైన కార్మిక వర్గం, తన విజయాన్ని నాశనం చేసుకోనకుండా, మరో దేశంపై దౌర్జన్యాన్ని గుద్దలేదు." (మార్క్సు, ఫ్రెడరిక్ ఎంగెల్సువర్క్సు రష్యన్ సంపుటము 27 వ భాగం. 288, 289 వ పేజీల్లో)

అంతర్జాతీయ బాధ్యత

విజయవంతమైన కార్మిక వర్గానికి అంతర్జాతీయంగాగలబాధ్యత ఈ క్రింది కర్తవ్యాలను నిర్వహించుటలోవుంది:

వలస బానిస సంకెళ్ళలోగల చిరకాలంగల తుత్తునియలు చేయడంలో, ఆర్థికంగా వెనుకబడివున్న దేశాల ప్రజలకు తోడ్పడం; సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలోనూ, స్వతంత్ర నిర్ణాయాధికారానికీ, స్వతంత్రాభివృద్ధికీ గల హక్కుకై సాగిసాగే పోరాటంలోనూ ఆ ప్రజలకు సర్వతోముఖ సహాయాన్నందించడమూను.

వలసప్రజలకు సోవియట్ యూనియన్ నిజాయితీ గలిగిన మిత్ర దేశంగావుంది; అప్పుడూ అదే విధంగా వుంటుంది. వారి హక్కులనూ, ప్రయోజనాలనూ, స్వాతంత్ర్యమునకై వారి ప్రయత్నాన్నీ సోవియట్ యూనియన్ ఎల్లప్పుడూ ఎలుగెత్తి చాటుతూనే వుంటి స్వాతంత్ర్యం పొందిన దేశాలతో సోవియట్ యూనియన్ తన ఆర్థిక, సాంస్కృతిక సహకారాన్ని బలపత్తరం చేయడమూ, అభివృద్ధి చేయడమూ కొనసాగిస్తుంది

వలస దేశాలకూ, వలస ప్రజలకూ స్వాతంత్ర్యం యివ్వాలన్న ప్రకటనను సోవియట్ యూనియన్ 15 వ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి నివేదించింది.

ఈ ప్రతిపాదనపై ఐక్యరాజ్యసమితిలోనూ, బయటా జరిగిన తీవ్రమైన రాజకీయ పోరాటం ఫలితంగా, సర్వసభ్య సమావేశం ఆ ప్రకటనను ఆమోదించింది. సోవియట్ ప్రకటనలో గల కీలకఅంశం యీ విధంగా ఉంది:

వలసవిధానమూ, అది కొనసాగుతూన్న అన్ని రూపాలనూ, కొనసాగింపబడ్తూన్న అన్ని పద్ధతులనూ త్వరితంగా రూపుమాపాలి. ఐక్యరాజ్యసమితి ఆమోదించిన తీర్మానంలో సుంచికొరకే ఈ అంశం ప్రధానంగా ఉంది.

స్వాతంత్ర్య లక్ష్యాన్నీ, ప్రజల స్వతంత్ర జాతీయాభివృద్ధి లక్ష్యాన్నీ, నిరాటంకంగా, దృఢంగా సంరక్షిస్తున్న సోషలిస్టు దేశాలన్నింటికీ, అభ్యుదయ శక్తులకూ యీ తీర్మానం ఒక విజయం. ఈ పుణ్య ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో చర్చించబడినప్పుడు సోషలిస్టు దేశాలూ, తటస్థదేశాలూ వలస రాజ్యాధిపతులను ఏకాకులను చేశాయి (వలస విధానం రద్దుకు తటస్థదేశాలుకూడా పనిచేస్తున్నాయి). ఈ విషయం ఇక్కడ నొక్కి చెప్పడం అవసరం.

దురాక్రమణ సైనిక కూటముల సభ్య దేశాలైన నార్వే, డెన్మార్కు వంటి దేశాలు కూడా వలస విధానం రద్దుకు ఓటు చేశాయి. వలస రాజ్యాధిపతులకు చెందిన తొమ్మిది దేశాలు ఓటింగులో పాల్గొనలేదు.

ఈ విషయం చాలా ముఖ్యం. వలస విధాన రద్దుకు ఏయేదేశాలనుకూలమో, "స్వేచ్ఛా దేశాలు"గా చెప్పుకోబడుతూన్న దేశాల వైఖరి ఏమిటో ఈ విషయం ప్రపంచానికి ఎరుకపరిచింది.

ఓటింగులో పాల్గొనకుండా వున్నదేశాల్లో, అమెరికా, బ్రిటను, ఫ్రాన్సు, స్పెయిన్, పోర్చుగల్లు బెల్జియం వుండడంలో, అసలు విషయం బహిర్గతం కావడంలేదా?

వలస విధానం పూర్తిపోయినా, యింకనూ చెప్పుకోదగినంత నిరోధక శక్తిని కల్గివుండి, అనేక నుండి ప్రజలను చెప్పలేని బాధలకు గురిచేస్తూఉంది. పునరుత్థానదశలోఉన్నట్టి, అభివృద్ధి నిరోధకమూ అయినట్టి అన్ని శక్తులూ ఆ వలస విధానం వెనుక చేరాయి.మానవజాతికి గురోయుద్ధాన్ని తెచ్చే అనేక ఘర్షణలకు ప్రత్యక్ష కారణమూ, లేదా పరోక్ష కారణమూ వలసవిధానమే.

వలసవిధానమే యుద్ధప్రమాదానికి మూలం

అనేక సందర్భాల్లో వలస విధానం చెప్పుకుటేవలను సృష్టించింది. అట్టి వలస విధానమే నేటి యుద్ధప్రమాదానికిమూలం. అవలసవిధానంపదే పదే, పిచ్చిలోపంతో, విరుచుకుపడ్తూంది. అదే, విషయం ఆల్జీరియా, కాంగో, లావోస్‌ల్లో పారుతూన్న రక్తప్రవాహం సగ్గంనా వెల్లడవుతోంది; వలస విధానమింకనూ కోటానుకోట్ల ప్రజలను బానిససంకెళ్ళల్లో బంధించింది.

జాతీయ స్వాతంత్ర్యంసంపాదించిన సకల ప్రజలూ, స్వాతంత్ర్య ఫలితాలను అనుభవించుటలేదు. వారి ఆర్థిక వ్యవస్థలపై విదేశ గుత్త కెట్టుబడిదారులే ఇంకనూ ఆధిక్యంకల్గి ఉండటమే అందుకు కారణం.

సామ్రాజ్యవాదపు వలసవ్యవస్థ కడపటి అవశేషాలను నిర్మూలించడమూ, వలసరాజ్యాధిపత్యపుల్ల నుండి యిప్పుడు విముక్తి సంపాదించుకుంటూన్న ప్రజలను బలపర్చడమూ, విముక్తి ఆశయాలలక్ష్య సాధనకై వారికి తోడ్పడడమూ, సోషలిస్టు దేశాల ప్రజలూ, కమ్యూనిస్టులూ, ప్రపంచమంతటాగల అభ్యుదయ కాములూ తమ కర్తవ్యంగా భావించుకుంటున్నారు.

('వరల్డు మార్క్సిస్టు రివ్యూ' త్రైమాసిక జనవరి సంచికనుండి పునర్ముద్రితం).

వితండవాదం

ప్రాణదానంలో మృతుల సహాయం

—డాక్టర్ వ్లాడిమీర్ డెమిఖోవ్

[చనిపోయినవారి శరీరాలనుండి ముఖ్య అవయవాలను తీసి, చనిపోయే పరిస్థితులలోనున్నవారి శరీరాలలో అమర్చి ప్రాణాలు రక్షించడం, పనిచేయడం మానివేసిన అవయవాలను తిరిగి పనిచేయించడం సాధ్యమేనని ప్రఖ్యాత సోవియట్ సర్జన్ ఈ వ్యాసంలో వివరించారు

శారీరక అవయవాలను అమర్చడంలో ప్రథమ మాస్కో వైద్యసంస్థలో జరుగుతున్న శస్త్రచికిత్సకు నాయకత్వం వహిస్తున్న డాక్టర్ డెమిఖోవ్ ప్రఖ్యాత సోవియట్ సర్జన్లలో ఒకరు. పూర్తిగా చెడిపోయిన అవయవాల స్థానంలో నుంచి అవయవాలను అమర్చడానికి సంబంధించిన శస్త్రచికిత్సకు తన జీవితాన్ని అంకితం చేశారు.]

పూర్తిగా చెడిపోయిన లోగి అవయవాలకు బదులుగా శస్త్రచికిత్సద్వారా అమర్చడం అనేది జయప్రదంగా జరుగుతున్నది. రక్తం పంపించడం ద్వారా (అవగా ద్రవరూపపు మాంసపుముద్దలు) అనేకలక్షలప్రాణాలు కాపాడడంసాధ్యమైంది. ప్రొఫెసర్ ఫిలటోవ్ పద్ధతిలో చెడిపోయిన కంటిలోని కార్నియాను తీసి కొత్తకార్నియాను అమర్చడంద్వారా వేలాది మందికి పోయిన కంటిచూపు తిరిగి లభించింది. బాగా కష్టపడి ఒక మనిషి శరీరంనుండి తీసిన చర్మం మరొకని శరీరంపై అతికించడం కూడా జరుగుతున్నది.

చర్మం అతికివుండటం కాత్కాలికమే అయినా ప్రాణరక్షణ కల్పిస్తుంది. కేవలంఒక రక్తంతీసి బ్రతికివున్న వారి శరీరంలోనికి ఎక్కించడం సాధ్యమేనని మొదటిసారి సోవియట్ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ మమోవ్ నిరూపించారని ఈ సందర్భంలో పేర్కొనడం సమంజసంగా వుంటుంది.

శరీరంనుండి మూత్రాశయం తీసి బ్రతికి ఉన్నవారి శరీరంలోఅమర్చడానికిత్రిమ్రుస్సం చేసింది ప్రొఫెసర్ వోరోనోవ్ అను సోవియట్ శాస్త్రజ్ఞుడే. ధైర్యంగా వారు చేసిన ఈ ప్రయత్నం వలన, ఈ యాత్రాశయం ఎక్కువ రోజుల పాటు తిరిగి దక్కేలా పనిచేస్తున్నట్లు వారు కనుగొన్నారు.

రోగిఅతిక్రమాన్వితిలోవున్నప్పుడు అవయవాలు తిరిగిపనిచేయడం, అవి గంటలకు బదులు రోజులు-వారాల తరబడి పనిచేయగలవు.

మూత్రపిండాలు మరియు గుండె, లోగి శరీరావయవాలతో కలిపి, భద్రపరచకముందుదానిని రోగిశరీరానికి పనులకై వుంచి దానిద్వారా రక్తి ప్రసారం జరుగుటట్లు చేస్తే, ఆ అవయవం ఎక్కువకాలం, బలంగా శాశ్వతంగా పని చేయగలదని ఆశించవచ్చు. తర్వాతి ఆ అవయవాన్ని శరీరంలోని దాని సహజ స్థానంలో అమర్చవచ్చు.

మాంసపు పోలికలు భారీ మార్పులలో శరీరంలోనికి అర్థ బూరుకుంటే, 'ఇమ్యునోలాజికల్ సెలెక్టివిటీ' స్థితి ఏర్పడుతుంది. అంటే, శరీరంలోనికి కొత్త పదార్థం, లేక అవయవం అర్థపడానికి ఎటువంటి శారీరక ప్రతిచర్యలు వుండవు.

చర్మం చిన్న చిన్న ముక్కలుగా మరో శరీరానికి అతికించినప్పుడు త్వరగా అరుక్కుపోవచ్చు, అవి సరిగ్గా లోపాలు వాటా పెద్దముక్కను అతికించినప్పుడు చక్కగా అతుక్కుపోతుందనీ సోవియట్ శాస్త్రజ్ఞులు జాబితోవ్ నిరూపించారు.

ఒకే జాతివారిలో చర్మం, కండరాలు చక్కగా అతుక్కుపోగలవని తేలు, గురి కొందరు సోవియట్ శాస్త్రజ్ఞులు నిరూపించారు.

కొత్తగా పూర్తి అవయవాలు

(మిగతా 6 వ పేజీలో)

శరీరంలోనికి కొత్తగా అమర్చబడిన ముఖ్యమైన ఒక అంగం కొద్దికాలపు పని చేసినప్పటికీ అతను కోలుకోవటానికి సహాయం చేయగలదు.

ఈ అంగాలు తాత్కాలికంగా కాక శాశ్వతంగా పనిచేసేలాగుకూడా త్వరలోనే రాగలదు.

నేను, నాతోపాటుగా శరీరావయవములు మార్పడంలో కృషిచేస్తున్న శాస్త్రజ్ఞులు చాలా సంవత్సరాలుగా గు

మెల్‌బోర్న్ టెస్టు

మెల్‌బోర్న్, ఫిబ్రవరి 11

వెస్ట్ ఇండీస్‌జట్టు మొదటి ఇన్నింగ్సులో 292 పరుగులను పూర్తి చేసిన తరువాత ఆస్ట్రేలియా జట్టు బ్యాటింగు ప్రారంభించి శనివారం ఆట ముగిసేసరికి మూడువికెట్లకు 286 పరుగులు చేసింది. ఈ రెండు జట్టులకు చివరి టెస్టు పోటీ నిన్నటి ఇక్కడ ప్రారంభమైంది

జనతా బనియన్లు

జనతా నిట్టింగ్ కో

తిరుపూరు

శూలహారిణి

పరిమాణకూలలకు. లేక కడుపు నొప్పి లు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము. పైత్యాధిక్య ఎన్నిసంవత్సరముల నుంచి యున్నవా, ఎంత సోడా వుప్పు సేవించియున్నవా, ఏ వయస్సులో యున్నవా అనేదేమీ లేకనే బాగుచేయబడును.

15 రోజుల మందు ఖరీదు రు 20/- ముందుగా పంపి/ అడ్వాన్సు పంపవలెను

అనుభవ వైద్యశాల

బ్రాంచి. 177/ గోవిందప్ప నాయక్ వీధి. మద్రాసు 1

స్టాకిస్టు జ్యోతి మెడికల్ హాల్, గవర్నరుపేట, విజయవాడ-2. గుడివాడ హనుమంతరావు. తెనాలి. పద్మనాభ మెడికల్ స్టోర్స్ - గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ పశుపోషణశాఖవారి

అధ్వర్యమున

ఆంధ్రప్రదేశ్ పశు ప్రదర్శనం

కాకినాడ

ఫిబ్రవరి 19,20,21 వ తేదీలలో

ఆంధ్రప్రదేశ్ పశుపోషణశాఖవారి అధ్వర్యమున కాకినాడలో ఆంధ్రప్రదేశ్ పశు ప్రదర్శనము అతి వైభవముగా జరుపబడును.

పశ్చిమ, గోదావరి జిల్లాలకు రైతు ఖాతాదారులకు పశువులకు, కోళ్ళకు, తదితర పెంపుడుజంతువులకు తీసుకువచ్చుట [illegible] ప్రదర్శనములో పాల్గొని బహుమతులు పొందగోరుచున్నాము. ప్రదర్శనంలో పాల్గొను పశువులకు, కోళ్ళకు, రైతులకు సౌకర్యములు గలవు

వివరములకు తూర్పుగోదావరి జిల్లా పశువైద్య కార్యాధికారి వారి వద్ద తెలుసుకోగలరు

ఆంధ్రప్రదేశ్ పశుపోషణ శాఖ, రాష్ట్ర పశు ప్రదర్శన కమిటీ.

కాకినాడ, 25-1-1961.

మీకు అమృతాంజనము ఎప్పుడు కావలసినప్పటికీ మీకే తెలియదు. ఇంట్లో ఎప్పుడూ ఒక బుడ్డిని ఉంచండి. ఎలైనా నమ్మకమైనది.

అమృతాంజన్ లిమిటెడ్

14/15, అప్పర్ చర్చి రోడ్డు, మద్రాసు-2

కొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ

AMT-AM 1000

తెనుగు: శ్రీ అట్లూరి పిచ్చేశ్వరరావు

"ఈలోకం ..... రఫియా!.... ఈలోకంవొక్క పాడు లోకం, రఫియా!" అన్నాడు ఆనంద్ అతిమెల్లగా.

"నాకు తెలుసు; కొత్తకబుర్లుంటే చెప్పు."

ఇంకే కథలో అర్థం కాలేదు ఆనంద్‌కి. కాస్సేపాగి, "నేను కృతఘ్నుణ్ణికాదు రఫియా" అన్నాడు, నీళ్ళు.

"నేనన్నానా?"

"కాదు, రఫియా! నేను కృతఘ్నుణ్ణి కాదు. నేను చేస్తూన్నదంతా మనందరికీ; నీకు, నాకు, బాగుపడాలంటే యింకోమార్గంలేదు. నీకు మాత్రం తెలియదూ.... యీ సినిమా లోకం యెట్లాంటిదో నీకు మాత్రం తెలియదూ? ఎవరో వొకరు సిఫారసు చెయ్యకపోతే పైకిరావడం కష్టం. రాజలత, మంచూద్, రంజా, భల్‌కుమార్ .... వీళ్ళంతా అలా పైకొచ్చినవాళ్ళే. ఎట్లా వొచ్చారో భగవాన్ మీకెక్కడ వొచ్చినవాళ్ళే...."

"అర్థమైంది ఖుజాలు పట్టుకుంటున్నావ్!"

ఆనంద్ యీ ప్రశ్నకి జవాబు చెప్పలేదు. "ఈ ప్రపంచమే అంత. ఒకనిచ్చెన లాంటిది. పై మెట్టెక్కగానే, క్రింద మెట్టు మీదనుంచి కాలుతీసి పారివెయ్యాలి. క్రింద మెట్టు వొదలకపోయ్యాయి. రాజలత నాకొక మెట్టులాంటిది. నాకు హీరోగా ఛాన్సిప్పిస్తా అని. హీరోగా పైకి పోగానే రాజలతని వదిలేస్తాను. రాజలత యిప్పుడున్న హీరోయిన్లంతరకంటే గొప్పది; నీకూ తెలుసు. నాకు ఛాన్సిప్పించాలనుకుంటే యిప్పించెయ్యగల విషయం."

"అదొక మెట్టు!"

రఫియా తండ్రి చేయిమీదా తన చేతుల్లో తీసుకున్నాడు ఆనంద్, రఫియా కళ్ళల్లోకి చూటానికాడూనాడు. "రఫియా! నేను నీ ప్రేమిస్తున్నాను. నా జన్మలో యిరకేవ్వర్నీ ప్రేమించలేదు. నీ బాధ నాకు తెలియదనుకోకు. నేనూ బాధపడుతూనే వున్నాను. నీ బాధ నా బాధ కాదూ! కాని యేం చేస్తాం. నీకోసం, నాకోసం, యీ పిల్లలకోసం నేనీ పని చెయ్యక తప్పదు. నేను హీరోగా కాగానే, ఒక పెద్ద భవంతి కొనుక్కుందాం: మంచి మంచి కార్లు కొనుక్కుందాం. అప్పుడు మనకీ బాధలు ఎడబాటుపడరం లేదు. నువ్వీ సినిమాల్లో పని చెయ్యడం మానేద్దువుగాని. ఈ నీచపని మానేద్దువుగాని...."

"నీచపనా? ఆత్మాభిమానం, అత్మగౌరవమూ చంపుకోకుండా చేసే పనంతరకూ నీచపనివవ్వాలి కాదు!" అంటూ పురిమింది రఫియా; "నీ వుద్దేశం యేమిటి? కాపాలుకుంటే నేనీ యిల్లు మూచ్చేశాపోయేదాన్నా? బంగళా కాకపోతే మానె, కొత్త ఫ్లాటైనా తీసుకోలేకపోయేదాన్నా? కొత్త బ్యూక్ కారు కాకపోతేమానె, సెకండ్ హాండ్ కారైనా కొనుక్కోలేకపోయేదాన్నా? కుళ్ళేకం కుంటున్నావా వాళ్ళంతా? పేదవాళ్ళేనే. వడ్లు దంపీ, కూరలమ్ముకునీ, ఫ్యాక్టరీల్లో పనిచేసీ పొట్ట పోసుకునే వాళ్ళేనే. వాళ్ళు మానాభిమానాన్ని చంపుకోలేదనే గౌరవాన్ని కుళ్ళుకోలేదే బలహీనతల్ని ఆసరాగా కాని కింబుగడతావెందుకు? అంగత్తెలు కాకపోవడం మూలాన్న వాళ్ళేం అల టిగున్నారనుకోబాకు. వాళ్ళల్లో నాకంటే అందగత్తెలున్నారు. వాళ్ళకు రేడియోగ్రాములు లేవు, కాసులులేవు, ఫ్లాటులు లేవు, బంగాళా పనిమల్లేవు.... వాళ్ళు వేళ్ళలు కాలేదేగా? స్తుంపుండుకుంటగానే, పుండులులేక బిడ్డలు చచ్చిపోతున్నా, వాళ్ళు మానాభిమానాన్ని అమ్ముకోవటం లేదే. సిగ్గు చంపుకోలేదే....

నువ్వంటే యివ్వాళే అమ్ముడుపోయినవ్వావు; ఆ గాబర్డీన్ సూట్ కోసం, ఆ అందమైన పైకోటుకోసం, ఆ నిగనిగలాడే బూట్లకోసం అమ్ముడుపోయావు ఈ అత్తుకు గుగుల్లో కువ్వెంలో అందంగా వున్నా ననుకుంటున్నావేమో, నేన్నెప్పుడూ నువ్వెట్లావుంటీనీ? బజారు పనిషికుల్లే వున్నావ్; చౌకబారు చవటలాగున్నావ్!!"

ఆనంద్ యిఖకుడ్డు నిలబడలేకపోయాడు. ముఖంకందుగడ్డలిపోయింది. "నీకు పిచ్చెక్కింది; మతిపోయింది" అంటూ లేచాడు.

రఫియా తల్లిదగ్గరకెళ్ళి, ఆనిడ చేతిలో ఒక వందరూపాయల నోటు పెట్టాడు! "అమ్మా; యి వ్వాళ రఫియా మరీ పిచ్చి పిచ్చిగా వాగుతోంది... మీకు నా సంగతి తెలుసుగా. నేను .... యిదిగో యీ వందా వుంచండి.... డ్రతీ నెలా పంపిస్తూ వుంటాలెండి. మీ కెవ్వడేమనుకున్నా మైనా నాకొక్కబుర్రుచెయ్యండి. యేవీ సంకేహించొద్దు.... యెందుకూ అసలు నేనే పంపుతూంటాలెండి నెలవారీ ఖర్చులు...."

ఇంతలో రఫియా, సింహంలా, ఒక్క దూకుతో తల్లిదగ్గర కొచ్చి పడింది. తల్లి చేతుల్లోనుంచి వందరూపాయలనోటు లాక్కుని, అక్కడి కక్కడే బరబరా చింపి, ముక్కలుచేసి పారేశింది. "నేనేసిన మేలు కీ మైల పడిన డబ్బిస్తావా?" అంటూ.

"అరికాదు రఫియా...." అంటూ యేమిటేమిటో అనబోయాడు ఆనంద్.

రఫియా అతన్నింకేమీ మాట్లాడనివ్వలేదు. "ఛీ, ముండెక్కిణ్ణుంచెళ్ళిపో! యింకెప్పుడూ యీ గడప తొక్కొద్దు. నీ ముఖం నాకు చూపించొద్దు" అంటూ నిప్పులు కక్కింది.

ఆనంద్ వెళ్ళిపోయాడు.

అప్పటివరకూ తొకతొక్కిన తాచులాలేచిన రఫియా, అతను బయటికి కదుగుపెట్టగానే, కుప్పలా కూలిపోయింది. రెండు చేతుల్తో నా ముఖం కప్పుకుని బావురుమంది: 'ఆనంద్! నా ఆనంద్! వెళ్లిపోబోకు' అనుకుంటూ ఆనంద్. ఈ ఇల్లు నీది; నేను నీదాన్ని. నన్నొదిలి వెళ్ళిపోబోకానంద్. రా ఆనంద్. తిరిగి రా. నువ్వు తప్ప నాకింకెవ్వరున్నారు? రా ఆనంద్. వెళ్ళొద్దా నంద్. నా చర్మంతో నీకు చెప్పులు కుట్టిస్తానానంద్. నన్నొదిలి వెళ్ళొద్దు. ఆ పాడు ప్రపంచంలో కెళ్ళబాకు రా ఆనంద్.... ఆనంద్!.... ఆనంద్!!.....'

♦ ♦ ♦

పదిహేను రోజులు. పదిహేను రోజులయ్యింది. రాజలత ఆనంద్‌ని తీసుకుని గదిలో కెళ్ళి అంతే. నళ్ళి బయటికి రాలేదు. ప్రొడ్యూసర్లు టీ, ఫలహారం, మధ్యాహ్నం భోజనం, సాయంకాలం టీ, రాత్రిపూట భోజనం అన్నీ ఆ గదిలోనే. ఒక్క నిమిషంగూడా ఆనంద్‌ని వదలివుండడం యిష్టం లేకపోయింది. ఇంతకుపూర్వం ప్రేమున్నా చూచెగని నిషికాదు లత; వీరా యీ ఆనంద్‌మీద మోజు అలా అనిపించింది. అంతి కిరుజ్వాలి వున్నట్లనిపించింది.

'ఆనంద్‌లేని బ్రతుకేం బ్రతుకు!' అనుకుంది రాజలత. 'ఆనంద్ లేకుండా ఘూ పేంగ్ కాలా కెళ్ళకల ?' అనుకుంది. కెళ్ళలేకపోయింది. కెళ్ళలేదు. ప్రొడ్యూసర్లొచ్చారు, పడిగాపులు పడ్డారు. ఉదయం సాయం మిగ్వలేదు. వెళ్లిపోయారు. ఆనంద్‌నిత్యా ఇంకా కర్ని చూడాలనే అనిపించడంలేదు రాజలతకి. ఆ మోహం అంగాంటిది!

ఈ తిరగబాటుస్తే యింట్లో వాళ్ళకి చీలూ, జెర్సీలూ పాకిస్థాన్లుంది. రాజలత తప్పుడు తరుగుళ్ళు తగడానికిది కొత్తనికాదుగాని, యిరిఇలాగే హద్దు మీంపోతే? రాజలత తిలిపండ్రులు ఇంద్రధనుస్సులా బహుశోభలు; రాజలతమాత్రం చిన్నప్పుణ్ణుంచీ గొప్ప రూపసి. ఆ రోజుల్లో రాజలత భర్త శంకర్ డబ్బున్నవాడే. అందుకనే ఐదువేలు పుచ్చుకుని, వయసు ముదిరినవాడని తెలిపి, రాజలత నతిని కిచ్చి పెళ్ళి చేశారు. కాని రోజులన్నీ ఒకలాగానే వుండవు. ఓడలు బండ్లౌతాయి; బండ్లు ఓడలౌతాయి అ్రతుకు బాటే అంతి, గతుకుల మయం శంకర్ డబ్బుపోయింది. భర్తతో పోట్లాడి రాజలత పుట్టింటి కాచ్చేశింది. అన్న అభి మన్యు అప్పటికే అన్ని అలవాట్లూ పరిగినవాడు. చిల్లిన్ని తీసుకు నిమూడో కంటికి తెలియకుండా బోంబే వచ్చేశాడు. రాజలత ఆడది, అందమైంది. నటించగల శక్తుగలది, మగవాళ్ళను మోసపుచ్చగలది. ప్రొడ్యూసర్లు గుట్టలో పడ్డారు. నిచ్చెన మెట్లొక్కొక్కటీ యెక్కి, చివరకి తారాపథం అందుకుంది. ఈనాడు సాటిలేనిమేటి తారై కూర్చుంది. తర్వాత భర్తను పిలిపించుకుంది. ఎంతచెడ్డా భర్తకదా! ఎందుకైనా కుంచిది!! తర్వాతి చుట్టాలొక్కొక్కరూ వచ్చేశారు. అదంతా ఒక చిన్న సామ్రాజ్యం. ఆ సామ్రాజ్యాని కీబడరాణి. మగతాళాళ్ళంతా ఆబడ కిరుణాకటాక్ష వీక్షణాలకోసం తిహతిహలాడి తిపించిపోయే పరాన్నభుక్కులు. గౌరవప్రతిష్ఠల్తో వాళ్ళకు నిమిత్తంలేదు.

ఐనా వాళ్ళ కిప్పుడొక సమస్య వచ్చిపడింది. ఈ తొండముదిరి పూచరపెళ్లి ఐతే; ఈ మోహం ప్రేమగామారి పెళ్ళితో పూర్తయితే? తమ గతేం కానూ! రాజలత ఆనంద్‌ని పెళ్ళిచేసేసుకుంటే తమ బ్రదుకులు బూడిదపాలైపోవూ!

ఈ ప్రశ్న ఎవ్వరూ వైకి వెళ్ళబెట్టకపోయినా; కాని అందర్నీ పేధంయిస్తూనే వుంది. ఈ సంగతి రాజలతకు తెలుసు. తెలిస్తే యెప్పుడో సమాధానం ఇచ్చేసి వుండేది. తెలియకూడదేమో; తోచనూలేదు అసలు యిదన్నీ ఆలోచించేందుకు అవిడకు తీరిక కిక్కడుందిగనుక!

పాత స్పోర్ట్స్ కారొకటి వచ్చి ఆగింది. అందులోంచి డైరెక్టర్ మీర్జా కాహాన్ హుసేన్ దిగాడు. అభి మన్యు వెళ్ళి ఆయన్ని కిక్కణ్ణుంచే తిప్పి పంపించేద్దా మని అనుకుంటూనే వున్నాడు; ఆయన హాల్లోకి వచ్చేశాడు. నోటినిండా తిలసాకులు. అంచేతి మాటలు స్పష్టంగా బయటికి రావు. నీటిగొట్టంలా తుంపరులుమాత్రం తొమరతంపరిగా వచ్చేస్తాయి.

"రాజలతయేది?" అడిగాడు తిమలపునీరుపుక్కిటంట్టి అభి మన్యు చేతులజోడించాడు. "ఏం చెప్పను బాబూ! మాట మూడ్డిగ్రీల జ్వరం!"

"నేన్చూడొచ్చా?" అంటూ నే పడకగదివైపుకు రెండడుగు లేశాడు మీర్జా. అభి మన్యు వెంటనే కళ్ళి దారి కడ్డంగా నిలబడ్డాడు. "యిప్పుడేకర్చు మీసిరండి డాక్టరు కిదిలకూడదన్నాడు."

మీర్జాకోపం వచ్చింది. "ఇవ్వాళ షూటింగుందే. షెడ్యూలాం."

"ఏం చేద్దాం చెప్పండి. వెధర విపజ్వరం విపోయింది. కాల్షీట్ కాన్సిల్ చెయ్యకతప్పదు."

మీర్జా గాభరా పడిపోయాడు. అటూఇటూ చూశాడు. ఉమ్మివూసేందుకేమీ కనిపించలేదు. ఉమ్మి వెయ్యకుండా యింతసేపూ మాట్లాడాడు గాని యిక మాట్లాడ్డానికి వీల్లేదు. అభి మన్యు మీద కినిపెట్టాడు' వెంటనే ఉమ్మి గ్రక్క తెచ్చియిచ్చాడు. మీర్జాకోపు ఖాళీ అయ్యింది. "వెధవ! వెయ్యరూపాయలు వృధాగా యెట్లో పోశిట్లయిపోతుందని నీకు తెలుసుగా అభి మన్యు, మా ప్రొడ్యూసరంతా పిసినిగొట్టోళ్ళు. వాళ్ళు వేళ్ళాడబడితే యీ సినిమాకి నన్ను డైరెక్టుని చేశాడు. నీకు పుణ్యం వుంటుంది; రాజులు పిలుద్దు."

"ఎట్లానండీ!"

"ఒక పిస్కీ నీకా యిస్తాగా నీకు."

"అయ్యో, నా మాట నమ్మలేరండీ మీ రరకీలా యిస్తే నాలు.... విన్నా, యింత జబ్బులో యెట్లా వస్తుంది చెప్పండీ."

ఇక ప్రయోజనం లేదని తోచి పోయింది. జేబులోంచి పొట్లం తీశి, పొట్లంలోంచి కాకాకీలీ తీశి మళ్ళీ బుగ్గన పెట్టుకున్నాడు మీర్జా.

"సరే, యేం చేస్తాం, వెళ్లిస్తాం" అన్నాడు.

మీర్జా అలా వెళ్ళిపోవడం నుంచిది కాదు. పనిజరక్కపోయినా, పొగడి పంపడం నుంచిది. మీర్జా బూతుగీతాలు పాడ్డంలో మొనగాడు.

"మీర్జాగారూ! ఒక్క పాటంటే ఒక్కపాట వినిపించకుండానే వెళ్ళిపోతారా!" అంటూ అభ్యర్థించాడు అభి మన్యు.

మీర్జా సంతోషించాడు. "ఇప్పుడు కాదులేభాయ! టైంలేదు. ప్రొడ్యూసరు ఎదురు చూస్తుంటాడు. ఈసారి కలుసుకున్నప్పుడు...ఊ... సరేనా!" అంటూ చిరునవ్వు నవ్వి వెళ్ళిపోయాడు.

హృదయ్య అనుకున్నాడు అభి మన్యు.

ఇంతలో-

టెలిఫోన్ మోగింది.

అభి మన్యు రిసీవరత్తాడు.

"రాజలత వుందా!" అవతలి నుంచి ప్రశ్న.

"ఎవరూ మాట్లాడేది?"

"నేనే ఛేలాల్ ని."

"నమస్తే సేఠ్‌జీ! మీరా?"

"ఆనంద్ నమస్తే లాపి, రాజలత యెట్లా వుందో చెప్పవయ్యా దేవుడా."

"ఎట్లా ఉంటుంది? జబ్బుగానే వుంది."

"ఎన్ని రోజులయ్యా ఆ జబ్బు? విదురోజులున్నుంచీ వేసిన సెట్టు వేసినట్టుంటేనూ? పోనీ, మా డాక్టర్ని పంపనా?"

"వొద్దండీ. మీ డాక్టరి రెండూ? మా డాక్టరూ గట్టివాడే. ఇరవై నాలుగ్గంటలూ యింటిదగ్గరే వుండి (మిగతా 6 వ పేజీలో)

తణుకులో 'ఆంధ్రమేఘ సందేశం' కృతిసమర్పణోత్సవం

కూర్చున్నవారు (కుడివుండి ఎడమకు) స్వామిఆత్మానంద (కృతికర్త), శ్రీ పి. మార్కండేయశాస్త్రి (కృతిభర్త), శ్రీ పింగళి లక్ష్మీకాంతకవి యం.ఏ., శ్రీ మండలీక వేంకటశాస్త్రి

సినిమాలపై మోజు ప్రపంచ వ్యాపితంగా పెరుగుదల

ప్రపంచంలో వున్న విసోదాలన్నింటికంటే సినిమాలపైనే ప్రజలకు నానాటికీ మోజు పెరుగుతున్నదని అమెరికా పత్రికా "మోషన్ పిక్చర్స్ హెరాల్డు" ప్రకటించిన ఒక వ్యాసాన్ని బట్టి తెలుస్తోంది.

గత అయిదు సంవత్సరాల్లో ప్రపంచంలో థియేటర్ల సంఖ్య దాదాపు 29 శాతం పెరిగిందని ఆ పత్రిక సంపాదకుడు తెలుపుతున్నాడు.

హాలీవుడ్ గాక ప్రపంచ మార్కెట్టు కోసం ఫీచర్ చిత్రాలను నిర్మించే దేశాలు కనీసం అరడజనుదేశాలైనా వున్నాయి.

అన్నిదేశాలకంటే జపాన్ హెచ్చు ఫీచర్లను తయారుచేస్తున్నది. 1961 సంవత్సరంలో 600 చిత్రాలు తీయాలని జపాన్ లో ఫీచర్ చిత్రాలనిర్మాతలు సంకల్పించారు

జపాన్ చిత్రాలపై క్రొంచి ప్రభావం హెచ్చుగా వుంది. జపాన్ చిత్రాలు ఆర్థికపుర్తితో కూడుకొన్నట్టివి కావు. మొత్తం చిత్రాలు నాలుగు శాతం అంతర్జాతీయ మార్కెట్టుకు దృష్టిలో పెట్టుకొనితీస్తారు. కిరాయిలకింగా ఉత్తమ చిత్రాల నన్నింటినీ అభ్యుదయ వాదుల పక్ష నిర్మాతలే తీస్తున్నారు.

1961 లో "బుద్ధ మహనీయుని కథ" అనే పేరుతో ఒక వర్ణచిత్రాన్ని జపాన్ లో తీస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు తినోసుకేకినూగాసు.

ఇటలీలోకూడా ఫిల్మ్ పరిశ్రమ బాగా అభివృద్ధిచెందుతోంది. యేడాదికి వంద చిత్రాలవరకూ వారు తీస్తున్నారు. ఇందులో సగం ఫ్రాన్సు, స్పెయిన్, జర్మనీ, అమెరికాలతో కలసి తీసేవి వుంటాయి.

"మోషన్ పిక్చర్ హెరాల్డు" ప్రకటించిన "ప్రపంచ మార్కెట్టు సర్వే" అన్న ఈ వ్యాసంలో సోవియట్, తదితర కమ్యూనిస్టు దేశాల్లోని ఫీలింపరిశ్రమను గురించి వ్రాయలేదు. హెచ్చుగా పట్టుదేశాల పరిశీలిస్తే పరిశీలించబడింది. భారతదేశాన్ని గురించికూడా బహుశా క్లుప్తంగా వుంది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సత్యజిత్ రాయ్ పేరునే ఆ వ్యాసంలో ఉపన్యసించలేదు.

కాంతిలాల్ ప్రొడక్షన్స్‌వారి "కాంత" చిత్రంలో రామారావు, అంజలీదేవి

విశ్వకవి రవీంద్రునిపై రష్యాలో డాక్యుమెంటరీ ఫిలిం

విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ శత జయంతి ఉత్సవాలను మనం జరుపుకొంటున్న సందర్భంలో, ఆయన జీవితంపై ఒక డాక్యుమెంటరీ ఫిలిమును తీయడం ద్వారా సోవియట్ యూనియన్ ఆయనకు జోహార్లు సమర్పించుతుంది.

మాస్కో డాక్యుమెంటరీ ఫిలిం స్టూడియోలో చిత్రాన్ని తీస్తున్నారు. ఆయన ఒక గొప్ప మానవతావాదిగా, రచయితగా, ప్రజానాయకుడుగా, విద్యావేత్తగా, కళాకారుడుగా, సంగీత విద్వాంసుడుగా రవీంద్రుని స్వతోముఖ జీవితాన్ని వారు చిత్రీకరించడానికి సంకల్పించారు.

రవీంద్రుని జీవితానికి సంబంధించిన స్థలాలను ఆయన రచించిన కావ్యఖండాలను, చిత్రాలను, ఈ ఫిలింలో సోవియట్ ప్రజలకు చూపించదలచారు. అలాగే ఆయన కంఠాన్ని కూడ వినిపిస్తారు.

1930 లో రవీంద్రుడు సోవియట్ యూనియన్ సందర్శించినప్పుడు సోవియట్ ఛాయాగ్రహకులు తీసిన చిత్రాలను, రెడ్ స్క్వేర్‌లో, మాస్కోక్రెమ్లిన్‌లో, మాస్కోలో తన గ్రంథాల ప్రదర్శనాలలో ఆయన వుండగా తీసిన చిత్రాలను ఈ ఫిలింలో చూపెడతారు.

టాగూరు ఫిలిం స్క్రిప్టును సోవియట్ కవిమిఖాయిల్ త్సోవోస్కీ వ్రాస్తున్నారు. దర్శకత్వం సాముయీల్ బుర్లీల్ వహిస్తున్నాడు. ఈ యన మహాపురుషుల జీవిత గాథలకు సంబంధించిన అనేక చిత్రాలకు ఇంతకు ముందు దర్శకత్వం వహించాడు.

ఆఫ్ఘనిస్తాన్‌కు బలరాజ్ సహానీ పయనం

ఆఫ్ఘనిస్తాన్‌లో పశానుల అలవాట్లను పరిశీలించిరావడానికి త్వరలోనే ప్రఖ్యాత భారత ఫిలింనటుడు బలరాజ్ సహానీ ఆ దేశానికి వెళ్ళబోతున్నాడు.

రవీంద్రుని "కాబూలివాలా" కథను హిందీలో బిమల్ రాయ్ ప్రొడక్షన్స్ వారు తీస్తున్నారు. ఆ చిత్రంలో బలరాజ్ సహాని పఠాన్ పాత్రను ధరించబోతున్నాడు.

'జిసేదేశ్ మేగంగాబహ్తీహై'

ఫిబ్రవరి 24 న ఆంధ్రలో విడుదల

రాజకపూర్ నూతన చిత్రం "జిస్ దేశ్ మేగంగాబహ్తీ హై" ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఫిబ్రవరి 24 వ తేదీన విడుదల కాబోతున్నది.

కలకత్తాలో యిటీవలనే విడుదలైన ఈ చిత్రాన్ని ఈ సంవత్సరం విడుదలైన చిత్రాల్లోకెల్లా ఉత్తమమైనదిగా ఎంచుతున్నారు.

ఎప్పటికైనా మనం నిర్మాణించవలసింది పేరాన్నిగాన్ని పేరస్తునిగాదు. రోగగ్రస్తుని రోగమండివిముక్తి చేసినట్లే, దోషిని తప్పునుంచి, తప్పుదారినుంచి తప్పించినుంచి మార్గమును పట్టించడమే సమాజం యొక్క కర్తవ్యం. ఈ సత్యాన్ని చాటడమే ఈ చిత్రం తీయడంలో రాజకపూర్ తన లక్ష్యంగా పెట్టుకున్నాడు.

ఈ చిత్రానికి దర్శకుడు: రఘూ కర్మార్కర్; సంగీతం: శంకర్ - జైకిషన్, నటీనటులు; రాజకపూర్, పద్మిని, ప్రాణ్, చంచల్, లలితాపవార్.

శాంత

శాంతిలాల్ ఫిలిమ్స్‌వారి తొలిచిత్రం "శాంత" చాలవరకు పూర్తి అయింది. రామారావు, అంజలి, గుమ్మడి, రేలంగి, కృష్ణకుమారి, గిరిజ వగైరా నడుస్తున్న ఈ చిత్రానికి మూనాపూం అప్పారావు దర్శకులు.

"శ్రీమాన్ సత్యవాది"లో సకీల

సమీక్ష:

'శ్రీమాన్ సత్యవాది'

స్వార్థమే పరమావధిగా పెట్టుకొన్న వ్యాపారసంస్థల్లో స్థానం రాకపోయినా తన పవిత్రతనూ, ఆశకి కిష్టాలు పెడుతూనైనా చివరకింటా పాటించిన ఆదర్శవ్యక్తి జీవితగాథను రూపకళాపిక్చర్స్‌వారి "శ్రీమాన్ సత్యవాది" చిత్రం చక్కగా చూపించింది.

బాల్యంలోనే తండ్రిని పోగొట్టుకున్న విజయ్ సన్నిహితుడైన నరోడాక్టరు చేతుల్లో పెరిగి గ్రాడ్యుయేట్ అవుతాడు.

ఉద్యోగం కొరకు బొంబాయి వచ్చి అడ్వర్టైజింగు ఏజన్సీలో చేరుతాడు. ఈ సంస్థ మేనేజింగు డైరెక్టరు కుమార్తె గీతతో విజయుకు సన్నిహిత సంబంధ మేర్పడుతుంది. ఒకసారి నీటిలోపడ్డ గీతను ప్రాణాపాయం నుండి విజయుడు రక్షించుతాడు. గీతా విజయుల స్నేహం ప్రేమగా మారుతుంది.

గీతను చేజిక్కించుకొని తద్వారా ఆమె ఆస్తి నంతా కాజేయాలని కిశోర్, అతని తండ్రి లాల్ చంద్‌లు కుట్రలు పన్నుతుంటారు.

విజయుకి బాల్‌రూమ్ నృత్యం చేతకాదని పరిహసించబూనిన కిశోర్‌కు ఒకసారి ఆ చరణలో గట్టిగా బుద్ధిచెప్పుతాడు. శిరీషకాంతి నిగ్గేదింటూ నందును తియారుచేసి కిశోర్ అమ్ముతాడు. ఆ పందు వాడిన వారందరికీ ముఖాలు పాడైపోయి కిశోర్ పైదాడి పాగిస్తారు. చివరకిది విజయుపై మోపబడడంతో ఉద్యోగం వదలి పరో విద్యుచ్ఛక్తి పరికరాలు అమ్మే షాపులో కుదురుతాడు. అక్కడ కూడ నిజం చెప్పకపోవుటకు ఉద్యోగాన్ని వదలిపెట్టవలసి వస్తుంది.

తర్వాతి పత్రికా సంపాదకుడుగా పనిచేసి వాస్తవాలను ప్రజానీకానికి తెలియజేసి విజయు పేరు గడిస్తాడు.

ఒకనాడు విజయుని చంపాలని కిశోర్ అతని తండ్రి కుట్రలు పన్నుతారు. కాగే చుమురులో విజయుని పడవేయాలన్న కిశోర్ తండ్రి ఘాతుకానికి కిశోర్ బలి అవుతాడు. అదే సమయంలో పత్రిక మొదటి సంపాదకుడు ఛటర్జీకూడ కిశోర్ తండ్రి తుపాకి కాల్పులకు మరణిస్తాడు.

సత్యాన్నే చెప్పాలని విజయు, గీతలు తమ ఆశయంగా నిర్ణయించుకొంటారు.

చిత్రంలో రాజకపూర్, నకీలా, మెహమూద్, నజీర్ హుస్సేన్, రాధాకృష్ణన్ గారలు నటించారు. నిర్మాత: మహీపతిరాంసా; దర్శకుడు: యస్. యం. అబ్బాస్, సంగీతం: దత్తారాం.

తయారీలోవున్న కొన్ని చిత్రాలు

"పూరిన" అనే పేరుతో ప్రకాశ్ స్టూడియోవారు ఒక పౌరాణిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూన్ మాసాంతానికి చిత్రం పూర్తిజరుపుకొంటున్నారు. చిత్రానికి నిర్మాతలు, దర్శకులు శ్రీ కె. యస్. ప్రకాశ్‌రావు. కథ, సంభాషణలు డి. వి. నరసరాజు, పాటలు ఆరుద్ర వ్రాస్తున్నారు. శాంతారావు, కృష్ణకుమారి, రమణారెడ్డి, శ్రీరంజని, చదలవాడ కుటుంబరావుగార్లు ముఖ్యమైన పాత్రలను నిర్వహిస్తున్నారు.

కులగోత్రాలు

విశ్వరూపావారు "కులగోత్రాలు" అనే ఒక సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. "పెండ్లికానుకి" చిత్రంతో ఆంధ్రలో ప్రఖ్యాతిగాంచిన వి. సరోజాదేవి ఈ చిత్రంలో నాయిక పాత్ర నిర్వహిస్తున్నది. నాయకుని పాత్ర జగ్గయ్య నిర్వహిస్తున్నాడు. గుమ్మడి, దేవిక, సి. యస్. ఆర్. రమణారెడ్డిగార్లు తదితర నటీనటులు. దర్శకుడు వి. మధుసూదనరావు.

శ్రీ వి. మధుసూదనరావుగారి దర్శకత్వానే మరో చిత్రం "అతకని బతుకులు" ఎం. ఎం. పిక్చర్స్ వారి పతాకంక్రింద తయారవుతోంది. రచన: డి. వి. నరసరాజు, సంగీతం: వి. గోపాలం, నటీనటులు: జమున, జగ్గయ్య.

భార్యాభర్తలు

పి. ఎ. పి. వారు తమ నూతన చిత్రానికి "భార్యాభర్తలు" అని నామకరణం చేశారు. ఈ చిత్రానికి శ్రీ ప్రత్యగాత్మ దర్శకులు.

విదేశ ప్రయివేటు పెట్టుబడులు మన ఆర్థికాభివృద్ధికి కల్గిస్తూన్న నష్టాలు

అవి దేశాన్ని దోపిడీ చేయడం లేదనే శ్రీ మొరార్జీదేశాయి వాదన హాస్యాస్పదం

[భారతదేశంలో విదేశ ప్రయివేటు పెట్టుబడులు ఎట్టి అవాంతరం లేకుండా, నానాటికీ ఎక్కువగా చొచ్చుకు వస్తున్నాయి వాటివలన మన దేశ ఆర్థిక జీవనానికి పెద్దనష్టం కలుగచేస్తున్నప్పటికీ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, వాటి వలన దోపిడీ జరగడంలేదని చెబుతున్నారు ఆయన ప్రకటనలో ఏమాత్రమూ వాస్తవం లేదన్న విషయాన్ని ఈవ్యాసం నిరూపిస్తుంది]

మన దేశంలో విదేశీ ప్రయివేటు పెట్టుబడులు "దోపిడీచేయుటలేదు" అని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు ఆర్థిక మంత్రి పదవిలోనుంటి ఉన్నతాధికార స్థానంలో ఉన్న వ్యక్తీ, భారతార్థికాభివృద్ధి తన చేతుల్లో ఉంచబడినట్టి వ్యక్తీ అయిన శ్రీ మొరార్జీ చేసిన ప్రకటన చాల సాహసమైంది

ఒక బాధ్యతగల మంత్రి ఒక ఖచ్చితమైన ప్రకటన చేసిన తర్వాత, బడుగు దేశంలో ఇదొక చిన్న విషయంగా ఎవరైనా త్రోసివేయడానికి వీలున్నప్పటికీ, మన యదార్థస్థితి ఏమిటీ అని నిర్దిష్టంగా పరిశీలింపవలసి వచ్చింది 1960 ఏప్రియల్ లో భారత రిజర్వ్ బ్యాంకు బులిటెన్ కొన్ని అంకెలనిచ్చింది అవి సంపూర్ణమైనవికావు. అయినప్పటికీ, వాటి ఉపయోగం ఎంత వరకుంటుందో అంతమేరకూ ఉపయోగించుకుందాం

విదేశీయుల ఆధిపత్యంలో నున్న కంపెనీల లాభాలు

	1956	1957	1958
సంపాదించిన లాభాలు	46 2	34 8	35 2
పంచినలాభాలు	26 8	25 2	25 4
అట్టి పెట్టుకున్న లాభాలు	19 4	9 6	9 8

ఈ మొత్తాలు, విదేశీయుల ఆధిపత్యం గల కంపెనీలకు మాత్రమే చెందినవి విదేశీయుల ఆధిపత్యంగల కంపెనీలనగా మొత్తం కంపెనీ పెట్టుబడుల్లో 40 శాతానికి పైగా విదేశ పెట్టుబడున్న కంపెనీలు అందువల్ల పైన యిచ్చినలాభాల అంకెల్లో, కంపెనీ మొత్తం పెట్టుబడిలో 40 శాతానికి తక్కువగా ఉన్న భారతీయేతర వాటాదార్ల లాభాలు చేర్చబడలేదు

పంచబడిన లాభాలు స్వాధారణంగా దేశం కలుపల యిచ్చబడుతుంటాయి అందువలన 1956, 57, 58, సంవత్సరాల్లో, విదేశీయుల ఆధిపత్యంలోగల కంపెనీలు చెల్లించిన లాభాల మొత్తం రు 77 కోట్ల 40 లక్షలు

ఈ మొత్తంలో, విదేశీబ్యాంకులు దేశంలో యిచ్చిన లాభాలమొత్తమూ, ఈ కంపెనీల్లో ఎంతో ఎక్కువ వడ్డీతాలు చెల్లిస్తున్నప్పటికీ వడ్డీతాలూ చేర్చబడలేదు అంతేకాదు ఇంతకు ముందు చెప్పినట్లుగా ఈ లాభాల మొత్తంలో 40 శాతం తక్కువగా విదేశీయులు వాటాలు కల్గిన కంపెనీల లాభాలు చేర్చబడలేదు. ఈ మొత్తాలన్నింటినీ కలిపితే, బహుశా లాభాలమొత్తం అంకె కనీసం రెట్టింపవుతుంది

కొన్ని విడివిడి పరిశ్రమలను తీసుకుంటే యీ అంకెలులభ్యమవుతాయి

టీ కంపెనీ చెల్లించిన మొత్తాలు :

1954-55 రు 11 కోట్ల 20 లక్షలు
1955-56 రు. 10 కోట్ల 40 లక్షలు
1956-57 రు 11 కోట్లు
1957-58 రు 5 కోట్లు

వ్యాపార సంస్థలు చెల్లించిన మొత్తాలు :

1956-57 రు. 91 లక్షలు
1957-58 రు 170 లక్షలు.
1958-59 రు. 346 లక్షలు

నూనెకంపెనీలు చెల్లించిన మొత్తాలు :

1956 - రు 6 కోట్ల, 27 లక్షలు.
1958 - రు 14 కోట్ల 5 లక్షలు

పుగాకు పరిశ్రమ చెల్లించిన మొత్తాలు

1957 - 58 రు ఒకకోటి 38 లక్షలు
1958 - 59 రు ఒకకోటి 15 లక్షలు

ఈ లాభాల్లో తిరిగి పెట్టుబడిగా పెట్టిన మొత్తాలను పరిశీలించడంకూడా చాల ఆసక్తిదాయకంగా ఉంటుంది మొత్తం నికర లాభాల్లో తిరిగి పెట్టుబడిగా పెట్టినది 32 శాతం మాత్రమే

తిరిగి పెట్టుబడిగా పెట్టిన మొత్తం' విదేశాలకు తరలించిన లాభాల మొత్తం కన్నా చాలా తక్కువ విదేశాలకు తరలించిన లాభాలు 68 శాతం.

అందువలన, "విదేశ పెట్టుబడులూ, విదేశాలకు తరలించిన లాభాలతో పోల్చి చూసినపుడు, అదనపుపెట్టుబడి అని చెప్పడం అర్థరహితం" (ఎ రుద్ర - ఎకనామిక్ వీక్లీ వార్షిక సంచిక 1959 నెం)

పెట్టుబడిమార్పిడి

విదేశీపెట్టుబడి ముఖ్య లక్షణాల్లో లాభాల సమస్యేకాకి, పెట్టుబడి మార్పిడి కూడ ఒకటి పెట్టుబడిమార్పిడి జరిగిందనగా అర్థం, ఆ సంస్థ యితరులకు అమ్మివేయడమో, యితరులకిచ్చివేయడమే జరిగిందనే అర్థంకాదు ఉదాహరణకు, 1958 సంవత్సరంలో పెట్రోలియం పరిశ్రమలో పెట్టబడిన రు 21 కోట్ల 80 లక్షలు తిమ స్వదేశానికి తరలింప బడ్డాయి అదేసంవత్సరంలో, పెట్రోలియం పరిశ్రమలో లభించిన లాభాల్లో రు 14 కోట్ల 5 లక్షలు తమ స్వదేశాలకు పంపబడింది. ఈ మొత్తం పైమొత్తంలో చేర్చబడలేదు ఇట్లా బయటకు తరలిపోతూన్న పెట్టుబడిపై 1960 రిజర్వ్ బ్యాంకు బులిటెన్ చేసిన యీ వ్యాఖ్య గమనార్హం. తమకేంద్ర కార్యాలయానికి రుణము తగ్గించుట (అనగా తీర్చుట) ద్వారా ప్రధానంగా ఈ తరలింపు జరిగింది"

1956 లో రు 6 కోట్ల 80 లక్షలూ, 1957 లో రు 9 కోట్ల 10 లక్షలూ, 1958 లో రు 24 కోట్ల 40 లక్షలూ తరలి పోయింది (రిజర్వ్ బ్యాంకు బులిటెన్)

రాబోయేకాలంలో, పెద్దఎత్తున పెట్టుబడి మార్పిడి జరుగనున్నట్లుగా, మన దేశంలో పెట్టుబడుల ప్రస్తుతధోరణినూచిస్తోంది కంపెనీ కేంద్ర కార్యాలయానికి బాకీఉన్న మిషతో (పెట్రోలియం పరిశ్రమలో, కేంద్ర కార్యాలయానికి చెల్లించవలసిన బాకీ చెల్లిస్తున్న మిషతో పెట్టుబడి తరలించినట్లు) లేక, అంతర్జాతీయ బ్యాంకులని ఏదో చెప్పబడ్డున్న ఎగుమతుల, దిగుమతుల బ్యాంకుకో, అంతర్జాతీయ ఆర్థిక సంస్థకో, తాము చెల్లించవలసిన రుణాలను చెల్లిస్తున్న మిషతోనో

శ్రీ తరిమెల నాగిరెడ్డి (యం.పి.)

ఆ పెట్టుబడితరలింపు (మార్పిడి) జరుగుతోంది

నిజానికి, అమెరికా కోటీశ్వరులు డిమాండు చేస్తున్నదిదే 59 ఏప్రియల్ 18 వ తారీఖు 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రికలోపడిన యీ వార్తను పరిశీలించండి :

జార్జి ఎ రూబిన్స్టీన్, ప్రముఖ పారిశ్రామిక వేత్త. భారతదేశంలో విదేశ పెట్టుబడు లభివృద్ధి ప్రయోజనానికై ప్రస్తుత సమస్యల్లోఉన్న వ్యాపార నిబంధనల్లో మార్పులు తేవడానికిఆయన ఇక్కడ తొమ్మిది నెలలుగా ఉంటున్నాడు

ఆయన శ్రీ నెహ్రూనూ, తదితర కేంద్ర మంత్రులనూ కలుసుకుని విదేశ పెట్టుబడి సమస్యను చర్చించాడు ఆయనచేసిన సూచన లివి "రుణాల రూపంలోగాని, బాండుల రూపంలోగాని, విదేశ ద్రవ్య రూపంలో పెట్టే పెట్టుబడినంతటినీ, అదేద్రవ్యరూపంలో సంవత్సరానికి 7½ నుండి 10 శాతం రేటుచొప్పున తిరిగి ఎగుమతి చేసుకోనివ్వాలి, సంవత్సరానికి 6 శాతం చొప్పున వడ్డీ రేటు తేలిన మొత్తాన్ని ఎగుమతి చేసుకోవడానికి అనుమతించాలి, ఉత్పత్తి ప్రారంభించిన తారీఖునుండీ ఆయిదు సంవత్సరాల వరకూ విదేశ పెట్టుబడి దారులను అన్ని రకాల పన్నులనుండీ మినహాయించాలి, "ఆ మరతులన్నీ అమోదింప బడ్డాయి అన్ని కొత్త పరిశ్రమలకూ మూడు సంవత్సరాలు "పన్నుల మినహాయింపును" ప్రభుత్వం ప్రకటించింది

56,57, 58 సంవత్సరాల్లో విదేశ పెట్టుబడిదారు లెంత పెట్టుబడిని తమ స్వదేశాలకు తరలించుకుపోయారో రిజర్వ్ బ్యాంకు బులిటెన్ అంకెల ప్రకారమే ఎంత ఉంటుందో చూడాం

లాభాలతరలింపు రు 77కోట్ల 40 లక్షలు

పెట్టుబడి తరలింపురు. 89కోట్ల 80 లక్షలు

కాబట్టి విదేశ ప్రయివేటు పెట్టుబడుల ఆధిపత్యంగల కంపెనీలద్వారా తరిగిపోతూన్న విదేశమారక ద్రవ్యం మొత్తం రు 117 కోట్ల 20 లక్షలు ఈ మొత్తంలో, బ్యాంకుల తరలింపూ లాభాల విదేశపెట్టుబడులూ 40 శాతం తక్కువ ఉన్న కంపెనీల లాభాల తరలింపూ చేర్చబడలేదనేది మరలజ్ఞాపకం ఉంచుకోవాలి.

పరిశ్రమస్థాపనకు చేసిన రుణాలను తిరిగి చెల్లించాలి కనుక విదేశీ మారకభారాన్ని మన భుజస్కంధాలపై ఉంచుకోవడం అవసరమనే వాదాన్ని సృష్టించడానికి శ్రీయుతులు మొరార్జీదేశాయి, మనూభాయిపటేలవంటి భారత ప్రభుత్వాధికారులు ప్రయత్నిస్తున్నారు విదేశ ప్రయివేటు పెట్టుబడులను మన మరుగుతించడంద్వారా ఆ విదేశమారక భారం మన మీద ఉండదనీ, మనకిక భయంలేదనీ చెప్పబడ్తోంది. ఈ ప్రచారం ఎంత అబద్ధమో పైనఅంకెలే (సేకరించ గలిగినంత వరకూ అందిన లెక్కలప్రకారం) రుజువుచేస్తాయి.

"విదేశ ప్రయివేటు పెట్టుబడులు దేశంలో ప్రవేశించడంవలన, అవి ఆ దేశాన్ని అప్పులపాలు చేస్తుంది చివరకు ఫలితం ఆ దేశ ప్రభుత్వమే నేరుగా అప్పు తీసుకున్నట్లుగా అవుతుంది ప్రభుత్వ బడ్జెట్టులో ఇటువంటి వ్యవహారాలు చేర్చబడవుగనుక ఈ భారపు వాస్తవం ప్రముఖంగా కనుపించదు 'అయితే ఈ అంకెలు చెల్లించవలసిన మొత్తాలలోకనిపిస్తాయి దేశానికిగల అంతర్జాతీయ భారములను ఎవరైనా తెలుసుకోవాలంటే చెల్లించవలసిన మొత్తాలను చూడాల్సి ఉంటుంది. "ప్రైవేటు పెట్టుబడుల వ్యాపారాలభించిన పెద్దపెద్ద లాభాలు" ఆ దేశపు విదేశవనరులు నిరంతరంగా తరిగిపోవడమేనని 'కామర్స్' పత్రికలో ఒక వ్యాసకర్త సరుంజస్తమైన వ్యాఖ్య చేశాడు (25-7-60).

1958 ఏప్రియల్ 28 వ తారీఖున పంజాబు నేషనల్ బ్యాంకు సర్వసభ్య సమావేశంలో ఆ బ్యాంకు అధ్యక్షుడిచ్చిన నివేదికను పరిశీలించండి

"మన దేశంలో ఏ రూపంలో విదేశ పెట్టుబడులు ప్రవేశించాలి" అన్న సమస్యపై భిన్నాభిప్రాయాలున్నట్లు కన్పిస్తోంది. తదుపరి చెల్లించే పద్ధతిలో ఎక్కువ భారం ఉంటుందని కొంతమంది అభిప్రాయం ఈ భారం నిర్దిష్టంగానూ, ముందుగానూ నిర్ణయింపబడుతుంది. (ఈక్విటీ కేపిటల్) విషయంలో పరిస్థితి అదికాదు ఇందులో, నష్టమున్నది, శాశ్వతం ముఖ్యంగా పెద్దలాభాలిచ్చే పరిశ్రమల్లో నష్టం పెరుగుతూంటుంది."

1960 లో జరిగిన జనరల్ ఎన్యూరెన్స్ సొసైటీ కంపెనీ వార్షికసభలో శ్రీ జలాన్ ప్రసంగిస్తూ, పెట్టుబడులు ప్రత్యక్షంగా పాల్గొనుటవలన కాలక్రమేణా నష్టం ఎక్కువవుతుందనీ, తదనాత చెల్లింపు విధానానికన్నా ఈ విధానం విదేశమారక సంక్షోభాన్ని పెంచుతుందనీ చెప్పారు

జాతీయపెట్టుబడి ఏర్పాటులో పెంపొందుతున్న సంక్షోభానికీ, విదేశమారక సంక్షోభానికీ, మన దేశంలోగల యీ విపరీత విదేశ ఈక్విటీ కేపిటల్ పెట్టుబడులే ప్రధానంగా కారణమని ఇంగితజ్ఞానముస్న వారెవరైనా అవగాహన చేసుకోవడంలో ఆశ్చర్యంలేదు అమెరికా అనుకూలుడుగా తయారైన కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయిషా, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయిగారలీ చిన్న సత్యాన్ని మరెప్పుడు తెలుసుకుంటారో?

విదేశీ ప్రైవేటు పెట్టుబడులు విదేశ మారక సమస్యకు తోడ్పడతాయా?

విదేశ ప్రైవేటు పెట్టుబడులతో పరిశ్రమలు స్థాపించడం వలన దిగుమతులు తగ్గుతాయా? విదేశ మారకం ఆదాయ మవుతుందా?

విదేశ పెట్టుబడులు పాల్గొంటూన్న పరిశ్రమ లేవిధంగా పని చేస్తున్నాయో జ్ఞాపకముంచుకోవడం ముఖ్యం మన దేశంలో ఒక పరిశ్రమ స్థాపింపబడిన తర్వాత, దిగుమతుల ఖర్చులు తగ్గలేదనేది మన అనుభవం.

"సాధారణంగా మనదేశంలో పరిశ్రమలు సాధ్యమైనంతవరకూ విదేశ కంపెనీల ప్రయోజనాలకై స్థాపింపబడి, వాటిపై ఆధారపడి ఉండేటట్లుగా చేయబడ్డాయి అందువలన, పరిశ్రమ శాశ్వతంగా దిగుమతులపై ఆధారపడి ఉండేటట్లు చేయబడింది మనం మోటారుకార్ల పరిశ్రమను తీసుకుందాం. 1960 ఆగస్టు 30వతారీఖున లోక్ సభలో యిచ్చిన యీ సమాధానం, విదేశ పెట్టుబడులు కలిగిన పరిశ్రమల్లో జ్యోతిక కార్యే ధోరణిని సూచిస్తుంది"

"మోటారుకార్ల, ఆటోటిక్ డీసెల్ ఇంజను ఉత్పత్తిదార్లకు, ఇంజను భాగాలకు 18 మాసాలపాటు (59 ఏప్రియల్ నుండి 60 సెప్టెంబరు వరకు) దిగుమతికి విదేశమారకం కేటాయింపులు జరిగాయి వాటి విలువ రు. 44 కోట్ల 55 లక్షలు."

"దిగుమతి చేసుకున్న సగం తయారీఇంజన్లభాగాలను పూర్తిగా తయారు చేయుటవరకే, చాలా వరకు ఈ పరిశ్రమ పరిమితమై ఉంటుంది దీనివలన విదేశ మారకంలో ఆదాయం ఏమీ ఉరడదు - దీనిలోగల మరో బాధాకరమైన విషయమేమంటే, పూర్తిగా తయారైన వస్తువుకన్నా, దిగుమతి కాబడిన సగం దశవరకూ తయారయిన భాగాలే కొన్ని సందర్భాల్లో ఎక్కువ వుండడం" అని 1957 జనవరి 'ఎకనామిక్ వీక్లీ' వార్షికసంచిక వ్యాఖ్యానం చేసింది ఈ పరిస్థితి "యాదృచ్ఛికంగా జరిగిందికాదు" కాబట్టి, యిందుకు అర్హత్యవడవలసిన పనిలేదని ఆ పత్రిక వ్రాసింది దేశీయ ఉత్పత్తిదార్లు, తమ విదేశ మిత్రులతో చేసుకొన్న యించుమించు అన్ని ఒడంబడికలూ, "విడిభాగాలను కూర్చువారూ, ప్రధాన ఉత్పత్తిదార్ల సుధ్య మామూలుగాఉండే నిబంధనలకు లోబడి శాస్త్రీయ సవరింపులు మాత్రమే" ఈ దిగుమతిచేసుకోబడ్డున్న విడిభాగాలను "భారతదేశంలోనే క్రమక్రమాభివృద్ధిచేయాలని ప్రభుత్వం 1958 నుండి పట్టుబడుతూంది" అయినప్పటికీ ఆ విషయంలో ప్రభుత్వం ఎంత విజయం సాధించిందో మనకు లభించిన తాజా అంకెలనుబట్టి తెలుస్తూంది అంతేగాక, విదేశపెట్టుబడి స్వతంత్ర ఆర్థిక వ్యవస్థాభివృద్ధిని ఎంతకక్షిణంగా నిరోధిస్తూందో మనకు అవగతమవుతుంది.

"భారతదేశంలో సంయుక్తి అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థలు"అన్న గ్రంథాన్ని కొలంబియా విశ్వవిద్యాలయం తయారుచేస్తే, అమెరికా

(మిగతా 6 వ పేజీలో)

ప్రకృతి వింతలు

తేనెటీగ జీవిత విశేషాలు

తేనెటీగలకు రంగులను గుర్తించగల జ్ఞానముంది అయితే ఆ జ్ఞానము పూర్తిగా అభివృద్ధి అయినదీ అని చెప్పలేము తెలుపు, ఆకుపచ్చ, నీలము రంగుల్ని మాత్రం ప్రధానంగాగుర్తించగలవు

తేనెటీగలకు రుచి తెలుసుకోగలిగిన జ్ఞానం బాగా అభివృద్ధి చెందింది పనికివచ్చే ఆహారమైదినిది తెలుసుకోగలదు నాలికతోమాత్రమే కాకుండా, కాళ్ళతోకూడా తేనెటీగ రుచిని తెలుసుకోగలదు పంచదార పానకంలో కాలు పడినప్పుడు, నాలికతో ఆ కాలు నాకుతుంది. కాని ఉప్పునీటిలో పడినప్పుడు, కాలు నాకదు అదేవిధంగా మూతిపైనున్న మీసములవంటి సన్ననివాటితోకూడా రుచిని తెలుసుకోగలదు ఈ మీసములతో వాసన గ్రహించగలదు అవిలేకపోతే, వాసన ద్వారా ఆహారాన్ని సంపాదించలేవు

* * *

తేనెటీగలకు శబ్దగ్రహణశక్తి లేదు అని కొందరిఅభిప్రాయం కానీతుట్టెపై నున్న ఈగలు చేసే శబ్దాన్ని గ్రహించగలుగుతున్నాయి అదే ఏ అవయవం ద్వారా ఈ శబ్దాన్ని గ్రహించగలవో ఇంతవరకు పరిశోధకులకు అంతు చిక్కలేదు

తేనెటీగలు ఆహారంఒకదానికి ఒకటి పెట్టటం అనేది ఎక్కువగా జరుగుతూ ఉంటుంది ఈ విధంగా ఎప్పుడూ జరగకపోయినా, అన్ని కాలాల్లోనూ ఒక యీగ రెండోఈగకు ఆహారం పెట్టటం మనం చూడవచ్చు ఈ విధంగా ఆహారం పంచుకోవటం తేనెటీగల ప్రత్యేకలక్షణం.

* * *

తేనెటీగ తన బరువుకు ఇరవై రెట్లు బరువును లాగగలదు. గుఱ్ఱం తన బరువుకు సమానమైన బరువుమాత్రం లాగుతుంది

తేనెటీగల కుటుంబము, పగలుగాని, రాత్రిల్లుగాని, చలికాలంగాని, వర్షాకాలంగాని వేసవి కాలంగాని ఎప్పుడు పనిచేస్తూనే ఉంటుంది ఆహార సంపాదన యత్నంలోనో, గుడ్లకు ఆహారం పెట్టటంలోనూ, తుట్టెలోని గదులను, మిగిలినబాగాలను శుభ్రపరచటం, కొత్త తుట్టెల నిర్మాణం చేయటం, వాతావరణాన్ని మార్చుతూ ఉండటం, మంచినీటిని తీసుకురావటం మొదలైన పనులు కొన్నింటిని పగలు చేసికొన్నింటినీ రాత్రులందు చేస్తుంటాయి అయితే యీ పనంతా కూలీ ఈగలు వంతులవారీగా గాని, ఒకే సారిగాని చేస్తుంటాయి

రాణీఈగ గ్రుడ్డుపెట్టటంవరకే తన వంతుగాని, మిగిలిన పెంపకం అంతా కూలీ ఈగలు చెయ్యవలసిందే కూలీ ఈగలు గ్రుడ్లుపెట్టవు కాని గ్రుడ్లకు ఆహారం పెట్టేపనంతా వీటిదే.

"కన్నంతి మాత్రాన తల్లి గాదు, సాకిందే నిజమైన తల్లి" అన్న సామెత వీటియిడల యదార్థంగా కనపడుతుంది

* * *

అయితే కుటుంబంలో రాణీఈగ చనిపోయినప్పుడు కూలీఈగలు గ్రుడ్లు పెడతాయి.

ఒక పద్ధతి ప్రకారం కాకుండా యిష్టమొచ్చినట్లు, అంటే ఒకే గూటిలో అనేక గ్రుడ్లు పెట్టటం జరుగుతుంది అయితే యీ గ్రుడ్లనుండి పోతు ఈగలు మాత్రం బయటకు వస్తాయి

* * *

పుప్పొడి తీసుకురావటానికి కూలీ ఈగకు వెనుకనున్న రెండుకాళ్ళకు రెండు సంచులు ఉంటాయి. పువ్వుపై వ్రాలినప్పుడు మకరందాన్ని స్వీకరించటమే కాకుండా, పుప్పొడిని కూడా ఈరెండుసంచులలో నింపుకొని తీసుకొనివస్తాయి.

* * *

కర్షక దంపతులు

చిత్రకారుడు శ్రీ పి సత్యనారాయణమూర్తి

వ్యాప్రసంవాదము

[ఎలిజబెత్ రాణి పులుల వేటను గురించి ఆలోచిస్తూ పడుకొన్నాను ఇంకనేం కలలో ఒక ముసలి పులి కనుపించి యీ విధంగా చెప్పింది]

సృష్టికర్త చక్షుః సహస్రపయోజకుటీరాల
చిమ్మ చీకట్లునింపిన
ఈ విభావరీ చేలాంచల
చాలన హేలా విలాసాల్లో
ఆదమరచి నిశ్చల నిద్రాంబుధి
తేలుచున్న
మానవుడా! ఓ మానవుడా!
విన్నావా! నీ వింతకంత
విడ్డూరాన్ని కలిగించే
యీ వార్త
మిన్నూ-మన్నూ యేకంచేసి
మాపాలిటి బ్రహ్మాండంలా
విరుచుకొని పడింది
ప్రాతరరుణ కిరణారుణ
వక్రాలక అట-ప్రౌఢ నిర్భర వయ
శ్శోభా సామ్రాజ్య పట్టమహిషియట-
జీవకారుణ్యాది నిశిష్ట సిద్ధాంతాల
శేవధియగు క్రీస్తు పదాంకాల
ప్రయాణించుచున్నామని
భావించే నాగరిక ప్రజ
పరిపాలించే ప్రభ్వీమణియట---
సముద్రాలు దాటి
మహీంద్రాలు గడచి
జన పదాల మెట్టి
వచ్చిందట
పులుల వేట
కిచ్చటి యీ బరతోర్వికి
భళాభళి! మహారాణి
పవిత్రిత భారతక్షోణి—
స్వర్గస్థుడైన గాంధీని
సత్యంగా చంపేదాక
నిద్దుర పోవని నిర్మల హృదయులు
కీర్తిశేషునికి ముందు రెండక్షరాలు జోడించి
అపకీర్తి శేషునిగా గావించేదాక
అన్నం ముట్టని
ఆర్ద్రమనస్కులు
పుణ్యాత్ములు - పరమ పుణ్యాత్ములు
ఎందరో మహానుభావులు
ఇస్తున్నారు స్వాగతం
చూస్తావా! నా కన్నతండ్రి
సొక్కిసోలు కన్నులతో
ద్యోవీధి నాడు జాతీయ పతాకా దుకూలచ్ఛాయ
పొరలాడు దరిద్రనగ్న దేహమ్ములు-
శతమ్ములు సహస్రమ్ములు.
ధిక్కృత తారాపథ విద్యుద్దీపమాలా గభస్తులలో-
నిరుపేదల గుండెల ముసరేడి యిరులు బలిసి
పరవళ్లు త్రొక్కినవి
నానా జంతు మాంసఖండ స్నిగ్ధభిక్ష్యాలలో
గంజికి నోచని కటికి పేదల శుష్క
జిహ్వాంచలాలు దాకొన్నాయి,
ఎస్-జీ-వోల జీతాల హెచ్చింపులకు
బడి పంతుళ్ళ వేతనాల పెంపుదలకు
నవ విద్యావిధాన ప్రణాళికల నాలికలకూ
చాలీచాలని దేశాదాయం
సరిపోయెను సీమరాణి
సత్కార సంభారాలకు
హుష్-తప్పు-తప్పు
బిగ్గరగా అరచిన ముప్పు
అరవై సంవత్సరాలు - మన ప్రధాని
అక్షరాలా గాంధీ శిష్యుడు
తరళ తరళ దరహాస స్థగితానన దీప్తులతో
ఇస్తున్నాడు - హేరాశాతిథ్యం
నలభైకోట్ల హృదయాలు నవసిబ్రద్దలయేటట్లు
పాపం - పసిపాపలు రాజదంపతులు
వచ్చి వచ్చి పులుల వేటపై మోజుపడ్డారట
ఇంకా ఏమి పులులయ్య
ఈ దరిద్ర భరతోర్విని-
పరాధీన జీవితాల పరం పరల వెళ్లపుచ్చే
ఈ గడ్డకు మా పులితన మేనాడో చచ్చింది
చచ్చిన జంతువుల వేట
శౌర్యానికి ప్రధాన చిహ్నం
- మీవేట అయిపోయింది - ఇక
మావేట మొదలెట్టారు
కర్మ పరిపాకం విడువదు-
కట్టికుడిపేటంత వరకు
ఏదో! అన్నాను ముసలి పులిని
ఏమీ అనుకోక నీ మనసున -
మీరంతా మహాను భావులు
వారసులు - స్వర్గస్థులైన బాపూజీకి -
బుద్ధ ధర్మాన్ని పాలించే ప్ర
బుద్ధాత్ములు -
సాగించండి పులులవేట
సమధికోత్సాహ సంరంభాల -
మిమ్మల్ని - యిక నేమంటాను
నోరు మూసుకొని పోతాను
బుద్ధం శరణం గచ్ఛామి
సంఘం శరణం గచ్ఛామి
ధర్మం శరణం గచ్ఛామి

—శ్రీ టి. వి. యం అయ్యవారు.

గమనిక

వారం వారం వచ్చే అక్షర తూణీరం, ఆలస్యంగా అందినందున ఈ వారం ప్రకటించ లేక పోతున్నాం వచ్చే వారం నుండి మామూలుగా వెలువడుతుంది—సం



మిమ్ములను దొంగలనుండి, క్రూర మృగముల బారినుండి రక్షించును విహారములందు, ప్రయాణములందు, నాటకంలందు ఉపయోగపడును తేలికగా నుండిమిరిమిట్లుగొల్పుకాంతి పెద్దధ్వనితో ఆటోమేటిక్‌గా 8 సార్లు ప్రేలి అపాయములనుండి రక్షించును

నెం 777 888 999
ధర రు 6/- 8/- 13/-
25 రౌండ్లు ఉచితం ప్రత్యేకముగా 100 రౌండ్లు రు 3/- రెవర్ సేవ్ రు 4/- లైసెన్సు అవసరం లేదు. పోస్టేజి రు 2/-
ఒకేసారి రెండురివాల్వార్స్ కొన్నయెడల పోస్టేజీ ఉచితం

AMERICAN TRADERS
P B No 4081 : BOMBAY 7



శ్రేష్ఠతను కోరువారు ఎల్లవేళ్లా "లోమ" ఎన్నుకుందురు మరియు అత్యధిక అమ్మకాలు దాని అతి శ్రేష్ఠతను ఋజువు పర్చుచున్నవి. ఇప్పుడు, అంతర్దేశీయ ఉత్పత్తియైన "లోమ". ప్రపంచంలో అన్ని ప్రాంతాలకూ ఎగుమతి చేయబడుచున్నది. ఇది, ఎగుమతుల మూలకంగా విదేశ మారకపు సొమ్మును సంపాదించుటయే గాక, అంతర్దేశీయ బజార్లలో భారతీయ-శ్రేష్ఠతా విదర్శనమును వెంకొల్పినది. ఎల్లవేళ్లా వాడుకలోనున్న లక్షల కొలదీ "లోమ" సీసాలు లక్షలాది జనులకు "లోమ" యందుగల నమ్మికను ఋజువు పరచుచున్నవి. "లోమ" కోటాలను నలుపు చేసే దివ్యమైన తైలం మాకు.

హోల్ సేలర్లు :
ఎమ్. ఎమ్ ఖంభట్‌వాలా,
అహమదాబాద్ 1
ఏజెంట్లు :
పి నరోత్తమ్ అండ్ కం.,
బొంబాయి 2.

లోమ
లోక నలుదెసల పైన శిరోజాలను నలుపు చేసే తైలం మాత్రమే

గుండు అక్కిరాజు & సన్స్ - భీమవరం.



V. G S బోల్డన్ గైడ్సు

జి. S. L C 1961 మార్చి పరీక్షకు 1. కంప్లీట్ ఇంగ్లీషు పోకెట్ ఫుల్ నోట్సు 0-75, 2 కంప్లీట్ తెలుగు పోకెట్ ఫుల్‌నోట్స్ 0-75, 3 కంప్లీట్ హిందీ నోట్సు 0 87, పుస్తకములు కావలసిన వారు బాటబీడు కంటె 0-50 న పై లు ఆదనముగా M O చేయవలెను రిజిస్టరులో ఎంపించబడును

విశాలాంధ్ర జనరల్ స్టోర్సు.
అమలాపురం తూ గో. జిల్లా

రు 116 లు బహుమతి

ఎవ్వరైనను జనాభా వ్రాయువారు నదరు లిస్టులోకి మేరా రామగంగా ధర్రాన్ S S L C కయస్థు 21 8 సంగల క్రితం వెళ్ళిపోయినాడు. పై కుర్రవాడు కనిపించిన రిజిస్టరుకార్డు ద్వారా మాకు తెలియపర్చవలయును పై బహుమతి యివ్వబడును.

మేరా గోపాలస్వామి.
దక్షిణ వీధి, ఏలూరు
పూర్వంచేయు గుడిబద్ద, పశ్చిమగోదావరి జిల్లా.

నాకాస్

నెలటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడ నవసరంలేదు. ఈ వ్యాధి నిర్మూలనకుగాను 80 సంగల పరిశోధనా ఫలితముగాలభ్యపరచుకొనబడి, పరమ పాంప క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం ఎంత పెండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారించు శక్తియుటయేగాక కొంతకాలము సేవించిన తిరిగి రాపెట్టదు.

8 డబ్బాలకు 8-75 పోస్టేజి ప్రత్యేకం
ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ – 2

బహిరంగ వేలము ప్రకటన

చిలకలూరిపేట పంచాయతీ 1961-62 వ సంవత్సరమునకు చిలకలూరిపేట పంచాయతీ యేరియాలోని ఈ దిగువ నుదహరించిన అయిటెములకు క్రింద కనులు వేసుకొను పాక్కును పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు వారిచేగాని, లేక వారిచే నిర్ణయించబడిన అధికారిచే గాని ది 22-2-61 బుధవారం మధ్యాహ్నం 2 గంటలనుండి బహిరంగముగా వేలము వేయబడును. వేలముపాటదారులు, ఇతరవివరములు పంచాయతీ ఆఫీసుపని చేయుకాలమందు తెలుసుకొనవచ్చును. పాటలో పాల్గొనువారు ముందుగా మోతుబరి సర్టిఫికేటు పంచాయతీ ఆఫీసునందు అందచేసినవారిని పాటలో పాల్గొనవలెనని తెలియగలరు.

వివరములు :

		ధరావతు
1.	కూరగాయల మార్కెటు	రు 500
2.	బస్సుస్టాండు	రు 800
3.	లారీస్టాండు	రు 200
4.	శాడ్డిస్టాండు	రు 800
5.	ప్లాటను హౌస్	రు 100

(సం) వి కోటేశ్వరరావు
ఎగ్జిక్యూటివు ఆఫీసరు
పంచాయతీ ఆఫీసు, చిలకలూరిపేట.

పేకముక్కలు

(4 వ పేజీ తరువాయి)

నూదినుందుతోసహా యిస్తున్నాడు"

"ఏతే మరి మేమింకెంతకాలం చూచాలయ్యా యిట్లా?"

"నే నేట్లాచెప్పేది సేఠ్? బాగు పడితే రేపొద్దుటికే బాగుపడొచ్చు, లేదూ, ఒక నెలపట్టొచ్చు."

"వచ్చాంలా పేషంటా!" అంటూ ఫోన్ పెట్టేశాడు సేఠ్

పట్టిన చెమట తుడుచుకుని, "ఇవ్వాళిది మూడో ఫోన్" అన్నాడు అభిమన్యు

దాసోదరబాబాయీ, గణేశపిన్నీ ప్రక్కనేవున్నారు. "ఇట్లాఐతే యనం మునిగినట్టే"అన్నాడు బాబాయి

"కాదూరు!" అన్నా డభిమన్యు

"ప్రొడ్యూసర్లంతా పగబడ్డారు"

"ఎందుకు పట్టరూ!" అన్నా డభిమన్యు

"తర్వాత మన రాజలత నింకెవ్వరూ బుక్ చెయ్యరు."

"ఎట్లాచేస్తారు!" అన్నాడభిమన్యు

"అందరం అలోలక్ష్మణా అని సెత్తిన గుడ్డ లేసుకుపోవలశిందే!"

"పోవలశిందే." అన్నా డభిమన్యు

బాబాయి కోపం వచ్చింది "మరట్లా చూస్తూ కూర్చుంటావేం? వెళ్లా గదితలుపులు పగలగొట్టక? పినా యిరవైనాలుగ్గంటలూ అదా గదిలో దేంచేశేడుస్తున్నట్టు,"

"అవే, తలుపులు! ఎదుకుగుండానే వున్నైగా పగలగొట్టండి" అన్నాడు అభిమన్యు తొణక్కుండానూ, బెణక్కుండానూ.

దాసోదరబాబాయి ముందు కదుగేశాడు. అభిమన్యు అతన్నాపలేదు బాబాయికోపం యెక్కువైంది రాజలత మీదకాదు. అభిమన్యుమీద తా నల్లి తలుపులు పగలగొట్టడని అభిమన్యుకి తెలుసు. పినా ఆపడం లేదు అందుకూ బాబాయికి అభిమన్యు మీద కోపంవచ్చింది.

"బాబాయితగ్గాడు ఇంతలో గణేశ పిన్ని మీదు నల్లగుందు తినే పైమైంది, రండి!" అంది బాబాయి నల్లగుందు కోసం వెళ్ళిపోయాడు, నల్లగుందు పైమైపోయిందిగాని లేకపోతేనా అంటూన్నట్టు

బాబాయీ, పిన్నీ వెళ్ళిపోగానే, అభిమన్యు రాజలత గదిదగ్గర కెళ్ళాడు. వెళ్ళి, తలుపుమీద ఆతి సెమ్మదిగా రెండు చిటికె లేశాడు.

"ఎవరు?" అన్నది రాజలత లోపల్నుంచి.

"నేనే మీర్జాగా రొచ్చేశాను"

"వెళ్ళిపోనీ"

"సేఠ్ ఫోనిలాడ్ ఫోన్ చేశాడు."

"అందన్నీ కట్టకట్టుకుని ఏట్లో దూకమను!"

"అవునా!" అని కాస్సేపాగాడం అభిమన్యు; రాజలత కుడిచగట్టుకు పోతోందక్కా. ఒక్కయిరవై రూపాయి లియ్యవూ!"

"నోరుముయ్యి" అంటూ అరిచింది రాజలత గదిలో పల్నుంచి. అభిమన్యు తవలో కాస్నవ్వుకుంటూ గుమ్మం దగ్గరట్లాగే నిలబడ్డాడు. కాస్సేటికి తేలుపుక్రింద సందుళోంచి రెండు పది రూపాయలనోట్లు బయటకు తొంగి చూచినై ఆ రెండూ తీసుకుని వెనక్కు తిరిగాడు అభిమన్యు. ఇంతలో నే, యింటి ముందింట్లో కాపురమున్నవాడు. ఎత్తు డగల చెప్పులు టకటక లాడిస్తూ త్రీకతి వొచ్చేశింది.

"భళే, భళే మీరు మంచి సమయానికే వొచ్చేశారు. ఎంత చక్కటి ఘజల్ రాశానమకున్నారు!" అంటూ వెళ్ళి, ఆవిడదారి కడ్డంగా నిలబట్టాడు అభిమన్యు.

"ఇది ఘజల్ టైమే సమయం కాదు" అంటూ గాండ్రించింది త్రీకతి

"బిబే, యింకేం, పదండి! రెండా టలు 'ఫ్లష్' వేసుకుందాం"

"పేకాటాబద్దు, తోకాటా వద్దు గాని, రాజలత ఎక్కడుందో చెప్పు ముందు"

"అదే వచ్చిన చిక్కు"

"చిక్కంటే యెట్లా? నా చిక్కు తీరుస్తారు సెట్ వేసుకున్నాం రాజలత రాకపోతే"

"ఎట్లా వస్తుందండీ, జబ్బుతో నుంచడెక్కితే?"

"జబ్బా? దేం జబ్బేంటి?"

శ్రీమతి డబాయించి మరీ అడిగింది

ఏదో పెద్ద రహస్యం చెప్పబోతున్నట్టు, చిరునవ్వుతో అటూ యిటూ చూచాడు అభిమన్యు శ్రీమతి దగ్గరగా వచ్చింది. అంతలోనే మళ్ళీ తనవుద్దేశం మార్చేసుకున్నాడతను. శ్రీమతి సామాన్యురాలా! ఆ పులిస్తే ప్రేమలెక్కబెడుతుంది అభిమన్యుణ్ణి దగ్గరే వున్న సోఫాలో కూర్చోబెట్టి, తానూ ప్రక్కనే కూర్చొని, చేతి సంచిలోంచి పదిరూపాయలు తీసింది "ఇప్పుడు చెప్పు, ఆజబ్బేంటిట?" అంది

"ఆనంద్!"

"నిజమేనా నన్నమాట! మంపాడ్ చెప్పింది కుమా! నే నన్నమ్మలేదు కాని ఫస్టుక్లాసు హీరోయిన్ ఒక ఎక్స్ట్రాతోనా!?...యింతకుంది హీరోల్లో ఎవ్వరూ పనికి రాలేదా?! పనెంత చెడ్డదనైనా, దేనే పద్ధతంటూ వుండొద్దూ?"

"నేనూ అదే అన్నాను"అన్నా డభిమన్యు తలూపుతూ.

"చెడ్డపని చేస్తే తప్పులేదు. కాని పద్ధతి పట్టుకు ఒకళ్ళు కేలెత్తి చూపే టట్టుండగూడదు."

"మేడమ్! నేనీ సగతి దృష్టిలో పెట్టుకునే మంచి గేయం వ్రాశాను."

"వొద్దు బాబూ, యిప్పుడు గేయాలూ వొద్దు, గాయాలూ వొద్దు. రాజలతని రేపు పెట్టుమీదికి రప్పించడం యెట్లాగో అది చెప్పు"

"అబ్బే, అదిమాత్రం అసంభవం" అన్నాడు అభిమన్యు, నిట్టూరుస్తూ

ఈసారి శ్రీమతి బందిర్లూపాయల నోటు పైకితీసి చూపింది. "ఇప్పు డేమంటావ్?"

(సశేషం)

మృతుల సహాయం

(3 వ పేజీ తరువాయి)

అసుర్యబడిన జంతువులు ఆఎలేవన్ అయిన తర్వాత పదిరోజులకు మించి బ్రతికివుంటే, ఆ అవయవాలు ఆ శరీరంలో బాగా నాటుకుపోయి, చక్కగా పనిచేస్తున్నట్లు మేము గ్రహించాము ఇంతకింటె ఎక్కువ కాలం అవి జీవించడానికి ఎందుకు వీలులేకపోయిందో మేము పరిశీలించాము త్వరలోనే ఇవి సరిచేయబడగలవు

అకాలమరణం

సహజంగా వృద్ధాప్యం వచ్చిందాకా జీవించకుండా, చాలమంది రోగాలబలన అకాల మరణానికి గురవుతున్నారు. ఒకవ్యక్తి శరీరాంగాలను పూర్తిగా మార్చివేసి, త్వరగా వృద్ధాప్యము రాకుండా నిరోధించడానికీ అకాలమరణానికి గురికాకుండా తోడ్పడడానికి కూడా వీలుకావచ్చు.

డుము వంగిపోతుండటం వృద్ధాప్యము వస్తున్నదనడానికి నూచనే శరీరంలోని కొన్ని గ్రంధులు పని చేయడమానివేస్తాయి గుండె, ఊపిరితిత్తులు కుదంగా పనిచేస్తాయి శ్వాసకై యిబ్బందిపడవలసి వస్తుంది త్వరగా అలసటవస్తుంది

కాని ఈ గ్రంధులను, గుండె, ఊపిరితిత్తులు మొదలైన వాటిని ఒక యువకుని శరీరంనుండి తీసి, ఆవృద్ధుని శరీరంలో అమర్చితే, అతనిలో శక్తి ఎక్కువకాగలదని ఖచ్చితంగా చెప్పవచ్చు

మనిషి చనిపోయిన 112 గంటల తర్వాత అతని గుండెను తిరిగి పని చేయించుటలో సోవియట్ శాస్త్రజ్ఞుడు ఆంద్రియేవ్ కృతకృత్యులయ్యారు. కాగా, చనిపోయిన 10 నిమిషాల తర్వాతి మెదడును తిరిగి పని చేయించడం ఇంతవరకు సాధ్యం కాలేదు.

వైద్య శాస్త్రంలో సాధించిన విజయాల కారణంగా ప్రమాదంలోనున్న వారిని సులభంగా, త్వరగా బ్రతికించడం అతిత్వరలోనే సాధ్యపడుతుందని నా నమ్మకం

మెదడు పనిచేస్తూవుండడం అత్యవసరం ఇది సాధిస్తే, పూర్తిగా చెడిపోయిన అవయవాలను తీసివేసి కొత్తవాటిని అమర్చి అతనిని బ్రతికించవచ్చు ముందుగా మెదడును గూర్చి శ్రద్ధ వహించాలి.

ప్రమాదాలకు గురియై మరణించిన ఆరోగ్యవంతుల శరీరాలనుండి మంచి అవయవాలను, జీవకణాలను ఇతరుల శరీరాలలోనికి మార్చడానికి తోడు, ఇతర శాస్త్రాలు ఇవి లభ్యమవుతాయేమో అని కూడా శాస్త్రజ్ఞులు పరిశీలిస్తున్నారు అయితే ఈ విషయంలో ఇంకా చాలా పరిశోధనలు జరగవలసి వున్నాయి.

ఎగుమతులకు తోడ్పడని విదేశ పెట్టుబడులు

[5 వ పేజీ తరువాయి]

1959 లో ప్రచురించింది అందులో ఈ విధంగాఉంది! "దిగుమతి కాబడుతూన్న సరకులకు భారతదేశంలోనే క్రమక్రమంగా ఎక్కువ ఉత్పత్తి చేయాలని భారత ప్రభుత్వం పట్టుబట్టి నప్పుడల్లా, విదేశీ కంపెనీలు ప్రభుత్వానికి అట్టిహామీ యివ్వడానికిబదులుగా, అసలు ప్రారంభించకుండానే ఉండడానికి నిర్ణయించాయి"

అయినప్పటికీ యీ కాలంలో చాల కొత్త పథకాలు అమల్లోకి వచ్చాయి తత్ఫలితంగా, ముడి వస్తువుల దిగుమతులు, లేదా, స్థాపించబడిన పరిశ్రమను నడుపుటకు కావలసిన సగం తయారీలో ఉన్న సరకుల దిగుమతులూ, సంవత్సర సంవత్సరానికీ ఎక్కువవుతూనేఉన్నాయి; విదేశమారక సంక్షేభపు నూతన సమస్య లుత్పన్నమవుతూనే ఉన్నాయి రసాయనిక, ఔషధ, రేయాన్, వగైరా పరిశ్రమ లుదాహరణలుగా చెప్పవచ్చు

విదేశీ పెట్టుబడులతో ఏర్పడిన పరిశ్రమలు ఎగుమతులకు తోడ్పడునా?

విదేశ ప్రయివేటు పెట్టుబడులతో స్థాపింపబడిన పరిశ్రమలు మన ఎగుమతులకుదోహదకారిగా ఉన్నాయా? అని విదేశ మారకాన్ని సంపాదిస్తాయా?

ఈ ప్రశ్నకు, సమాధానం, "ఎగుమతులకు దోహదకారి కిత్తు విదేశ మారకాన్ని సంపాదించిపెట్టవు" అని ఖచ్చితంగా చెప్పవచ్చు. అనేక కొత్త పరిశ్రమలు సెలకొల్పబడ్డాయి పది సంవత్సరాలక్రితం భారతదేశంలో ఉత్పత్తికాని వస్తువులిప్పుడు భారతదేశములోతయారౌతున్నాయి అయినప్పటికీ మన ఎగుమతుల వ్యాపారపద్ధతు మూనా వలను అర్థిక విధానంగానే ఉంది (టీ వంటి ముడిసరుకుల ఎగుమతి, లేదా, జూట్, కొలిసరకులవంటి పరిమితిమైన సరకుల ఎగుమతి)

వ్యాపార విస్తరణంటూ పెద్దగా మాట్లాడుతూండడమే గాని, ప్రాథమికంగా చూస్తే–అ సమస్యా ఎటువంటి విస్తరణా అనేది లేదు ప్రతీ సంవత్సరమూ, మంత్రులు దేశాన్నెదుర్కొంటూన్న సంక్షోభం పేరుతో పారిశ్రామికాభివృద్ధులకు, విదేశ భక్తి యుతి విజ్ఞాపనలు చేస్తూ, కొత్త కొత్త వస్తువులను ఎక్కువగా ఎగుమతి చేయండని చెబుతూన్నారు, అంతే. ఫలితం శూన్యం శూన్యం.

పారిశ్రామిక సంస్థల మేనేజిమెంటు విదేశ గుత్త పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్నంతకాలమూ, ఆ గుత్త పెట్టుబడిదారుడే వ్యాపార విధానాన్ని నిర్ణయిస్తాడన్న విషయం స్పష్టం కావడం లేదా?

ప్రపంచమంతటా ఆ గుత్తపెట్టుబడిదారునకు గల పారిశ్రామిక సంస్థలో భారతదేశంలోగల పంచుబడుటే అతడు, సహజంగానే, తన దేశంనుండి ఎగుమతి చేసుకుని తన పరిశ్రమలలో పోటీకి సిద్ధపడడు పైగా పరిశ్రమ ఉదాహరణగా తీసుకోండి సేకరాలీ, కెమ్యూలస్, బి యస్ ఏ కంపెనీలు, మన దేశంలో ప్రధాన సైకిలు ఉత్పత్తిదార్లు 1960లో నా ప్రశ్నకు లోక్‌సభలో యిచ్చిన సమాధానాన్ని బట్టి,అంతర్జాతీయఖ్యాతిగలతమ మూడు కంపెనీలు, భారతదేశంనుండి సైకిళ్ళ ఎగుమతి చేసుకోనకుండా ఉండేందుకు విన్నవించాయి అన్నింటికంటె ఆశ్చర్యమేమంటే లైసెన్సు లిచ్చినప్పుడు ఆ కంపెనీల డిమాండులను భారత ప్రభుత్వం ఆమోదించింది.

దేశభక్తే ప్రధానమనుకుంటే, విదేశ పారిశ్రామిక వేత్తని మీరు సహజంగా నిందించలేరు ఎందువల్లనంటే, అతడు తన స్వదేశంనుండి ఎక్కువ ఎగుమతి చేసి, తమ విదేశ మారకాన్ని ఆదాయం చేసుకోవడానికి దేశభక్తియుతంగానే సిద్ధపడ్డాడు!

బెంగుళూరులోగల టెలిఫోను పరిశ్రమ ప్రభుత్వ రంగానికి చెందినది. ఆ టెలిఫోను పారిశ్రామిక సంస్థ ఉత్పత్తి చేసిన టెలిఫోనులను ఎగుమతి చేయలేక పోయింది ఎందువల్ల? విదేశ సహకారనికై జరిగిన ఒడంబడిక అటువంటి ఎగుమతుల పద్ధతిని నిషేధించినందువలన

ఎగుమతులు చవుకయ్యమాటకన్నే, ఒక కంపెనీ మేనేజిమెంటుకు ఎగుమతి చేయడాని కిష్టంలేకపోతే, ఆ మేనేజిమెంటు ఎదో ఒక సాకుతో ఎగుమతులను ఆటంక పరుస్తుంది అయినప్పటికీ, తన చవుకు లిప్పటికే అమ్మబడ్డూన్న ఏ మార్కెట్టో స్థానా అమెరికానుండి ఎగుమతులనే అట్టి పెడతారు.

అమెరికాతో పోల్చి చూచినపుడు బ్రిటనుగతే ఆ విధంగా ఉంటే, బ్రిటనుకన్నా చాల బలహీనంగా ఉండే భారతదేశ విషయంలో ఆ విషయం మరింతగానే వాస్తవంకాదా?

అన్ని పరిస్థితుల దృష్ట్యానూ, చివరకు మన దేశంలో స్థాపితమైన పరిశ్రమల ఆచరణ అనుభవం దృష్ట్యా చూచినా అంతర్గత మార్కెటు పె (చాల పెద్ద మార్కెటుకదా) గుత్తాధిపత్యం సంపాదించుటకే విదేశపెట్టుబడి మనదేశంలోకి రావడానికిఆతురత చెందుతుందనేది స్పష్టం తమపై (విదేశ పెట్టుబడులపై) పరిశ్రమను ఆధారపడేటట్టు చేయడానికే ఆ విదేశీ పెట్టుబడులు మన దేశానికి వచ్చాయి కాని, మన కోసం విదేశీ మారకాన్ని సంపాదించిపెట్టడానికి కాదనేదిఖాయం

పెట్టిన పెట్టుబడి విలువ అంతర్యం

కార్మిక పత్రికలో "పెట్టుబడి పెట్టుటకు విదేశీ ఆర్థిక సహాయం ఆ సహాయం ఆమోదానికి లక్ష్యం" అన్న వ్యాసాన్ని ఒక ఆర్థికవేత్త వ్రాస్తూ, విదేశ ప్రయివేటు పెట్టుబడులవలన కలిగే నష్టాన్ని గురించి ఒక ముఖ్యమైనది చెప్పాడు (కామర్సు 60 జూలై 28) ప్రయివేటు విదేశ పెట్టుబడులు పారిశ్రామిక సంస్థల్లోనూ, భవనాల్లోనూ, తదితర స్థిరాస్తులోనూ పెట్టబడతాయి. వాటి డబ్బు విలువ ఎల్లకాలం మందూ పెరుగుతూనే ఉంటుంది, బహుశా, ఆ విలువ, సాధారణ ధరల ప్రమాణంతో సమానంగా ఉండడమో, లేదా చాలా తరచుగా ధరల ప్రమాణాన్ని మించి పోవడమో జరుగుతుంది తద్విపరీతంగా, చలామణిలోఉండే నాణెపు విలువ తగ్గుతుంది"

పెట్టుబడి విలువ పెరుగుదల ప్రభావం లాభాల పరిమాణంపైనా, లాభాల తరలింపుపైనా, పెట్టుబడి మార్పిడిపైనా ఉంటుంది టీ పరిశ్రమలో ప్లాంటింగు కంపెనీల ఉదాహరణ మనకు నగ్నంగా కన్పిస్తుంది మార్కెట్టు విలువ పెరుగుదల కారణాలపై, ఆ కంపెనీల విలువా పెరిగింది (1956 లో తోటల దర్యాప్తు సంఘం నివేదికలో ఉదహరించబడింది) ఆ నివేదికలో, భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేసిన శ్రీ కె జి శేషస్వామి ఈ విధంగా వ్యాఖ్య చేశాడు

"కంపెనీల ఆస్తుల విలువ బాగా పెరిగింది అదే నిష్పత్తిలో వాటా పెట్టుబడి విలువ పెరిగింది"

(309 వ పేజీ)

"1939, 58 సంవత్సరాలమధ్య, వాటాల పెట్టుబడినీ, రిజర్వు నిధులూ, ఫిక్సెడ్ ఎస్సెట్టులూ, ఫ్లోటింగు ఎస్సెట్టుల పెరుగుదలా, ఫిక్సెడ్ ఎస్సెట్టుల వివిధ తరహాల వ్యయం నిష్పత్తి, భారతేతర కంపెనీల పెరుగుదల రేటూ ఏమాత్రం సంతృప్తికరంగా లేవు"

(336 వ పేజీ)

పునః విలువకట్టిన తర్వాత, ఇంతకు ముందుకన్నా లాభా లెక్కువయినప్పటికీ శాతంరీత్యామాత్రే ఇంతకుముందు కన్నా తక్కువే అందువలన, ప్రభుత్వ ఖజానాలో వారు చెల్లించవలసిన వివిధ పన్నుల మొత్తంకూడా మారుతుంది.

దాని ఫలితం ఏమంటే, విదేశ ప్రయివేటు బడుల ఆదాయం పెరుగుతుంది కాని దేశం ఖజానా ఆదాయంమాత్రం పెరగదు

విదేశప్రయివేటు పెట్టుబడులు చొచ్చుకుధావడంలో కలుగుతూన్న నష్టాల్లో చాలాభాగం, తర్వాత చెల్లింపు పథకం పద్ధతిలో నెలకొల్పే పరిశ్రమల కుండవు భారత ప్రభుత్వం, విదేశ పెట్టుబడుల కనుకూలంగా, చెల్లింపు పద్ధతి పథకాన్ని విసర్జించింది

విదేశ ప్రయివేటు పెట్టుబడులు చొచ్చుకు రావడంవలన, మన ఆర్థిక వ్యవస్థలోగల వివిధ రూపాలపై అనేకఅనర్థాలు కలుగుతున్నాయి. ఉత్పత్తి వారి (విదేశీయులు) చేతుల్లో ఉండడంవలన, సహజంగానే వ్యాపారం కూడా వారి చేతుల్లోనే ఉంటుంది వ్యాపారం వారి చేతుల్లో ఉండడంమూలకంగా వారి ఎగుమతి, దిగుమతి సరుకులు వారి కంపెనీలకే భీమాకిడ్తారు వారు ఓడలనే ఉపయోగిస్తారు కాని, భారతదేశపు ఓడలను ఉపయోగించరు

ఎంతకాలమయితే ఉత్పత్తి వారి చేతుల్లో కేంద్రీకరింపబడి ఉంటుందో, తమ స్వంతి బ్రోకర్లనూ స్వంతి గిడ్డంగులనూ స్వంతంగానే ఎగుమతి-దిగుమతి ఆర్డర్లిచ్చుకోవడమూ, వారి స్వంత ఏజెన్సీలను కిల్గిఉండడాన్ని అంతకాలమూ తొలగించడం సాధ్యపడదు వీటన్నిటి ఫలితం ఏమంటే, ఆర్థిక వ్యవస్థ అన్నిశాఖలపైనా వారిపట్టు పెరుగుతుంది

సాంకేతిక పరిజ్ఞానానికి ఎంతపరికు ఉపయోగకరం?

విదేశ ప్రయివేటుపెట్టుబడితో నెలకొల్పబడిన పరిశ్రమలవలన మన సాంకేతిక పరిజ్ఞానం పెంపొందుతుందా?

మన దేశంలో, విదేశ గుత్త పెట్టుబడిదారుల పెట్టుబడులకు అవకుతస్తే మనం సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుటద్వారా మన కెంతో లాభం ఉంటుందని, అధికారస్థానాల్లో ఉన్నవారు మనప్రజలకుచెబుతున్నారు. ఇది వాస్తవాలకు సుద్ధ విరుద్ధం అధికారంలో ఉన్నవారి క్రింద మన అనుభవానికి సుద్ధ విరుద్ధం.

విదేశ ప్రయివేటుపెట్టుబడి సహకారంతో కొద్ది పారిశ్రామిక సంస్థలను స్థాపించిన తర్వాతకూడా, భారతీయులకు సాంకేతిక పరిజ్ఞానం లభించడంలేదు నిజానికి, పాశ్చాత్య దేశాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆ దేశ ప్రజలకే తెలియకుండా పన

(మిగతా 8 వ పేజీలో)

The illustrated monthly journals SOVIET UNION and SOVIET WOMAN reflect the kaleidoscopic variety of life of a dynamic people inhabiting one sixth of the world

SOVIET LIFE IN PICTURES

SOVIET UNION
(in English, Hindi & Urdu)
Annual Rs 6 75 2-year Rs 10 00
SOVIET WOMAN
(in English & Hindi)
Annual Rs 4 25 2-year Rs 6.00

*A beautiful multicoloured pictorial calendar of 1961 for every annual subscriber for each magazine, sent directly from Moscow with the first issue.

*Reduced subscription rates for every two year subscriber and pictorial calendars of 1961 and 1962 sent with first issues of each year

UNIQUE GIFTS TO ANNUAL SUBSCRIBERS

Subscriptions accepted at:
VISALAANDHRA PUBLISHING HOUSE, VIJAYAWADA.
PEOPLES PUBLISHING HOUSE, HYDERABAD

ADCRAFTS.

లుముంబా ఖైదునుండి తప్పించుకొన్నట్లు ప్రకటన

ఎలిజబెత్‌విల్లే, ఫిబ్రవరి 10

కాటంగా అధికారులచే బందీచేయబడిన కాంగో ప్రధాని పాట్రిస్ లుముంబా ఇద్దరు సహచరులతో సహా ఖైదునుండి తప్పించుకుపోయారని నేడిక్కడ కాటంగా అధికారులు ప్రకటించారు

లుముంబాతోపాటు తప్పించుకున్న వారిలోవర్లు మారిస్ ఎంపోలో, జోసెఫ్ ఒకిటో. వీరిరువురూ లుముంబా మంత్రివర్గంలోనివారు

పై ప్రకటనలో ఈక్రింది విషయాలున్నాయి.

వీరందరినీ ఒక వ్యవసాయ క్షేత్రంలో బంధించి వుంచారు వీరికి కాపలాకాస్తున్న ఇద్దరు భటులను యీ ముగ్గురూ కిర్రలతో మోది, కాళ్లూ చేతులూకట్టివేసి తప్పించుకుపోయారు ఆ తర్వాత ఆ క్షేత్రానికి సమీపంలో నేవీకోసం వేచియున్న కారులో ఎక్కి వెళ్ళిపోయారు

ఈ ముగ్గురూ తప్పించుకున్న వార్త తెలిసినతర్వాత ఆ వ్యవసాయ క్షేత్రంలోని రెండు రైఫిళ్ళు కూడా కనిపించడంలేదని తెలుసుకొన్నారు

వీరిపై కాపలా వుంచిన పోలీసులకార్లలో ఒకటి కనిపించడంలేదనీ, దానినికూడా వీరే తీసుకుపోయినట్లు భావిస్తున్నామని ఆ ప్రకటనలో తెలిపారు.

లుముంబా తప్పించుకొన్న వార్తను గురించి చేసిన ప్రకటనను భారత కాలమానం ప్రకారం నేటి సాయంత్రం 8 గంటల 30 నిముషాలకు కాటంగా అంతరంగిక మంత్రి ముసోంగో బిడుదల చేశారు. తప్పించుకున్న నాయకులను పట్టుకొనడానికి విమానాల సహాయంతో వేదకుతున్నామని చెప్పారు

ప్రధాని లుముంబాను పట్టి యిచ్చినవారికి యాభైలక్షల కాటంగా ఫ్రాంకులను (రూ 2,80,000) బహుమతి ఇస్తామనీ, వారికి సహకరించినవారికి పట్టిఇచ్చిన వారికి ఒక్కొక్కరికి రు 47,000/- బహుమతులు ఇస్తామనీ ప్రకటించారు.

అమెరికా కార్యాలయంపై దాడి

ఎలిజబెత్‌విల్లే, ఫిబ్రవరి 9

ఉద్రేకులైన కొంతమంది ఆఫ్రికన్లు నేడు ఇక్కడ అమెరికా వ్యాపార దౌత్యకార్యాలయ భవనంపై రాళ్ళతో దాడి చేశారు. దౌత్యకార్యాలయం ముందు, వీసా కార్యాలయం ముందు వ్యతిరేకి నినాదాలిస్తూ ప్రదర్శన జరిపారు

నేటి మధ్యాహ్నం స్టేడియంలో జరిగిన ఒక సభలో పోంబే ప్రసంగించిన కొద్ది సేపటికే ఈఘటన జరిగింది

అమెరికా కార్యాలయ భవనానికి నష్టం వాటిల్లలేదు ఎవరికీ గాయాలు తగలలేదు ఎట్టి ఘర్షణ జరగకుండానే కాటంగా పోలీసులు జనాన్ని చెదరగొట్టారు.

వీసా కార్యాలయాన్ని కాపాడ్డానికి నియమించబడ్డ అనేకమంది స్వీడిష్ సైనికులు వెంటనే వీసా భవనానికి చుట్టూ కాపలాగా ఏర్పడ్డారు. ఈ ప్రదర్శనలు 15 నిమిషాలపాటు జరిగాయి

ఆరోగ్య మహాసభ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

ఇక్కడ సమావేశమౌతున్న ప్రపంచ ఆరోగ్యసంస్థ 14 వ మహాసభ నేడు "ఇటీవల క్షయవ్యాధి నిరోధనకై జరిగిన కృషి"పై సాంకేతిక సంబంధమైన చర్చలు ప్రారంభించింది.

నేటి చర్చను ప్రారంభిస్తూ స్విట్జర్లండు ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎ. సాటర్ ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ క్షయ వ్యాధి తీవ్ర సమస్యగానే వుందనీ, ఈ వ్యాధి నిరోధానికై అనేక దేశాలు పద్ధతులు అవలంబిస్తున్నాయని అన్నారు.

ఈ చర్చలలో 120 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు

కేరళలో జనాభా పెరుగుదల

తిరువనంతపురం, ఫిబ్రవరి 10

కేరళ రాష్ట్రంలో ప్రతి రోజూ ఒక వేయిమంది బిడ్డలుపుడుతున్నారు ఏటా 8½ లక్షల జనాభా పెరుగుతున్నది

ప్రస్తుతం యీ రాష్ట్రంలో పూర్తిగా నిరుద్యోగులైనవారు పది లక్షలమంది వున్నారు

ఈ వివరాలను ఎంప్లాయ్‌మెంటు డైరక్టరు సమర్పించిన నివేదికలో తెలిపారు

శ్రీ గుల్జారీలాల్ నందా కశ్మీరు గవర్నరుగా ఏర్పడిన ఉన్నత స్థాయి జాతీయ పొదుపు ఉద్యమ సంఘం న్యూఢిల్లీలో ఫిబ్రవరి 12 న సమావేశమౌతుంది.

భారత దేశంలో బొగ్గు ఉత్పత్తులు

అధికార ప్రతినిధి వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 10

జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థక్రింద పనిచేసే బొగ్గుగనులలో యీ ఏడాది జనవరికి ఏటా ఒక కోటి 20 లక్షల 50 వేల టన్నుల ఉత్పత్తిని సాధించే శక్తి ఏర్పడింది ఈ ఉత్పత్తి రేటు 1961 మార్చి ఆఖరుకు ఒక కోటి 80 లక్షల 50 వేల టన్నులు కాగల దని ఆశిస్తున్నారు.

ఈ విషయాలను జాతీయ బొగ్గు సంస్థ ప్రతినిధి పి టి ఐ విలేకరికి తెలియపరచారు

రెండవ ప్రణాళికాంతానికి దేశంలో బొగ్గు ఉత్పత్తిని ఆరుకోట్ల టన్నులకు పెంచుతారు ప్రణాళికారంభంలో ఇది మూడు కోట్ల 60 లక్షల టన్నులు వున్నది ఆరు కోట్ల టన్నుల లో పైగా పెరుగుదలంగం నాలుగు కోట్ల 40 లక్షల టన్నులను, సింగరేణి గనులతో సహా ప్రభుత్వ రంగంలోని గనులు మిగతాదానిని ఉత్పత్తిచేయాలి ప్రభుత్వస్వయంగా నడుపుతున్న సింగరేణిలో ఉత్పత్తి 15 లక్షల టన్నులనుండి 26 లక్షల టన్నులకు పెరగాలి

అయితే ఉత్పత్తులు అనుకున్న విధంగా పెరగకపోవడం కొన్ని అవాంతరాలు ఏర్పడ్డాయని ఆ ప్రతినిధి చెప్పారు. ఉదాహరణకు కొన్ని గనులలో దొరికిన బొగ్గు నాణ్యం చాలా తక్కువగావున్నందున ఆ గనులను పని చేయించడం నిలిపివేశామనీ, కాని వెందట్లో ఉత్పత్తి లక్ష్యాలు ఏర్పాటు చేసుకున్నప్పుడు ఆ గనులనుండి వచ్చే బొగ్గును కూడా చేర్చడం జరిగిందనీ అన్నారు

కొత్తగా కొన్ని బొగ్గుగనులను తెరిచి వాటినుండి ఒక కోటి టన్నుల సరుకును ఉత్పత్తిచేయాలని సంకల్పించామన్నారు మిగతా దానిని పాతగనులే సరఫరా చేస్తాయి. యంత్రాలు, యంత్రసామగ్రి సప్లయి చేయవలసివుంటుం దన్నారు. పూర్తిగా సరఫరా చేస్తారు.

కొబ్బరిచెట్టు మట్టలలో కాషాయవస్త్రధారి

తిరువనంతపురం, ఫిబ్రవరి 10

ఈ నగరం మధ్యభాగంలో వందఅడుగులఎత్తున్నకొబ్బరిచెట్టు మీద కెక్కి కూర్చున్న వ్యక్తి ఒకడు తిరువనంతపురం పోలీసులకొక సమస్యగాతయారయ్యాడు.

కాషాయ వస్త్రాలు ధరించి, రామనామం జపిస్తూన్న ఇతడు యీ రోజు ఉదయం నాలుగు గంటలనుండి ఆ చెట్టు మట్టల మీదనే వుంటున్నాడు.

అతన్ని క్రిందికి దింపడానికి పోలీసులు చేసిన ప్రయత్నాలన్నీ నేటి రాత్రి 9 గంటలవరకూ విఫలమయ్యాయి. అతన్ని కనిపెట్టుకొని వుండడానికి పోలీసులు కాపలా ఇంకా సాగుతూనే వున్నది

బొంబాయిలో గడియారాల ఫ్యాక్టరీ

సర్కారుకు ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

బొంబాయిలో గడియారాల ఫ్యాక్టరీ నిర్మాణాన్ని భారతప్రభుత్వం ఆమోదించింది ఈ ఫ్యాక్టరీ ప్రపంచ రకరకాలలో వుంటుంది. చౌకలో గడియారాల తయారీకి ఫ్యాక్టరీ పూనుకోగలదని అంటున్నారు

బొంబాయి సమీపంలోని గోరేగాన్‌లో ఈ ఫ్యాక్టరీ నిర్మించబడుతుంది. ఈ ఏడాది ఆఖరులోగానే ఉత్పత్తి ప్రారంభం కాగలదని అంటున్నారు

ఫ్రెంచివారి తోడ్పాటుతో యీ ఫ్యాక్టరీ నిర్మించబడుతున్నది ఫ్రెంచివారు ఈ ఫ్యాక్టరీకి అవసరమయిన యంత్రాలూ, యంత్రసామగ్రినీ సప్లయి చేయవలసివుంటుం దన్నారు. పూర్తిగా సరఫరా చేస్తారు.

స్వతంత్ర గినీ, ఘనా, మాలీ దేశాలు మూడూ సంయుక్త సమాఖ్యగా నెలకొనేందుకు డిసెంబరు 24 న తేదీన కోనక్రీలో జరిగిన సంతకాలు జరిగాయి దానిపై అధ్యక్షులు ముగ్గురూ సంతకాలు చేశారు. పొదిబో కేటా, నుక్రుమా, సెకూటూరేగారలు.

జనాభా లెక్కల సేకరణ ఆరంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 10

ఆంధ్రప్రదేశ్ అంతటా నేటి ఉదయం జనాభా లెక్కల సేకరణ ఆరంభమయింది ఈ కార్యక్రమాన్ని ప్రప్రథమంగా గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ కుటుంబంలో లెక్కలు సేకరించడంతో ఆరంభించారు

శ్రీ సచార్‌ను, ఆయన సతిని యీ సందర్భంలో జనాభా లెక్కల కార్యకర్తలు కలుసుకున్నప్పుడు జనాభా లెక్కల సూపరింటెండెంటు శ్రీ ఎ చంద్రశేఖర్, హైద్రాబాద్ మునిసిపల్ కమిషనర్ శ్రీ సి. యం. శాస్త్రి వున్నారు

నేటినుండి యీ నెలాఖరు వరకు రాష్ట్రంలో మొత్తం 150 మేల మంది కార్యకర్తలు యీ పనిని నిర్వహిస్తారు వీరిలో అధిక సంఖ్యాకులు ప్రాథమికోపాధ్యాయులు గ్రామాధికారులతో వీరంతా ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరిస్తారు. ప్రతి కార్యకర్త గ్రామీణ ప్రాంతంలో 750 మందినీ, పట్టణాలలో 800 మందినీ కలుసుకుంటాడు

అనంతపురం కాలేజీ సమ్మె

ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ఉపాధ్యక్షుని ప్రకటన

గుంటూరు, ఫిబ్రవరి 10

అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలలో అక్రమంగా తొలగించివేయబడిన పన్నెండుమంది విద్యార్థులను పరీక్షలకు హాజరుకానివ్వాలనీ, అందుకై అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు చేస్తున్న శాంతియుతమైన సమ్మె న్యాయమైందేనని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ ఏటుకూరు ప్రసాద్ నేడొక ప్రకటనలో తెలియజేశారు.

ఆయన చేసిన ప్రకటనలో ఇలా వుంది

"పన్నెండుమంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానూడదట్టూ అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తీసుకున్న చర్య అక్రమమైంది. ఇలాంటి పద్ధతి ఆంధ్రప్రదేశ్‌లో మరే యితర సాంకేతిక కళాశాలలో అమల్లో లేదు ఆ కళాశాలలో కూడా ఇంతవరకూ అమల్లో లేదు. ప్రస్తుత ప్రిన్సిపాల్ ఈ పద్ధతిని విద్యార్థులకు ముందుగా తెలియచేయకుండా ఆకస్మికంగా ప్రవేశపెట్టి పన్నెండుమంది విద్యార్థుల జీవితాలను బలిచేయడం ఎంతమాత్రం సహించరానిది. డిపెన్షన్ విధానం విద్యాభివృద్ధికి యెంతమాత్రం దోహదం కాకపోగా దన్న విషయం గుర్తించే తక్కిన విద్యాసంస్థల్లో ఈ విధానానికి ఏనాడో తిలోదకాలివ్వబడింది

అనంతపురం ఇంజనీరింగు కళాశాల ప్రిన్సిపాల్ ఈ విధానాన్ని ప్రవేశపెట్టడం, తద్వారా విద్యార్థులు, అధ్యాపకుల మధ్య వుండవలసిన సన్నిహిత, సత్సంబంధాలకు తీరనివిఘాతం కల్గించడం విద్యాభివృద్ధికి ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు.

కనుక ఆ విద్యార్థులను పరీక్షకు హాజరయ్యేందుకు అవకాశం కల్పించి విద్యాసంస్థలో వాతావరణం నుదిత కలుషితం కాకుండా వుండేందుకు రాష్ట్రప్రభుత్వం, విద్యామంత్రి వెంటనే జోక్యం కలిగించుకోవాలి తద్వారా న్యాయమైన కోర్కెను సాధించుకొనడంలో విఫలతను ప్రదర్శిస్తున్న ఇంజనీరింగు కళాశాల విద్యార్థులు, పానుభూతిగా సమ్మెచేసిన అనంతపురం ఆర్ట్సుకళాశాల విద్యార్థులు అభినందనీయులు. రాష్ట్రంలోనివిద్యార్థులు తదితర విద్యార్థి శ్రేయోభిలాషులు, రాజకీయ పార్టీలు విద్యార్థులకోర్కెను బలపరచాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

అరబ్ రిపబ్లిక్ విమాన దళాధిపతి

గుర్మాన్ అంబాలా విమాన దళ కేంద్రాన్ని సందర్శించారు

గుంతకల్లు విద్యుత్ కార్మికులచే జీతాల నిరాకరణ

గుంతకల్లు, ఫిబ్రవరి 10

ముప్పయి ఇద్దరు కార్మికులమీద అక్రమంగా జారీఅయిన విధింపు నందుకు నిరసనగా ఇక్కడవున్న ప్రభుత్వ విద్యుత్కర్మాగారంలోని కార్మికులు ఫిబ్రవరి రెండవ తేదీనుండి తమ జీతాలుతీసుకోవడానికి నిరాకరిస్తున్నారు.

ఇందుకు అసిస్టెంట్ ఇంజనీరును, ఇతర సూపర్‌వైజరీ ఉద్యోగులూ పోలీసులను పిలిపించి, కార్మికులను భయపెట్టి పూర్తయ్యే వుపటికి కార్మికులు నడిచే బట్టువుతోనే వున్నారు శాంతియుతంగా, కర్మాగారం పని సాఫీగా జరుపుకు పోతున్నారు

అనంతపురం లేబరు ఆఫీసరూ, తదితరు ఉన్నతాధికారులూ మొంటాడో కోర్కెలు కలుగజేసుకుని యీ వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ఎలెక్ట్రికల్ సిటీ ఎంప్లాయీస్ యూనియన్ స్థానిక శాఖ కార్యదర్శి శ్రీ [illegible] వీరన్న ఒక ప్రకటన చేశారు (బి ఎం)

నెహ్రూతో భూటాన్ రాజు భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

భూటాన్ మహారాజు నేడు ప్రధాన మంత్రి నెహ్రూతో 45 నిమిషాలసేపు సంభాషించారు మహారాజు బాధధారదనాడు ఢిల్లీకి వచ్చిన తరువాత ప్రధాన మంత్రిని కలుసుకోవడం ఇది మూడోసారి.

జబల్‌పూర్ తాజా పరిస్థితులు

జబల్‌పూర్, ఫిబ్రవరి 9

నేడు హనుమంతుల్ తటాకంలో మరో శవం బయటపడింది దాంతో మొత్తం చనిపోయినవారి సంఖ్య పద్దెనిమిదికి పెరిగింది. అసలు ఈ కిల్లాలు ప్రారంభమై ఇప్పటినుండి మొత్తం ఇరవైమంది యిక్కడ చనిపోయారు

గతరాత్రి రెండు ఇళ్లకు నిప్పంటించినట్లు వార్తలు వచ్చాయి అంతకు మునుపే ఘటనలేమీ జరగలేదు, పరిస్థితి మెరుగైందని అధికారులు తెలియజేస్తున్నారు

నేటి ఉదయం పది గంటల తర్వాత దుకాణాలన్నీ మూసివేయ బడ్డాయి విద్యాసంస్థలు పనిచేయడం లేదు వ్యాపారసంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు చాలా తక్కువగా వున్నారు.

నగర వీధులన్నీ చాలా మురికిగా వున్నాయి

గత కొద్దిరోజులుగా నగరంలోని చాలా ప్రాంతాల్లో జాబులు పంపిణీ చేయడంలేదు తమ బంధువులు, స్నేహితులనుండి ప్రజలు యోగక్షేమాలను గురించి ట్రంకుఫోనులు, తంతులు అసంఖ్యాకంగా వస్తున్నాయి

గత కొద్దిరోజుల్లో ఇక్కడ ఆహార ధాన్యాలు, కూరగాయలు ధరలు బాగా పెరిగాయి పాలధరలు తీవ్రమైనది. తదితర గ్రామాలనుండి మొత్తం కాపలసినదాంట్లో యాభై శాతం పాలు ఇక్కడకు వస్తూండేవి కాని యిప్పుడు రావడానికి వీల్లేకపోవడంతో పాలకు చాలా యిబ్బందిపడుతున్నారు

గృహదహనం, దోపిడీ, హత్యలు చేసినందుకు ఇరవైమందిని సర్సింగ్‌పూర్ పట్టణంలో పోలీసులు అరెస్టు చేశారని కమీషనర్ తెలియజేశారు

కిల్లాలాలు ప్రారంభమైన పట్టణాలన్నింటిలోనూ పరిస్థితి అదుపులో వున్నదని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నేడుఅధికారయుతంగా ప్రకటించింది.

జబల్‌పూర్ ఘటనలపై వాయిదా తీర్మానాలు

డిప్యూటీస్పీకరుచే త్రోసివేత

భోపాల్, ఫిబ్రవరి 9

జబల్‌పూర్‌లో ఏర్పడ్డ పరిస్థితిని చర్చించాలని ప్రతిపక్షాలు తెచ్చిన మూడు వాయిదా తీర్మానాలను మధ్యప్రదేశ్ శాసనసభలో డిప్యూటీ స్పీకరు నేడు త్రోసివేశారు

పరిస్థితి చాలా ఆందోళనకరంగా వుందంటూ ఇద్దరు జనసంఘ సభ్యులు, హిందూమహాసభ సభ్యుడు తీర్మానాలు ప్రతిపాదించారు.

ప్రజా శ్రేయస్సుదృష్ట్యా తీర్మానాలు చర్చించడం శ్రేయస్కరం కాదని స్పీకరు తీర్పు యిచ్చారు.

జబల్‌పూర్ పరిస్థితిపై శాసనసభలో తప్పు ప్రకటన సమర్పించిన ముఖ్యమంత్రి శ్రీ కైలాస్‌నాథ్ కట్జూ చేయడం సభా హక్కులకు భంగకరమంటూ ప్రజా సోషలిస్టు గ్రూపు ఉపనాయకుడు శ్రీ సి. పి తివారీ తెచ్చిన మరో ప్రతిపాదనకూడా స్పీకరు నిరాకరించారు.

ముఖ్యమంత్రి తన ప్రకటనలో ఇలా తెలియజేశారు

"జబల్‌పూర్‌లో పరిస్థితి మెరుగౌతున్న సూచనలు కన్పిస్తున్నాయి నేడు పరిస్థితిని ప్రత్యక్షంగా చూచి వచ్చినతర్వాత రేపు వివరాలన్నీ శాసనసభకు తెలియజేస్తాను.

"జనసంఘ శాసనసభ్యులు తమ వాయిదా తీర్మానాల్లో యిలా అన్నారు

"ముఖ్యమంత్రి చేసిన ప్రకటన వాస్తవ విరుద్ధం కూడ్నది అక్కడ జరిగింది యేదో కేవలం ఒక ఘటన మాత్రమే కాదు. ముందుగా ప్లాను వేసుకొని సృష్టించింది శతల్లో లా లు సృష్టించాలనే ఈ చర్యల్లో పాకిస్తాన్ మద్దతుకూడా వున్నది."

అణు పరీక్షల నిషేధం; బడుగు దేశాలకు సాయం

ప్రపంచ ఆరోగ్యసంస్థ సమావేశంలో పలువురు సభ్యుల ప్రసంగాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వసభ్య సమావేశం నేటితో ముగిసింది ఆరోగ్య సంస్థ ముఖ్య కమిటీల సమావేశాలు రేపటినుంచి ప్రారంభమవుతాయి

నేటి సమావేశంలో భారత ప్రతినిధి టాండన్ ప్రసంగిస్తూ భారతదేశం మంచినీటి సరఫరాకై ఒక సమగ్రమైన కార్యక్రమాన్ని చేపట్టడానికి ఆర్థిక, భౌతిక సహాయం అందించేందుకు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఖచ్చితమైన పథకాలను రూపొందించాలనికోరారు

డా॥ టాండన్ ఇంకా ఇలా అన్నారు "భారతదేశం మంచినీటి సరఫరాపథకాలను అమలుచేయడానికి నిధులు, పరికరాలు కావలసినంతగా సాంకేతిక సహాయం అవసరంలేదు. అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి కాని, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థనుంచి కాని అప్పు లభించేందుకు ప్రపంచ ఆరోగ్యసంస్థ మాకు తోడ్పడాలి. మంచినీటి సరఫరాకు భారతదేశం అత్యధికమైన ప్రాముఖ్యాన్ని ఇస్తున్నది. మానవ ప్రణాళికలో ఆరోగ్యానికి కేటాయించిన నిధులలో మూడవవంతు మంచినీటి సరఫరాకు వినియోగించబడుతుంది

మలేరియా నిర్మూలనకు ప్రపంచ సంతతిలోకి పెద్దదైన కార్యక్రమాన్ని భారతదేశం అమలు చేస్తున్నది ఈ కార్యక్రమానికై భారతదేశం తన స్వంత నిధులనుంచి 20 కోట్ల డాలర్లకు పైగా ఖర్చుచేసింది ప్రపంచ ఆరోగ్య సంస్థ 22 లక్షల డాలర్లను ఇచ్చి సహాయపడింది" అని శ్రీ టాండన్ అన్నారు.

మొరాకో ప్రతినిధి ప్రసంగం

"విశ్వ రాజ్యసమితి, మొత్తం ప్రపంచమూ నిరసించినప్పటికీ ఫ్రాన్సు అణుపరీక్షలను కొనసాగిస్తున్నది. అణు దార్శనిక ప్రసారంవలన కలిగే ప్రమాదాలనుగూర్చి ప్రపంచ ఆరోగ్యసంస్థ ఫ్రాన్సును హెచ్చరించాలి" అని మొరాకో ప్రతినిధి జాబెర్ అబ్బాస్ అన్నారు.

"ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న ఆరోగ్యసమస్యలను ప్రపంచ ఆరోగ్య సంస్థ చర్చించాలని అది రాజకీయ చర్చలకు అతీతమైన వైద్య సంస్థగా ఉండాలని బ్రిటిష్ ఆరోగ్య సంతత్వశాఖ అధికారి ప్రొఫెసర్ డాక్టర్ [illegible] అన్నారు.

ఆఫ్రికా దేశాలనుంచి వచ్చే విద్యార్థులకు తమ ప్రభుత్వపు విద్యాసౌకర్యాలను కలిగించడానికి సంసిద్ధంగావుందని బెల్జియం ప్రతినిధి అన్నారు ఆ దేశాలకు ప్రపంచ ఆరోగ్య సంస్థద్వారా, ఇతరవిధాలుగాకూడా సహాయం చేయడానికి తాము సిద్ధమని అన్నారు

1968 లో జరిగే ప్రపంచ ఆరోగ్య సంస్థ సమావేశాన్ని తమ దేశంలో జరపవలగిందిగా ఆర్జించాలనా ప్రతినిధి ఆహ్వానించారు.

జకోస్లావేకియా ఆరోగ్య మంత్రి ఆర్. జెస్లోవ్‌ఫర్ సభాముఖంగా ప్రొఫెసర్ జరిపిన అణుపరీక్షను ప్రస్తావించి, మానవ ఆరోగ్యానికి ప్రాణానికి బాధ్యతవహించేముఖ్యసంస్థగాప్రపంచ ఆరోగ్యసంస్థ ఈ విషయమై విస్పష్టమైన వైఖరిని అవలంబించాలనికోరారు

అణుపరీక్షల నిషేధం, సంపూర్ణ సమగ్ర నిరాయుధీకరణ, వలసవిధానాల నిర్మూలన కోర్కెలను ప్రపంచ ఆరోగ్యసంస్థ బలపరచాలని అన్నారు

చైనా రిపబ్లిక్, మంగోలియన్ రిపబ్లిక్, ఉత్తర కొరియా, ఉత్తర వియత్నాంలను ప్రపంచ ఆరోగ్య సంస్థలో చేర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు

ఆగ్నేయాసియా రాజ్యాలలో ఆరోగ్య సిబ్బంది శిక్షణకు ఆరోగ్య సంస్థ ఎక్కువ నిధులను కేటాయించాలని సింహళ ప్రతినిధి కోరారు

మలేరియా నిర్మూలనలో విశిష్టమైన కృషి జరిపినందుకు సర్ గాస్టన్ బోవెల్ (బ్రిటన్) డా॥ అన్నాబెల్లా గెర్ల్డ్ (కెనిజా) లకు డార్లింగ్ పథకాలను ప్రపంచఆరోగ్య సంస్థ 14 వ మహాసభ అధ్యక్షులు డా॥ ఎ యల్ ముదలియార్ నేడు బహూకరించారు.

చౌక నేత్రవైద్యం అవసరం

హైదరాబాద్ హాసభలో ప్రసంగాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 9

రాష్ట్రగవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేడిక్కడ జూబిలీ హాలులో 22 వ అఖిలభారత నేత్ర వైద్యుల మహాసభను ప్రారంభించారు సభకు అనేకమంది ప్రముఖుల హాజరైనారు కంటివైద్యం తక్కువ ఖర్చుతో జరిగే మార్గాలను కనుగొంటే వైద్యులు పంచిసేవచేసినా కలుగుతుందని ఆయన అన్నారు

భారతదేశం పలుమూలలనుండి ప్రతినిధులు హాసభకు వస్తున్నారు. సభా సభ ఈ నెల 11 వ తేదీవరకూ ఉంటుంది.

ప్రజలు కంటి విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలనీ, ఎక్కువ పని కల్పించకుండా వుండేటట్లు చూడాలనీ గవర్నర్ తన ప్రసంగంలో అన్నారు ఇంకా ఇలా అన్నారు

"ప్రపంచంలోకెల్లా ఈదేశంలోనే ఎక్కువమంది గ్రుడ్డివారున్నారు. ఆ తరువాత భారతదేశంలో ఎక్కువమంది గ్రుడ్డివారున్నారు భారతదేశ ప్రజలలో ప్రతి అయిదుగురిలో ఒకరు గ్రుడ్డివారుగా గాని దేనా దృష్టిలో పంపేవారుగా గాని వున్నారు

"దృష్టిలోపానికి కళ్ళు మిరిమిట్లు గొల్పేకాంతిలో వుండడం, సినిమాలు తరచు చూడడం తదితరాలు శాంతవరకు కారణాలు ఇదిలావుండగా ఆరోగ్య క్రమాలుకూడా పెంపొందించుటకు వలసిన అవసరం వుంది ఎందుచేతనంటే ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు ఆరోగ్యం బాగుంటే కంటిదృష్టికూడాబాగుండదనేకదా అర్థం.

"ప్రజలకు చౌకగా మందులు సప్లయి చేయడం అవసరం అతి సాధారణ వ్యాధులకు, ప్రత్యేక వ్యాధులకు వివిధరకాల వైద్యులను ఏర్పరచాలి"

నేత్ర వైద్య సంస్థ అధ్యక్షులు డాక్టర్ మహాన్ రాం అధ్యక్షోపన్యాసమిస్తూ, అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ పాఠ్య ప్రణాళికలోని నేత్ర చికిత్స విద్య (సర్జరీ)తో నేత్ర వైద్య పద్ధతిని తోడ్పడాలన్న మూలసూత్రం వ్యతిరేకించారు. ఈ విషయమై పరిశీలించేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించాలని ఆయన సూచించారు

తరువాత ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ డైరక్టర్ డాక్టర్ కె ఎస్ రామ్మూర్తి మాట్లాడుతూ, నేత్ర వైద్యరంగంలో తన శాఖ జరిపిన కృషిని సమీక్షించారు.

సరోజినీదేవి ఆస్పత్రి సూపరింటెండెంట్, మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుడు అయిన డాక్టర్ పి. రామచంద్రరావు సదస్యులకు స్వాగతం చెప్పారు.

డాక్టర్ పి శివారెడ్డి వందన సమర్పణ చేశారు డాక్టర్ ఆర్ పి ధండాకు అడిస్ వాలా ఆ రేషన్ బహుమతి ప్రదానంచేశారు శ్రీ జి. వెంకటస్వామికి శ్రీనివాసరావు, మెడల్ బహూకరించారు.

బెంగాల్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాలు

బెరుబరీ బదిలీపైనా, ఉపాధ్యాయుల పరిస్థితిపైనా - రెండూ వోటమి

కలకత్తా, ఫిబ్రవరి 10

బెరుబారీ ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు బదిలీ చేసినందుకూ, ఉపాధ్యాయుల పరిస్థితిని మెరుగుపరచనందుకూ నేడు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై శాసనమండలిలో ప్రతిపక్షాలవారు రెండు అవిశ్వాసతీర్మానాలు ప్రతిపాదించారు

మొదటి తీర్మానం 46-19 ఓట్లతోనూ, రెండోది 45-18 ఓట్లతోనూ వీగిపోయాయి.

మొదటి తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి డాక్టరు బి. సి. రాయ్ సమాధానం చెపుతూ, బెరుబారీని పాకిస్తాన్‌కు బదిలీచేయడం సమంజసం కాదని మొట్టమొదటనుండి రాష్ట్రప్రభుత్వమూ, అధికారులూ చెపుతూనే వచ్చారన్నారు

ఈసమస్యపై రాష్ట్రప్రభుత్వంఖచ్చితమైన వైఖరిని తీసుకోవడంవల్లనే కరాచీ, కలకత్తాల్లో భారత-పాకిస్తాన్ సరిహద్దు సమావేశాలు జరిగినపుడు ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోలేనిపరిస్థితి ఏర్పడిందని ఆయనన్నారు.

1958 డిసెంబరు 17వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తంతికి ప్రధాని నెహ్రూజవాబిస్తూ, ఇందుకు బాధ్యత వహించాల్సిందే తామేకాని, పశ్చిమ బెంగాల్ అధికారులది కాదని తెలియజేశారని డాక్టర్ రాయ్ చెప్పారు అందువలన రాష్ట్రప్రభుత్వం ఈ విషయంలో ఏదో పొరపాటు చేసిందని నిందించడం సరికాదని ఆయనన్నారు పశ్చిమబెంగాల్ ప్రభుత్వం అభీష్టంతో నిమిత్తం లేకుండానే నెహ్రూ-నూన్ ఒడంబడికపై జరిగిందన్నారు

ఆ తరువాత డాక్టర్ రాయ్ రాజ్యాంగంలో అందుకు సంబంధించిన భాగాలను చదివివినిపించుతూ, విదేశాలతో ఒడంబడికలు చేసుకునే హక్కు కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే కలదన్నారు ఈ విషయంలో సుప్రీం కోర్టుద్వారా రాజ్యాంగరీత్యా కేంద్ర ప్రభుత్వంతో పోటీపడటానికి రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు లేదన్నారు పార్లమెంటుకే అన్ని అధికారాలు వున్నాయన్నారు.

బెరుబారీ బదిలీ సమస్యపై కేంద్ర ప్రభుత్వవైఖరికి నిరసనగా తన "భారతరత్న" బిరుదును త్యజించాలని వచ్చిన సూచనపై డా॥ బి. సి. రాయ్‌మాట్లాడుతూ, ఆ విధంగా బెరుబారీని పాకిస్తాన్‌కు అప్పగించడానికి నిశ్చయం వుంటే తన బిరుదును త్యజించడానికి సిద్ధమేనన్నారు.

శాసన సభలో కూడా ఓటమి

కలకత్తా, ఫిబ్రవరి 10

బెరుబారీ ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు బదిలీచేసిన విషయంలో రాష్ట్ర మంత్రివర్గ పాత్రను నిరసిస్తూ ప్రభుత్వంపై నేడు పశ్చిమ బెంగాల్ శాసన సభలో ప్రతిపక్షాలు ప్రవేశ పెట్టిన విశ్వాస రాహిత్య తీర్మానం 153-19 ఓట్ల తేడాతో వీగిపోయింది

కెన్నెడీకి రష్యా ఆహ్వానం?

లండన్, ఫిబ్రవరి 10

అమెరికా అధ్యక్షుడు కెన్నెడీతో సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ ప్రస్తుతం ఆరంభించినకార్యసంబంధాలుఫలవంతమైతే సోవియట్ దేశాన్ని సందర్శించమని కెన్నెడీని సోవియట్ ప్రభుత్వం ఆహ్వానించవచ్చునని ఇక్కడ తెలియవచ్చింది

ఆలిండియా రేడియో పనిచేస్తున్న పద్ధతి

పరిశీలించాలన్న శ్రీ బసవపున్నయ్యగారి తీర్మానానికి బ్యాలెట్‌లో ప్రథమస్థానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

ఆలిండియారేడియో పనిచేస్తున్న పద్ధతిని పరిశీలించేందుకు ఒక పార్లమెంటరీ కమిటీని నియమించాలంటూ కమ్యూని

రేడియో

సోమవారం, ఫిబ్రవరి 13
శక 1882 మాఘ 24

విజయవాడ

357.1 మీ [840 కిలోహెర్జ్]

ఉదయం. 6-30 సుప్రభాతం: 6-40 భక్తిరంజని. శివస్తుతి (హైం. కి), 7-0 తె. వా; 7-15 హైం. ఎ. పలె; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా, 8-15 హిం. వా, మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-0 లలితసంగీతం; 1-30 విశ్వవిద్యాలయాలకు [ఆంగ్లం] (హైం కి); 1-50 తెలుగులో వార్తలు, సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రా. వా; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైం. ఎ. పలె, 9-0 ఆం. వా; 9-15 ఆంగ్లము, 9-30 ఆంగ్లమున (డి. కి); 9-50 అంతర్విశ్వవిద్యాలయ చర్చల పోటీలు [హిందీ] (ఢి కి); 10-5 హైం. ఎ. పలె; 10-35 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ (ఎ)

405.4 మీ [740 కిలోహెర్జ్]

ఉదయం. 6-30 సుప్రభాత్: కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని. 7-0 తె. వా; 7-15 భజన్ అలయ బిలావల్, 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా, 8-15 హిం. వా; 8-30 రాగ్ హమీర్; 10-25 క్రికెట్ కామెంట్రీ [ఆంగ్లం], మధ్యాహ్నం: 12-30 కార్మికులకు (బి కి), 1-0 టి. జి. ఎస్. వీరరాఘవాచారి; 1-30 యూనివర్సిటీలకు - హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ (ఆంగ్లమున), 1-45 విశాఖ సంగీతం; 1-50 తె. వా, 2-0 వాద్య సంగీత్, 2-10 ఉ. వా, 2-20 హైం. ఎ. పలె, 2-30 క్రికెట్ కామెంట్రీ, 3-35 వాతావరణసూచన, విరాట్ సంగీతం; 3-50 క్రికెట్ కామెంట్రీ [ఆంగ్లం]; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా, 6-15 శివరాత్రి (పుష్పదంతుని శివమహిమ్న స్తోత్రము నాధారంగా రచించిన రూపకం) నిర్వహణ: రామమూర్తి రేణు; 7-0 తె. వా, 7-15 పతేకీ భుజలే, 7-30 సంగీత కచేరీ; 9-0 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 ఢిల్లీనుండి రిలే; 9-50 విజయవాడపలె; 10-5 కంఠసంగీతం (పతంజలి). టి. ఎస్. రాజచంద్రన్ [ఆంగ్లమున]; 10-35 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ (బి)

49.02 మీ [6120 కిలోహెర్జ్]

ఉదయం: 6-30 హైం. ఎ. పలె; 10-25 హైం. ఎ. పలె.

80.86 మీ [9720 కిలోహెర్జ్]

బజారు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 11
(మధ్యాహ్నం గం. 1 వరకు)

బంగారం		
మేలిమి పొట్లా	143 8 0	
మూసు	143 4 0	
నవరసు	96 0 0	
వెండి: 100 తులములు	244 0 0	
1 తులము	2 7 6	
ధాన్యం (కొత్తవి)		
24 సెంబరు	రు 27 8 0	
వంకపన్నాలు	26 0 0	
12 సెంబరు	25 0 0	
అక్కుర్లు	24 8 0	
కుసుమ	,,	
బియ్యం (కొత్తవి)		
24 సెంబరు	68 0 0	
వంకపన్నాలు	61 0 0	
12 సెంబరు	59 0 0	
అక్కుర్లు	57 0 0	
కుసుమ	,,	
అపరాలు		
మినుములు (100 కి)	48 8 0	
కందులు ,,	81/- 83 0 0	
నల్ల పెసలు [మూగాణి] (100 కి)	47 4 0	
పచ్చ పెసలు 280 ,,	47 0 0	
పచ్చ పెసలు (మెట్టవి) ,,	49/- 51 0 0	
శనగలు (దేశవాళి)	47 0 0	
,, (పంజాబ్)	48 8 0	
ధనియాలు కొత్తవి (40 కి)	33-/34 0 0	
ఉలవలు (100 కి	87 0 0 88 8 0	
ఆముదాలు (75 కి)	47 8 0	
పంచదార (ఉయ్యూరు)	118 2 6	
కొబ్బరినూనె డబ్బా	44 8 0	
వెల్లుల్లి మణుగు	4 12 0	
బెల్లం	8 0 0 4 8 0	
మిర్చి 10 కి (కొత్త)	16/- 17 0 0	
రుసీల్లి (10 కి) ,,	1 8 0	
చింతపండు (10 కి)	7 0 0 10 0 0	
నువ్వులనూనె ,,	26 0 0	
వేరుశనగపప్పు 177 కి		
జగ్గయ్యపేట	79 0 0	
కోదాడ	83 0 0	
వేరుశనగ నూనె (10 కి)	20 2 6	
కోకో 160 కి	24 8 0	
కొబ్బరికాయలు 1000	225/-280 0 0	
సంచులు 100	174 0 0	
డిటో హార్వెస్టు	167 8 0	
తేయాకు	2	
	3	
ఆస్ట్రేలియా గోధుమలు 92 కి	40 0 0	
జవ్వ గోధుమలు 92 కి	71 8 0	
కందిపప్పు 92 కి	47/- 54 0 0	
శెనగపప్పు 90 కి	47 8 0	
మైదా (చిన్నికిట్టు) 65 కి	38 8 0	

మధ్యాహ్నం: 12-30 హైం. ఎ. పలె; 2-0 టి. జి. ఎస్. వీరరాఘవాచారి, 2-30 హైం. ఎ. పలె.

60.12 మీ [4990 కిలోహెర్జ్]

సాయంత్రం: 6-0 హైం. ఎ పలె; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హైం. ఎ. పలె; 9-0 ఆం. వా; 9-15 లలిత్ సంగీత్; 9-30 హైం. ఎ పలె, 11-0 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

211.8 మీ [1420 కిలోహెర్జ్]

ఉదయం. 6-55 సుగమసంగీతం; 7-0 తె. వా; 7-15 వాద్యగోష్ఠి; 7-30 కంఠసంగీతం (సంగీతరూపకం); 8-0 ఆం. వా.

211.8 మీ [1420 కిలోహెర్జ్]

మధ్యాహ్నం: 12-0 కార్మికులకు (తమిళం), 1-0 కదంబం; 1-30 ఆం. వా; 1-40 గీతమంజరి; 1-50 తె. వా; 2-0 మధురగీతం.

211.8 మీ [1420 కిలోహెర్జ్]

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు. (ఆంగ్లం); 6-0 ఆం. వా, 6-5 సు. ఎ. పలె; 6-15 వ్యాసి వివరణ [తమిళం], 6-20 తమిళ నాటికి; 6-35 కె బి చెల్లప్ప, 7-0 తె. వా, 7-15 గోపాలకృష్ణ భారతి కృతులు, 7-50 'శ్రోతల చరితము'; 8-0 శ్రోతలు కోరిన పాటలు, 8-30 సు. ఎ. పలె, 9-0 ఆం. వా, 9-15 ఎదురీత (ఏకపాత్రాభినయం) - ఎస్. జానకి, రచన: ఎ పిచ్చేశ్వరరావు, నిర్వహణ: శుభ; 9-30 ఆంగ్లమున (ఢి కి), 9-50 ఢిల్లీనుండి రిలే, 11-0 ప్రసార సమాప్తి.

మన సాంకేతికాభివృద్ధికి వినియోగపడని సాయం

(6 వ పేజీ తరువాయి)

డ్బండీతో రహస్యంగా దాస్తారు. పేటెంటు హక్కులనేవి బలీయమైన పెట్టుబడిదారీ శాసనాలు. అట్టి శాసనాలక్రింద, తమ చేతుల్లోనుండి సాంకేతిక పరిజ్ఞానం యితరుల చేతుల్లోకి జారిపోవడాన్ని వారెన్నడూ అనుమతించరు. సాంకేతిక పరిజ్ఞాన రహస్యాలనేవి లాభమే ధ్యేయంగా ఎంచుకునే సమాజానికి ప్రాథమిక పునాదుల్లో ఒకటి. అందువలన, లాభమే ధ్యేయంగాగల పారిశ్రామికవేత్త మనకు తన లాభరహస్యాలను బోధిస్తాడని ఎలా ఆశించడం?

ఈ విషయంలో కొత్తగా ఆశ్చర్యపడవలసినదేమీ లేదు. అయినప్పటికీ, "విదేశ ప్రయివేటు పెట్టుబడిని అనుమతించండి; మనకు సాంకేతిక పరిజ్ఞానం లభిస్తుందని" మనకు చెప్పడమే జరుగుతూంది. ఈ విషయాన్ని వాళ్ళంతగా నొక్కి చెబుతున్నారు కాబట్టి, మనం కొన్ని వాస్తవాలను చూదాం. ఉదాహరణకు ఆస్సాంలోగల నూనె పరిశ్రమలో విదేశ ప్రయివేటు పెట్టుబడి ఎన్నో సంవత్సరాలుగా ఉంది. మన తండ్రుల నాటినుండి అక్కడ నూనె బావులూ, నూనెశుద్ధి కర్మాగారాలూ ఉన్నాయి. అయినప్పటికీ, ఈ తరానికిచెందిన మనకు కూడా ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందివ్వరు. 1955 తర్వాత, ప్రయివేటు రంగంలో అమెరికా పెట్టుబడితో విశాఖపట్టణం, ట్రాంబేల్లో నూనెశుద్ధి కర్మాగారాలు నెలకొల్పబడ్డాయి. అయినప్పటికీ, యిప్పటికీ మనకు సాంకేతిక పరిజ్ఞానం ఏ మాత్రం లభించడం లేదు. నూనె గనులను ఎలా పరిశోధించాలో, నూనె బావులను ఎలా త్రవ్వాలో, నూనె పరిశుద్ధి కర్మాగారాన్ని ఎలా స్థాపించాలో మన దేశీయులకు తెలీదు. ఇప్పుడు కూడా, ప్రయివేటు పాశ్చాత్య సాంకేతిక నిపుణులు ఆ పరిజ్ఞానాన్ని మనకు చెప్పకుండా రహస్యంగానే ఉంచుతున్నారు.

ఉక్కు పరిశ్రమలోకూడా పరిస్థితి అంతే విదేశ సాంకేతిక నిపుణులు ఒక పరిశ్రమను నెలకొల్పుతారు. కాని వాటి నిర్మాణ పద్ధతిని మనకు బోధించరు. దాని ఫలితం ఏమంటే, మనకు ఉక్కు కర్మాగారం నెలకొల్పవలసి వచ్చినపుడు, వారిమీద ఆధారపడి ఉండాల్సి రావడం.

"స్వేచ్ఛాప్రపంచం"నుండి వస్తున్న పాశ్చాత్య సాంకేతిక నిపుణులు చివరకు కొన్ని ప్రభుత్వ పరిశ్రమలనిమయంలో కూడా పై విధంగానే ప్రవర్తించారు. వాల్తేరులోగల ఓడల నిర్మాణ పరిశ్రమలో, ఎంతో ఎక్కువ వేతనాలిస్తూన్న ఫ్రెంచి సాంకేతిక నిపుణులు, పెత్తనం చేస్తూ మళ గతంలో ఏ పరిస్థితిలో ఉన్నామో ఇప్పుడూ మనల్ని ఆ పరిస్థితిలోనే అట్టిపెట్టిన అనుభవం మనకుంది. జర్మను సాంకేతిక నిపుణులు పాలిస్తూన్న దుర్గాపూర్ లోహపరిశ్రమ స్థితి ఇంతకన్నా ఏమీ మెరుగ్గా లేదు. "స్వేచ్ఛా ప్రపంచ" సాంకేతిక నిపుణులతో చివరకు ప్రభుత్వరంగ పరిశ్రమల్లోకూడా మనకట్టి అనుభవమున్నపుడు, సహజంగా ప్రైవేటు రంగంలో సాంకేతిక రహస్యాలను ఎన్నడూ వెల్లడి చేయక పోవడంలో ఆశ్చర్యం లేదు. తద్వారా వారి ఆధిపత్యం క్రింద నిరంతరంగా ఉంచుకోవడమూ, మన స్వతంత్ర ఆర్థికాభివృద్ధిని పరిమితం చేయడమూ వారి ఆశయం.

అందువల్లనే, ఎకనామిక్ వీక్లీ, (ప్రత్యేక సంచిక 29 వ పేజీ అంజూన్)లో ఒక ఆర్థిక శాస్త్రవేత్త యీ వ్యాఖ్య చేశాడు.

".....స్వతంత్ర నిర్మాణంలోనూ, అభివృద్ధిలోనూ ఎట్టి సహాయం లేకపోవుటవలన, ఆయా పరిశ్రమలు విదేశవాటాదారుని ఆధిపత్యంలోనే ఉండిపోతున్నాయి"

అదే పరిశ్రమరంగంలో స్వతంత్ర సంస్థలను నెలకొల్పడానికి, సంపాదించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఉదాహరణకు అల్యూమినియంపరిశ్రమ. ఆపరిశ్రమలో తన స్వంతశక్తితోనే మరో సంస్థను నెలకొల్పడానికి ఇప్పటికి చాలినంత స్తోమత కల్గి ఉన్నప్పటికీ ఆ ప్రధాన పారిశ్రామికవేత్త కొత్తవిదేశ వాటాదార్లకోరకు వదకవలసివస్తోంది."

1959 లో భారతదేశంలో రిజిష్టరు కాబడిన పేటెంటు హక్కులను పరిశీలిస్తే, విదేశసహకారం ఫలితాలను చూడవచ్చు. 'ఈస్టరన్ ఎకానమిస్టు, పత్రిక (59 డిసెంబరు 4 వ తే. 908 వ పేజీ) ఏమివ్రాసిందో చూడండి.

"భారతదేశంలో రిజిష్టరయిన 15 వేల పేటెంట్లలో 10 శాతం మాత్రమే భారతీయులకు చెందినవి 90 శాతం విదేశీయులవి"

మనకు లభిస్తున్న సాంకేతిక పరిజ్ఞాన పద్ధతిని! "అదనపు శక్తికై విదేశ పెట్టుబడిపై ఆధారపడి ఉండడమనేది కాలక్రమేణ యం లేకుండా కొనసాగుతుంది." (ఎకనామిక్ వీక్లీ. 928 పే.) ఈ స్థితికి మనం అశ్చర్యపడవలసిందిలేదు.

ముగింపు

తమకు లాభాలొనగూర్చుకోవడమనేది వారి వ్యక్తిగత ప్రయోజనాలకనుగుణంగా ఉంటుంది. తమ స్వదేశానికి విదేశ మారకాన్ని సంపాదించడానికీ, తద్వారా తమ స్వదేశ ఆర్థిక స్థానాన్ని బలపర్తరం చేసుకోవడమూ, ఖచ్చితంగా దేశ భక్తియుతమైన చర్యయే. విదేశ ప్రయివేటు పెట్టుబడిదారులు తమ కర్తవ్యాన్ని బ్రహ్మాండంగా నెరవేరుస్తున్నారు - (తమ లాభాలూ, తమస్వదేశంద్రృష్ట్యాకూడా).

కాని, మన లాభాలద్రృష్ట్యానూ, మన దేశభక్తియుత ఆలోచనలద్రృష్ట్యానూ, మనదేశంలో, విదేశీ పెట్టుబడిదారులు బలపర్తర ఆర్థిక స్థానాలను సంపాదించడానికి అనుమతించడంలో మనకర్తవ్యాన్ని మనం సరిగా నిర్వహిస్తున్నామా? మనదేశం ఆర్థికవ్యవస్థను దోపిడీచేయడం లేదనీ, విదేశ ప్రైవేటు పెట్టుబడిని ఆహ్వానించి, ఆ పెట్టుబడులను బలపర్తరం చేయడం దేశభక్తికి నమ్మదగినదనీ శ్రీ మొరార్జీ దేశాయి మనలను నమ్మకుంటే, మనం నమ్మడం పూర్తిగా తెలివితక్కువే.

లంచగొండులు

సింహళ పార్లమెంటులో బిల్లు

కొలంబో, ఫిబ్రవరి 9

పార్లమెంటరీ లంచగొండి విచారణ సంఘంచే లంచగొండి నేరం నిరూపింపబడ్డ వ్యక్తులు సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోడానికి వీలుకల్పిస్తూ సింహళ ప్రభుత్వం తయారుచేసిన బిల్లు నేడు పార్లమెంటులో ప్రవేశపెట్టబడింది.

ఈ బిల్లు ప్రకారం, లంచగొండి విచారణసంఘం నిర్ణయాలు సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ చే గెజెట్ లో ప్రకటించబడ్డ 60 రోజులు లోపుగా తనపై వచ్చిన విమర్శను సవాలుచేస్తూ సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకునే హక్కు ముద్దాయికి ఉంటుంది.

ఒకవేళ సుప్రీంకోర్టు, విచారణ సంఘంనిర్ణయాలనుమళ్ళీయపర్చినా లేదా విచారణ సంఘ నిర్ణయాలను సవాలు చేస్తూ ఎటువంటి అప్పీలూ కోర్టుకు రాకపోయినా, అందుకు సంబంధించిన లంచగొండులు ఏడు సంవత్సరాల పాటు తమ పౌరహక్కులను కోల్పోతారు.

పార్లమెంటరీ లంచగొండి విచారణ సంఘం బయటపెట్టిన లంచగొండులైన ముగ్గురు పార్లమెంటు సభ్యుల పౌరహక్కులను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం చేయకపోయినందుకు తాము ప్రభుత్వంపై విశ్వాస ప్రకటనను కోరుతున్నామని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మాన ప్రయోజనం ఈ బిల్లువల్ల నిరర్థకమైంది.

కొత్తగా అక్షరాస్యులైన వారికి పుస్తకాలు

ఎనిమిదవ పోటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

కొత్తగా అక్షరాస్యులైన వారి కోసం రచించబడిన పుస్తకాల ఎనిమిదవ పోటీకి 14 భారతీయ భాషలలో పుస్తకాలూ, వ్రాతప్రతులూ పంపవలసిందని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ గ్రంథకర్తలను కోరింది.

ఆ భాషలు లిపి: అస్సామీస్, బెంగాలీ, గుజరాతీ, హిందీ, కన్నడ, కాశ్మీరీ, మలయాళం, మరాఠీ, ఒరియా, పంజాబీ, సింధీ, తమిళం, తెలుగు, ఉర్దూ.

ఈ పోటీకివచ్చిన ఉత్తమ పుస్తకాలకు ఒక్కొక్కటి వెయ్యిరూపాయల విలువైనవియిదు బహుమతులూ, ఒక్కొక్కటి రు 500 ల విలువైన 35 బహుమతులూ అంటే మొత్తం 40 బహుమతులు బహూకరించబడతాయి

ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక విషయాలను చర్చిస్తూ ఆ పుస్తకాలు కొత్తగా అక్షరాస్యులైన వయోజనులకు ఉపయోగకరంగా వుండాలి. వాటిలో దాదాపు 32 పేజీలుండాలి. డెమ్మీఆక్టేవ్ సైజులో పుస్తకాల పుటలసంఖ్య 48 కి మించరాదు. సరళ, సుందర భాషలో పుస్తకాలు రచింపబడాలి. తగినన్ని బొమ్మలుండాలి.

ముద్రిత గ్రంథం లేదా వ్రాత ప్రతి తాలూకు నాలుగు ప్రతులను పంపాలి. బహుమతి పొందిన ప్రతి పుస్తకం తాలూకు 1500 ప్రతులను అభివృద్ధి బ్లాకులలో పంపిణీచేసే నిమిత్తం కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఖరీదు చేస్తుంది.

పోర్చుగల్ పాలనక్రిందగల పశ్చిమాఫ్రికా ప్రాంతమైన అంగోలానుండి నలుగురు విదేశ పాత్రికేయులను బహిష్కరించారు.

చైనాను గుర్తించే అవకాశం లేదని డీన్ రస్క్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 10

చైనాను గుర్తించడం వాస్తవికంగా సాధ్యమనిగానీ, వాంఛనీయమనిగానీ తనకు అనిపించడంలేదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ సేడొక టెలివిజన్ గోష్ఠిలో అన్నారు.

ప్రపంచంలోని వాస్తవిక పరిస్థితులు బిరాసలో చైనాకు స్థానంఇచ్చి తీరాలని సూచిస్తున్నాయని బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోంగత బుధవారంనాడు అని ఉన్నారు.

చైనా ప్రశ్నలో వాస్తవికమైన నిరాయుధీకరణ సంభాషణలు సాగించే సమస్యపై ప్రశ్నించగా రస్క్ ఇలా సమాధానం చెప్పారు: "నిరాయుధీకరణ రంగంలో అణుపరీక్షలపై నిషేధం అమలుజరిపే పరిస్థితికి వెళ్ళినప్పుడు, అణ్వాయుధాలను తయారుచేయగల స్థితిలోఉన్న అన్ని రాజ్యాలు సంభాషణల్లో పాలుపంచుకోకపోతే అర్థం ఉండనిమాట నిజమే.

సంప్రదాయ సేనలకు సంబంధించిన సాధారణ నిరాయుధీకరణ ఒప్పందంలో శక్తివంతమైన సాయుధ సైన్యాలు కలిగిఉన్న అన్ని దేశాలూ చేరిఉండకపోతే ఆ ఒప్పందం వాస్తవికమైనదిగా ఉండదనికూడా డీన్ రస్క్ అన్నారు.

అమెరికా గృహనిర్మాణశాఖ డైరక్టరుగా నీగ్రోజాతీయుడైన రాబర్ట్ వీవర్ నియామకాన్ని అమెరికా సెనేట్ ఆమోదించింది.

ప్రభుత్వ ఉద్యోగులు

అప్పుడప్పుడూ సెలవులు తీసుకోవాలని సర్క్యులర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

ప్రభుత్వోద్యోగులు ప్రతియేటా అప్పుడప్పుడూ తప్పనిసరిగా సెలవులు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ ఒక సర్క్యులర్ లో సూచించింది.

"ప్రజాసేవలో సామర్థ్యం దృష్ట్యా, ప్రభుత్వోద్యోగులు తగిన సమయాల్లో అప్పుడప్పుడూ సెలవు తీసుకొని, తరువాత తిరిగి పనిలోకి నిర్మలమైన మనస్సుతో వచ్చి చేరుతుండడం అవసరం" అని ఆ సర్క్యులర్ లో వుంది.

ఒకే సమయంలో సెలవు లభించని వారి విషయంలో దళలవారీ పథకాన్నొకదాన్ని తయారు చేయవలసిందిగా సెలవులిచ్చేఅధికారవర్గాన్ని కోరామనీ, దాని ఫలితంగా ఉద్యోగులు ఒకరితరువాత ఒకరు సెలవు పొందడానికి అవకాశం వుంటుందని ఆ సర్క్యులర్ లో వుంది.

కొచ్చిన్ లో రెండో షిప్‌యార్డ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

కొచ్చిన్ లో నెలకొల్ప తలపెట్టిన ద్వితీయ నౌకా నిర్మాణ కేంద్రానికి అవసరమైన 100 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొన్నట్లు వచ్చే కొలది నెల్లోనే పూర్తి కానున్నదని తెలుస్తోంది.

గొప్ప ప్రారంభం అంతర్జాతీయ మల్లయుద్ధపోటీలు
13-2-61 (సా॥ గం॥ 6.30 లకు) సోమవారము
విజయవాడ - జింఖానాక్లబ్ ఆవరణలో

అజిత్ సింగ్ (ఇండియా హైజింగ్ స్టార్) × బిగిబిల్ వెర్నా (యూరప్ ఛాంపియన్)
జార్జి గ్రాండికో (కెనడా ఛాంపియన్) × హర్ దిట్ సింగ్ (హాంగ్‌కాంగ్ ఛాంపియన్)
దల్ జిత్ రావ్ (బొంబాయి ఛాంపియన్) × మెహ్రూ ద్దీన్ (ఇస్లాం ఛాంపియన్)

బిగ్‌బిల్ వెర్నా: ఆసియా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండు యూరప్ దేశాల్లో మల్లయోధులుగా పేరుప్రఖ్యాతులుగాంచిన ఛాంపియన్ బిగిబిల్ వెర్నా యొక్క బ్రష్టన్ క్రాచ్ మరియు బో అండ్ యారో ప్రదర్శనలుచూడండి

అడ్వాన్సు బుకింగ్ రామా జ్యూయలరీ మార్టు, పెద్ద పోస్టాఫీసు దగ్గర, విజయవాడ - 1

ఉమా కట్ ఫీనెస్ యంపోరియం, బీసెంటురోడ్డు, గవర్నరుపేట 13-2-61 నుండి జింఖానాక్లబ్ నేడియంబుకింగ్ ఆఫీసులో దొరుకును

రేట్లు: రు. 10, 5, 2-50, 1-50



బిగ్‌బిల్ వెర్నా

Variety s





వెండితెర బుర్రకథ. రచన -- సుంకర. వెల 0-15 నయాపై పోస్టేజి అదనం వ్రాతలకు. విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ
Revathi

ఫిబ్రవరి 16 విడుదల!
బిక్ దేకే దేఖో
లవ్ ఇన్ సిమ్లా
నిర్మించిన
S ముఖర్జీ-ఫిల్మాలయా
వారి...
షమ్మీ
పాండు హవల్దార్
పూర్తి పంచరంగుల చిత్రం
దర్శకత్వం: రామ్ ముఖర్జీ సంగీతం: ఉషా ఖన్నా
పూర్ణ కథలతో

లక్షి రూపాయలు గెలవండి!

1
ముగింపు తేదీ 9—5—61 | కళ్ళికోట కాలేజీ లాటరీ (కె. సి. చారిటీస్ ఫండ్, బరంపురం) | కలుపు తేదీ 11—6—61

2
ముగింపు తేదీ 22—4—61 | సిక్కిం లాటరీ (హెచ్ ఆర్. చారిటీస్ ఫండ్, సిక్కిం) | కలుపు తేదీ 20—5—61

1 టిక్కెట్టు రు 1-15. 4 టిక్కెట్లు రు. 3-15. 6 టిక్కెట్లు రు. 4-65. 12 టిక్కెట్లు రు 8-15. 19 టిక్కెట్లు రు. 11-25. 38 టిక్కెట్లు రు. 20-00.
PREPAID TICKET BOOKS AND FORMS WILL BE SUPPLIED TO SELLERS AT WHOLESALE RATES
వివరములకు నేడే వ్రాయండి.
ది మోడరన్ న్యూస్ ఏజన్సీ,
(స్థాపితం: 1938)
బీసెంటురోడ్డు - గవర్నరుపేట, విజయవాడ - 2.

సంపాదకవర్గం: కొటూరు హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి. విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ -2.